నవతెలంగాణ

వరంగల్, హనుమకొండ, జనగామ
మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి

గురువారం 13 జులై 2023 | 1

బ్రెయిన్ స్ట్రోక్‌తో సీపీఐ(ఎం) నాయకుడు మృతి



నవతెలంగాణ-గోవిందరావుపేట

బ్రెయిన్ స్ట్రోక్‌తో సీపీఐ(ఎం) నాయకుడు కొల్లు మల్లారెడ్డి బుధవారం సాయంత్రం మృతిచెందారు. మండలంలోని పస్రా గ్రామానికి చెందిన కొల్లు మల్లారెడ్డి నాలుగు రోజుల క్రితం కళ్ళు తిరిగి పడిపోయాడు. కుటుంబ సభ్యులు గమనించి మల్లారెడ్డిని వరంగల్ మ్యాక్స్ కేర్ ఆసుపత్రికి తరలించగా బ్రెయిన్ స్ట్రోక్ అని ఆపరేషన్ చేశారు. చికిత్స పొందుతూ మల్లారెడ్డి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. వ్యవసాయంతో పాటు హమాలీ పనులు నిర్వహించే కొల్లు మల్లారెడ్డి సీపీఐ(ఎం)లో మొదటి నుండి చురుకైన పాత్ర పోషిస్తూ కొనసాగుతున్నాడు. మల్లారెడ్డి కి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ప్రతిరోజు తమతోపాటు ఉషారుగా పనిలో పాల్గొనే మల్లారెడ్డి ఆకస్మాత్తుగా పడిపోవడం మృతి చెందడం జీర్ణించుకోలేకపోతున్నామని అతని మిత్రులు, సీపీఐ(ఎం) నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

మెడిగడ్డ బ్యారేజీ 16 గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహాదేవపూర్

మహాదేవపూర్ మండలం మేడిగడ్డ కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువన కురుస్తున్న వర్షాలతో కాళేశ్వరానికి వరద వస్తోంది. దీంతో అధికారులు మేడిగడ్డ బ్యారేజీ 36గేట్లు ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. భారీగా వరద నీరు రావడంతో మేడిగడ్డ బ్యారేజి 36 గేట్లు ఎత్తి అధికారులు దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. బుధవారం మేడిగడ్డ బ్యారేజీకి 123800 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 36 గేట్లు తెరిచి 118670 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కన్నె పల్లి పంప్ హౌస్ నుండి 10590క్యూసెక్కుల నీటిని అన్నారం బ్యారేజ్ కు తరలిస్తున్నారు. మేడిగడ్డలో 99.10టీఎంసీలకు నీటి నిల్వకు చేరింది. దీంతో లక్ష 29వేల 260 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకళను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి. మహారాష్ట్ర నుంచి వస్తున్న ప్రాణహిత నది జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం వద్ద గోదావరి నదిలో చేరుతోంది.

హ్యాట్రిక్ దిశగా 'శంకర్‌నాయక్'



'అన్ని రంగాల్లో వెనుకబడిన మానుకోట నియోజకవర్గాన్ని ఆధునిక యుగం వైపు పరిగెత్తించి సకల సౌకర్యాలు కల్పించి అభివద్ధే లక్ష్యంగా పని చేస్తున్నాను. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి సీఎం చేయడమే నా జీవిత లక్ష్యం. గత కాంగ్రెస్, టీడీపీ పాలనలో మహబూబాబాద్ నియోజకవర్గం అన్ని రంగాల్లో వెనుకబడిపోయింది. ఒకప్పుడు కాంగ్రెస్ కంచుకోటగా ఉన్న నియోజకవర్గంను నేడు బీఆర్ఎస్ కంచుకోటగా మార్చాను. ఒకప్పుడు ఇక్కడ కాంగ్రెస్‌కి వ్యతిరేకంగా పోటీ చేయడానికి అభ్యర్థులే లేరని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ముందు ఉమ్మడి వరంగల్ జిల్లాలో మహబూబాబాద్ ప్రాంతం అత్యంత వెనుకబడిన గిరిజన ప్రాంతంగా మానుకోట ఉంది. విద్యా, వైద్యం, తాగు, సాగునీరు, రహదారులు, ఉపాధి రంగాల్లో అభివద్ధి మచ్చుకైనా కనిపించలేదు. కానీ, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ ఎస్టీ నియోజకవర్గాలపై ప్రత్యేక దష్టి కేటాయించి నిధులు కేటాయించడంతో మానుకోట నియోజకవర్గం మెడికల్ ఎడ్యుకేషనల్ హబ్‌గా మారింది.' అని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ నవతెలంగాణ ముఖాముఖిలో వెల్లడించారు. వివరాలు ఆయన మాటల్లోనే...



అభివద్ధి ప్రధాత బానోత్ శంకర్‌నాయక్
నాడు అడవిగా ఉన్న మానుకోట
నేడు అధునాతన సౌకర్యాల మహబూబాబాద్
విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులు,
వైద్యరంగంలో మెడికల్ హబ్
వ్యవసాయ రంగంలో
పోడు పట్టాల పంపిణీ చారిత్రాత్మకం
అభివృద్ధే జీవిత లక్ష్యం
ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

సాగునీటి రంగంలో మిషన్ కాకతీయ పథకం కింద చెరువులను ఆధునికరించి రైతులకు వరప్రదాయనిగా చెరువులను మార్చినట్లు తెలిపారు. అలాగే మిషన్ భగీరథ పథకం కొంత పురోగతిలో ఉందని, త్వరలో పూర్తి చేసి ఇంటింటికి తాగునీరు ఇచ్చే పని చేపట్టినట్టు తెలిపారు. ఇక విద్యా రంగంలో గురుకులాల ఏర్పాటుతో గిరిజన పేద విద్యార్థులు ఆంగ్ల మాధ్యమంలో సీబీఎస్ఈలో చదువుకుంటున్నారని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో నాణ్యమైన వైద్యం గిరిజనులకు అందని ద్రాక్షగా ఉందని నాడు ఏరియా



ఆసుపత్రిలో కనీసం 100 పడకల కూడా నోచుకోక పదిమంది వైద్యులు కూడా లేని పరిస్థితి ఉందన్నారు. నేడు మానుకోట ఏరియా ఆసుపత్రి జిల్లా ఆసుపత్రిగా 140మంది వైద్యులతో మెడికల్ కళాశాలకు అనుబంధంగా ప్రజలకు రోగులకు నిరంతరం సేవలు అందిస్తున్నామని అన్నారు. వారానికి రెండు మూడు మాత్రమే ప్రసవాలు జరిగే మానుకోట ఏరియా ఆసుపత్రిలో నెలకు 300 నుండి 400 ప్రసవాలు జరిగే స్థాయికి పెరిగిందని అన్నారు. 134 రక్త మూత్ర పరీక్షలు చేసే మెడికల్ డయాగ్నస్టిక్ కేంద్రాన్ని ఏరియా హాస్పిటల్ అనుబంధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్బన్ హెల్త్ సెంటర్లు అదనపు పీహెచ్‌సీలు, సబ్ సెంటర్లు, పీహెచ్‌సీ సబ్ సెంటర్ భవనాలు ఏర్పాటు చేసి పల్లె ప్రజలకు వైద్యం అందిస్తున్నట్లు తెలిపారు. వైద్య కళాశాలలో మొదటి సంవత్సరంలో 150మంది రెండో సంవత్సరం 150మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. నర్సింగ్ కళాశాల ఏర్పాటు పేద మహిళ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలకు పెన్నిధిగా మారిందని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.

విద్యారంగంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో ఒకప్పుడు పూర్తిగా వెనుకబడిపోయిందని అన్నారు. తెలంగాణ నినాదంగా ఉన్న కేజీ టు పీజీ ఉచిత విద్య అందించడం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రత్యేక దష్టి సారించారని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ప్రారంభించి ఉచిత పుస్తకాలు యూనిఫామ్ మధ్యాహ్న భోజనం, సీబీఎస్ఈ బోధన అందిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఏకలవ్య గురుకులం ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక గురుకులాలు కళాశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యారంగంలో మెడికల్ కళాశాల నర్సింగ్ కళాశాల ఏర్పాటు, త్వరలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు మేము సాధించిన విజయాలు అన్నారు. మన ఊరు-మన బడి ద్వారా అన్ని ప్రభుత్వ పాఠశాలలో భవనాలు ఆధునీకరించి అన్ని వసతులు కల్పించినట్టు తెలిపారు. వ్యవసాయ రంగంలో రైతులకు సాగులో ఉన్న వారికి పోడు పట్టాలు అందించడం చారిత్రాత్మకం అని బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో 10వేలమంది రైతులకు 20,000 ఎకరాల పోడు భూమి పంపిణీ చేసినట్లు తెలిపారు. మిషన్ కాకతీయ పథకం ద్వారా 500 కోట్లతో 300 చెరువులను ఆధునికరించినట్లు తెలిపారు. ఎస్ఆర్ఎస్‌పి కాలువలను ఆధునీకరించి చెరువులకు మళ్లించి చెరువులను నిరంతరం జలకలతో ఉట్టిపడేలా తీర్చిదిద్దినట్లు తెలిపారు. 250 మంది రైతులకు ట్రాక్టర్లు అందించినట్లు తెలిపారు. 10వేల మందికి రైతుబంధు, 1000 మందికి రైతు బీమా అందించినట్లు తెలిపారు. ఏటా నియోజకవర్గంలో లక్షమెట్రిక్ల ధాన్యం కొనుగోలు చేసి ధాన్యం డబ్బులు ఎకౌంట్లో వేసినట్టు తెలిపారు 10 కోట్ల రూపాయలను పంట నష్టపరిహారంగా అందజేసినట్లు తెలిపారు. మున్నేరు వాగుపై రూ.50 కోట్ల అంచనాతో చెక్ డ్యామ్ నిర్మించినట్లు తెలిపారు. తొమ్మిదేళ్ల కాలంలో ప్రజలకు తాగు, సాగునీటికి ఏ ఒక్కరోజు కొదవ రాలేదని అన్నారు.

రోడ్ల విస్తరణకు అధిక ప్రాధాన్యత

మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ప్రమాదాలు జరగకుండా రోడ్ల విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ తెలిపారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ప్రధాన రహదారిలో డివైడర్లు సెంటర్ లైటింగ్ డిజిటల్ లైట్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని రహదారులను విస్తరించి ప్రజలకు ప్రయాణం సురక్షితం చేసినట్లు చెప్పారు. మానుకోట పట్టణ సుందరీకరణలో భాగంగా 8 ప్రాంతాల్లో జంక్షన్ లకు రూపకల్పన చేశామన్నారు. పట్టణం చుట్టూ ఐదు కిలోమీటర్ల వరకు అన్ని రహదారులను విస్తరింపజేశామని తెలిపారు. ప్రధానంగా అన్ని తండాలకు రోడ్ల సౌకర్యం కల్పించినట్లు చెప్పారు. కేసముద్రం, నెల్లికుదురు, గూడూరు మండలాల్లో కూడా రోడ్ల విస్తరణకు అధిక ప్రాధాన్యత ఇచ్చినట్టు తెలిపారు

పురోగతిలో తాగునీటి పథకాలు

తాగునీటి బిందెలతో ఏ ఒక్క మహిళ కూడా రోడ్డు మీద కనిపించకూడదు అని ముఖ్యమంత్రి కేసీఆర్ కల నెరవేర్చడం కోసం నియోజకవర్గంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి నల్ల కనెక్షన్ ఇచ్చామని అన్నారు. మానుకోట మినహా అన్ని గ్రామాలు తండాల్లో మిషన్ భగీరథ నీళ్లు అందుతున్నట్టు చెప్పారు. మానుకోట పట్టణంలో పనులు పురోగతిలో ఉన్నాయని, మరో నెల రోజుల్లో ఇంటింటికి నీళ్ళు అందిస్తామని తెలిపారు, నియోజకవర్గంలో రెండు లక్షల గహాలకు ఇంటింటికి నల్లాలు బిగించినట్లు తెలిపారు.

సామాజిక రంగంలో విశేషమైన అభివృద్ధి

మహబూబాబాద్ నియోజకవర్గం లో అన్ని వర్గాల ప్రజలకు సమదష్టితో చూస్తూ అన్ని వర్గాలను అభివద్ధి పనులు నడిపిస్తున్నట్లు తెలిపారు. ప్రజల వద్దకే పాలన అందించేందుకు మానుకోట జిల్లా ఏర్పాటు చేసి, నూతన కలెక్టరేట్ భవనం నిర్మించి అన్నిశాఖల అధికారులను ప్రజలకు చేరువ చేశారని అన్నారు. గతంలో మానుకోట ప్రజలు ఏ పనికి వెళ్లాలన్నా 100 కిలోమీటర్ల దూరంలో ఉన్న వరంగల్ వెళ్లేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని అన్నారు. రూ.50 కోట్లతో కలెక్టరేట్ భవనం నిర్మించి మానుకోట రూపురేఖలు మార్చారని అన్నారు. నియోజకవర్గంలో 1400 డబుల్ గహాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. గహ లక్ష్మీ పథకం ద్వారా 5000 గహాలు మంజూరు అయినట్లు చెప్పారు. మత్స్యకారులకు ఉచితంగా ఏటా చేప పిల్లలు అందిస్తున్నామని, వారి వ్యాపార విస్తరణ కోసం ద్విచక్ర వాహనాలు, నాలుగు చక్రాల వాహనాలు వలలు రాయితీపై అందించినట్లు వివరించారు. యాదవులకు మొదటి విడతగా గొర్రెపిల్లలు పంపిణీ చేసి, ఎస్సీ ఎస్టీలకు గహాలకు ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు చెప్పారు. కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ ద్వారా 5000 మందికి ఆర్థిక సహాయం, సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సుమారు రూ.100 కోట్లు పంపిణీ చేసినట్లు వెల్లడించారు. నియోజకవర్గంలో త్వరలో 5000మందికి బీసీ రుణాలు అందించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో అన్ని గ్రామ పంచాయతీలకు భవనాలు మంజూరు చేసినట్లు తెలిపారు. వైద్య శాఖ సబ్ సెంటర్లకు అంగన్వాడి సెంటర్లకు భవనాలు మంజూరు చేసినట్లు చెప్పారు. 1200 మందికి దళితబంధు అందించినట్లు తెలిపారు. ప్రతి గ్రామంలో వైకుంఠధామాలు నిర్మించినట్టు చెప్పారు.

బీఆర్ఎస్ 60వేల ఓటు బ్యాంకు

మహబూబాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు 60వేల ఓటు బ్యాంకు సాధించినట్లు ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆశీస్సులతో పంపిణీ చేసిన పథకాల ద్వారా నియోజకవర్గంలో ప్రత్యక్షంగా 60వేల మంది ఏటా లబ్ధి పొందినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాల ద్వారా నియోజకవర్గంలో 60 వేల ఖచ్చితమైన ఓటు బ్యాంకు ఉందని తెలిపారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చూడడమే తన లక్ష్యం అన్నారు. ఇందుకు తాను దేనికైనా సిద్ధమని వెల్లడించారు. 2014 నుండి నేటి వరకు మానుకోట నియోజకవర్గాన్ని బీఆర్ఎస్ కంచుకోటగా మలిచినట్లు తెలిపారు గిరిజనులకు పెట్టని కోటగా ఉన్న మానుకోట పట్టణం తెలంగాణ ఏర్పాటు ముందు వరకు అగ్రవర్ణాల పెత్తనంలో ఉందని, దానికి బీటలు కొట్టిన ఘనత కేసీఆర్‌ది అని స్పష్టంగా తెలిపారు. అంబేద్కర్ స్ఫూర్తితో ఎస్సీ ఎస్టీలకు రాజ్యాధికారం ఇప్పించాడని, తండాలను గ్రామపంచాయతీలుగా చేసి పదవులు కట్టబెట్టిన ఘనత కేసీఆర్ దే అన్నారు. గిరిజనులకు రిజర్వేషన్లు 6శాతం నుండి 10శాతానికి పెంచినట్టు చెప్పారు. ఇక గిరిజనులకు పంపిణీ చేసిన పోడు పట్టాలు చారిత్రాత్మకమని అన్నారు. భవిష్యత్తులో కేసీఆర్ బాటలోనే మానుకోట ను సర్వతోముఖ అభివృద్ధికి పాటుపడతానని, తన తుది శ్వాస వరకు మానుకోట ప్రజలకు అంకితమై పనిచేస్తానని ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ వెల్లడించారు.



కేంద్ర బీజేపీ ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను ప్రతిగటిద్దాం

నేడు ఆల్ ట్రేడ్ యూనియన్ జిల్లా సదస్సు

కార్మిక సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయం

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశవ్యాప్తంగా జూలై 1 నుండి ఆగస్టు 15వ తేదీ వరకు క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు కార్మిక సంఘాల సంయుక్త సమావేశం అభిప్రాయపడింది బుధవారం రాంనగర్ లోని సుందరయ్య భవన్ లో రాగుల రమేష్ అధ్యక్షతన కార్మిక సంఘాల సంయుక్త సమావేశం జరిగింది ఈ సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు టి ఉప్పలయ్య ప్రధాన కార్యదర్శి రాగుల రమేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి తోట బిక్షపతి టిఆర్ఎస్ కెవి జిల్లా నాయకులు ప్రణయ్ టిఎన్టియుసి జిల్లా అధ్యక్షులు మామిడి శ్యాంసుందర్ లో పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఈనెల 13న కాకతీయ యూనివర్సిటీలో జిల్లా సదస్సును నిర్వహిస్తున్నామని ఈ సదస్సుకి కార్మిక నాయకులు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేష్ లు హాజరవుతున్నారని తెలిపారు అనంతరం గ్రామ మండల స్థాయిలో కేంద్ర ప్రభుత్వ విధానాలపై ప్రజల్లో కార్మికుల్లో చైతన్యాన్ని పెంచడం కోసం కరపత్ర ప్రచారం గ్రూప్ మీటింగ్ లు ఏర్పాటు చేయడం జరుగుతుంది అన్నారు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రైవేటీకరణ విధానాలను మానుకోవాలని నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మత విభజన రాజకీయాలను మానుకోవాలని సమావేశం అభిప్రాయపడింది అన్నారు



ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్‌దే..

కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-భూపాలపల్లి

రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని, గాంధీభవన్‌లో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తుందని, రాష్ట్రంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండ్ర సత్యనారాయణరావు అన్నారు. టీపీసీసీ ఆదేశాల మేరకు బుధవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ (డీఈ ఆఫీస్) ముందు భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. అనంతరం సీఎం దిష్టిబొమ్మ దహనం చేశారు. సత్యనారాయణరావు పాల్గొని మాట్లాడుతూ.. 24 గంటల ఉచిత కరెంటు అని గొప్పలు చెప్పుకుంటున్న ప్రభుత్వం, కనీసం 12 గంటల నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం లేదని ఆరోపించారు. తొమ్మిదిన్నరేళ్ల పాలనలో విద్యుత్ సంస్థలను రూ.60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు సీఎం కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. రైతులకు ఏకకాలంలో లక్ష రూపాయల రుణమాఫీ చేసి, రైతులకు ఇందిరా జల ప్రభ ద్వారా బోర్లు వేసింది కాంగ్రెస్ పార్టీ అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ సీనియర్ ముఖ్య నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఉన్నారు.

కేవలం వ్యాగన్ పరిశ్రమ కోసం మోడీ రావడం బాధాకరం

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్

నవతెలంగాణ-కాజీపేట

రానున్న ఎన్నికల కోసమే దేశ ప్రధాని నరేంద్ర మోడీ వరంగల్‌లో భారీ బహిరంగ సభ, రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చరింగ్ పరిశ్రమకి పునాదిరాయి వేశారని, దేశ ప్రధాని అంతటి వ్యక్తి కేవలం వ్యాగన్ పరిశ్రమ కోసం రావడం బాధాకరమని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. కాజీపేట మండలం అయోధ్యపురంలోని రైల్వే వ్యాగన్ మ్యానుఫ్యాక్చర్ స్థలాన్ని, ప్యాక్టరీ నమూనాను బుధవారం ప్రభుత్వ ఛీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎంపీ పసునూరి దయాకర్, రాజ్యసభ సభ్యుడు బండా ప్రకాష్, ఎమ్మెల్యే అరూరి రమేష్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్‌తో కలిసి ఆయన సందర్శించి మాట్లాడారు. కేంద్రంలో రాబోయేది బీజేపీ, కాంగ్రెస్ యేతర సంకీర్ణ ప్రభుత్వమేనని, ఎన్నికల కోసం ప్రధాని వరంగల్ లో బహిరంగ సభ రైల్వే పరిశ్రమ ఏర్పాటు వేశారన్నారు. ఎన్నికల సమయంలో మహరాష్ట్ర లాతురుకు, గుజరాత్ కి కోచ్ ఫ్యాక్టరీ ఇచ్చారని, తెలంగాణ ప్రజల నిరసన మేరకే పీవోహెచ్‌ని మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌గా మార్చారాన్నరు. 1980లో పీవీ నరసింహారావు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ వస్తుందని ప్రకటించి స్థలం



కోసం సర్వే చేశారనీ, ఖలిస్థాన్ ఉద్యమంతో ప్యాక్టరీని పంజాబ్ లోని ఖబుర్ధల కి తరలించారన్నారు. మళ్ళీ కోచ్ ఫ్యాక్టరీ అవసరమేతై కాజీపేటకే ఇస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఏ రాష్ట్ర నాయకులు రైల్వే మంత్రిగా ఉంటే ఆ రాష్ట్రాలకు కొత్త కోచ్ ఫ్యాక్టరీలను తరలించుకుపోయారని అన్నారు. 2016లో దేశంలో కొత్త ఫ్యాక్టరీ అవసరం లేదని చెప్పి, తర్వాత రెండు ఫ్యాక్టరీలను వేరే రాష్ట్రాలలో ఏర్పాటు చేశారన్నారు. కోచ్ ఫ్యాక్టరీ వరంగల్ తో పాటు తెలంగాణ ప్రజల చిరకాల డిమాండ్, కోచ్ ఫ్యాక్టరీ వస్తేనే వేలాది ఉద్యోగాలు వస్తాయన్నారు. గులాబీ జెండా పోరాటంతోనే పీవోహెచ్‌ని మ్యానుఫ్యాక్చర్ యూనిట్‌గా మార్చుకున్నామన్నారు. కోచ్ ఫ్యాక్టరీగా మార్చేవరకు, బయ్యారం ఉక్కు తెలంగాణ ప్రజల హక్కు అనే నినాదంతో పోరాటం సాగిస్తమన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ఎందుకోసం అని ప్రశ్నించిన నాయకులు ప్రస్తుతం పూర్తిగా నిండిన ప్రాణహిత ప్రాజెక్టుని చూడాలన్నారు. అనంతరం చీఫ్‌విప్ వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ రైల్వే



పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం పూర్తి స్థలం ఇవ్వలేదని కొందరు అవగాహన లేక మాట్లాడుతున్నారన్నారు. కోచ్ ప్యాక్టరీ ఏర్పాటుకు ఆమోదం తెలిపితే ఎంత స్థలమైనా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. కాజీపేటకు అవసరం లేని కోచ్ ఫ్యాక్టరీ మహరాష్ట్రకు గుజరాత్ లో సాధ్యమైంది, అభివృద్ధి పరంగా అన్ని వనరులు, స్థలం ఉన్న కాజీపేట ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని 40 ఏండ్ల నుండి పోరాటాలు జరుగుతున్నాయని, తెలంగాణ విభజన చట్టంలో పొందపరచిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు పరిశ్రమ ములుగు యూనివర్సిటీ లను ప్రజల తరుపున కలిసి వచ్చే పార్టీలతో కలిసి పోరాడుతామన్నరు. ఎమ్మెల్యే ఆరూరి రమేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల చిరకాల కోరిక అయిన రైల్వే కోచ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ఇండ్ల నాగేశ్వర్ రావు, సంకు నర్సింగరావు, నాయకులు నార్లగిరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ తీరును నిరసిస్తూ కాంగ్రెస్ ధర్నా

నవతెలంగాణ - ములుగు

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించిన బీఆర్ఎస్ తీరును నిరసిస్తూ ములుగు జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. ఉచిత కరెంటుకు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకం కాదని అన్నారు. ఉచితాల పేరుతో విద్యుత్ సంస్థల వద్ద బీఆర్ఎస్ వసూలు చేసే కమీషన్లకు తమ పార్టీ వ్యతిరేకమన్నారు. కాళేశ్వరం బ్యాక్ వాటర్ ముంపు ప్రాంతాల ప్రజల రైతులకు అందించిన నష్టపరిహారం ఎంతో ప్రజలకు తెలపాలన్నారు. 24 గంటల ఉచిత విద్యుత్‌ను ప్రవేశపెట్టింది, ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. రాష్ట్రంలోని 95 శాతం ఉన్న చిన్న, సన్న కారు రైతులను దృష్టిలో ఉంచుకొని ఎకరానికి గంట చొప్పున 8 ఎకరాలకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని చెప్పిన రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదన్నారు. ధర్నా పేరుతో నీచ రాజకీయాలకు బీఆర్ఎస్ తెర లేపిందన్నారు. రాష్ట్ర ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్ నాయకుల కుట్రలు గుర్తించి కాంగ్రెస్



పార్టీని గెలిపించాలని కోరారు.

గోవిందరావుపేట : టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఉచిత విద్యుత్ గురించి చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలు వక్రీకరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రం లోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకష్ణ ఆధ్వర్యంలో 163 వ జాతీయ రహదారిపై ధర్నా రాస్తారోకో చేపట్టారు. పైడాకుల అశోక్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతు ధ్యేయమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని అన్నారు. బీఆర్ఎస్ నేతలకు చిత్తశుద్ధి ఉంటే ముందు రైతులకు పంట రుణమాఫీ వాగ్దానాన్ని నెరవేర్చుకోవాలని అన్నారు. పట్టాల కోసం తిరుగుతున్న రైతులకు పట్టాలు కల్పించాలని, పండించిన ధాన్యాన్ని సరైన సమయానికి కొనుగోలు చేసి, మిల్లర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు వంగ రవి యాదవ్,ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బై రెడ్డి బాగ్ వాన్ రెడ్డి,మండల అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఆకు తోట చంద్ర మౌళి బండి శ్రీనివాస్,కిసాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు జంగిలి రవి,సీనియర్ నాయకులు మిల్కురీ ఐలయ్య,బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు దొంతర వేణి కుమార్, ములుగు పట్టణ అధ్యక్షులు చింత నిప్పుల భిక్ష పతి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, గోవిందరావుపేట మండల ఇంఛార్జి కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, ఆకుతోట చంద్రమౌళి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల ప్రభాకర్, మహిళా కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పడిగ పార్వతి, ఎంపీటీసీలు చాపల ఉమాదేవి - నరేందర్ రెడ్డి, గోపిదాసు ఏడుకొండలు, గుండెబోయిన నాగలక్ష్మి - అనిల్ యాదవ్, ధారావత్ పూర్ణ - గాంగు, మండల ఉపాధ్యక్షులు తేళ్ల హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు,

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

నవతెలంగాణ-చిట్యాల

తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి కోరుతూ చేపట్టిన సమ్మె బుధవారం 7వ రోజు కొనసాగింది. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయతీ కార్మికులు వినూత్నంగా సమ్మె చేపట్టారు. అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మండల గ్రామ పంచాయతీ కార్మికులు, నాయకులు మాట్లాడుతూ అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం పాటుపడుతూ గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులను ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందని అన్నారు. వెంటనే వారిని



పర్మినెంట్ చేయాలని, వారి డిమాండ్స్ పరిష్కరించాలని కోరారు. లేదంటే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మేదరి రామచంద్ర, ప్రధాన కార్యదర్శి కుమార్, స్థానిక కార్మికులు అంకం సదానందం, రాజయ్య మొగిలి, తదితరులు పాల్గొన్నారు.



విద్యాసంస్థల బంద్ విజయవంతం

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి

నవతెలంగాణ - ములుగు

విద్యారంగ సమస్యల పరిష్కారం కై జిల్లా వ్యాప్తంగా చేపట్టిన విద్యాసంస్థల బంద్ బుదవారం విజయవంతంగా ముగిసిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టిఎల్ రవి, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కలవల రవీందర్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యారంగ సమష్యాల పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. కేజీ టు పీజీ ఉచిత విద్యను గాలికి వదిలేసింది. పిల్లలు తక్కువ ఉన్నారన్న నెపంతో కొన్ని వేల ప్రభుత్వ పాఠశాలలను మూసేసి ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలకు విచ్చలవిడిగా అనుమతులిస్తూ, ప్రభుత్వ విద్యా రంగాన్ని నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, జతల యూనిఫామ్స్ అందించాలని,రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా సంస్థలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేసి, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు.మన ఊరు-మన బడి,బస్తీ పథకాన్ని అన్ని స్కూళ్లకు వర్తింపజేయాలని,పెండింగ్ స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని,కార్పొరేట్,ప్రైవేటు విద్యా సంస్థలలో ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్న ఫీజులను నియంత్రించి,ఫీజు నియంత్రణ చట్టం చేయాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను విరమించుకోవాలని,ప్రతి మారుమూల పల్లెకు ఆర్టీసి బస్సులు నడపాలని అన్నారు.ఇప్పటి కైనా అధికారులు స్పందించి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని ఎడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్దా ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా వుపాధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్ జిల్లా సహాయ కార్యదర్శి మోరే లక్ష్మణ్, సాయి చరణ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



ఈవీఎం, వీవీ ప్యాట్ ప్రదర్శన కేంద్రాలు ప్రారంభం

నవతెలంగాణ - ములుగు

ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఈవీఎం, వీవీప్యాట్ పోలింగ్ గురించి శిక్షణ, అవగాహన కోసం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఇలా త్రిపాఠి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వైవి గణేష్ ఎన్నికల అధికారి, కలెక్టర్, ఈవీఎం కార్యాలయంలో ప్రదర్శన కేంద్రాలను బుధవారం ప్రారంభించారు. ఓటింగ్ ప్రక్రియను వివరించడానికి ఇద్దరు వీఆర్ఏలను నియమించారు. మాక్ ఓటింగ్ వివరాలను నమోదు చేయడానికి ప్రత్యేక రిజిస్టర్‌లను ర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కె రమాదేవి, ములుగు తహాశీల్దారు యం సత్యనారాయణ స్వామి, నాయబ్ తహశీల్దారు చంద్రశేఖర్,ఎస్కే అనీజ్ ఫాతిమా (ఎన్నికలు) పాల్గొన్నారు.

విద్యార్థులకు టై, బెల్టులు అందజేత



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని ముల్కలపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు బుధవారం స్థానిక సర్పంచ్ చదువు అన్నారెడ్డి టై, బెల్టులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు.విద్యార్థులు మంచి చదువులు చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు. కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. పాఠశాల అభివద్ధికి, విద్యార్థుల చదువు విషయంలో ఎల్లప్పుడూ కషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మంజరి, రాము, ,సుమలత, మధుకర్ గౌడ్ తల్లిదండ్రులు,,విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛా భారత్ అభియాన్ సర్వే



నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండల కేంద్రంలో సర్పంచ్ శ్రీపతి బాపు ఆధ్వర్యంలో స్వచ్ భారత్ కార్యక్రమాలపై ఉపాధి హామీ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. గ్రామంలో ఉపాధి హామీలో భాగంగా నిర్మించిన ఇంకుడు గుంతలు, స్మశాన వాటిక, పల్లె ప్రకృతి వనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రమేష్, గ్రామ కార్యదర్శి సమ్మయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రవళిక, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూ సేకరణకు రైతులు సహకరించాలి

భూపాలపల్లి జిల్లా ఆర్డీఓ శ్రీనివాస్



నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్ల ఓసీపీ బ్లాక్-1కు డేంజర్ జోన్‌లో 500 మీటర్ల దూరంలో ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి కోసం చేపట్టే భూ సేకరణలో రైతులు సహకరించాలని భూపాలపల్లి ఆర్డీఓ శ్రీనివాస్ కోరారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ చింతలపల్లి మల్హర్‌రావు అధ్యక్షతన బాధిత రైతులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాపురం ఆర్అండ్ఆర్ సైట్ ఇచ్చిన పక్కనున్న రైతులు వారి భూములు స్వచ్ఛందంగా ఇవ్వాలని ఆర్డీఓ కోరారు. ఇందుకు రైతులు కొందరు భూములు ఇవ్వమని, మరికొందరు రైతులు ఎకరాకు రూ.30 లక్షలు పరిహారం ఇస్తేనే ఇస్తామని ఆర్డీఓ దృష్టికి తీసుకవచ్చారు.ఈ విషయాన్ని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి రైతులకు న్యాయం చేస్తాని ఆర్డీఓ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ సరితా, సర్పంచ్ రాజు నాయక్, రైతులు పాల్గొన్నారు.

ప్రతి కార్మికుడు రక్షణ సూత్రాలు పాటించాలి



నవతెలంగాణ-గణపురం

ప్రతి సింగరేణి కార్మికుడు రక్షణ సూత్రాలు పాటించాలని ఇంటర్నల్ సేఫ్టీ ఆర్గనైజేషన్ రామగుండం అధికారి విజయ్‌కుమార్ అన్నారు. బుధవారం కేటీకే ఓసి-త్రి లో 'నా భద్రత- నా భద్రతే నా కుటుంబ భద్రత'పై అవగాహన కార్యక్రమం జరిగింది. విజయ్ కుమార్ పాల్గొని కార్మికులకు అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. భూపాలపల్లి ఏరియా సేఫ్టీ ఆఫీసర్ జి ఎల్ ప్రసాద్ హాజరై మాట్లాడుతూ కుటుంబ రక్షణ కోసం కార్మికులు ఇంటి దగ్గర నుంచి రక్షణతో పని చేస్తూ హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సూచించారు. టిప్పర్ ఆపరేటర్స్, డోజర్ ఆపరేటర్స్ కు అవగాహన కల్పించారు డైవర్ల యొక్క ప్రతి ఒక్కరు రక్షణ సూత్రాలు తప్పక పాటించి ఉత్పత్తి తీసుకురావాలని అన్నా రు. ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆపరేషన్ మేనేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి, అడిషనల్ మేనేజర్ సిద్ధిరాములు, అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ రెడ్డి, షిఫ్ట్ మేనేజర్ వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్ మాదాసు సుదర్శన్. కష్ణమూర్తి, ఎస్‌విసి క్యాంప్ ఇన్‌చార్జి వెంకటేశ్వరరావు, శ్రీకాంత్, మల్లికార్జున్, సూపర్వైజర్లు పాల్గొన్నారు.

ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలు పంపిణీ



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని బస్సాపురం గ్రామంలో బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సింగం శ్రీలత పోడు సాగుదారులకు ఆర్ఓఎఫ్ఆర్ హక్కు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీలత మాట్లాడుతూ పోడు సాగు చేసుకున్న వారందరికీ పట్టాలు రాకపోవడం దురదృష్టకరమని అన్నారు. గ్రామపంచాయతీ పరిధి నుండి 120 మంది వరకు ఆర్ఓఎఫ్ఆర్ దరఖాస్తులు చేసుకోగా కొద్ది మందికి మాత్రమే రావడం బాధాకరమని అన్నారు. మిగతా వారికి కూడా త్వరలో హక్కు పత్రాలు అందే విధంగా అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని అన్నారు. హక్కు పత్రాలు అందని గిరిజనులు, గిరిజనేతరులకు మలి విడతలో పట్టాలు అందుతాయన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బేతి దేవేందర్ రెడ్డి, కార్యదర్శి అశోక్, ఆర్వైఎఫ్ఆర్ గ్రామ కమిటీ అధ్యక్షులు సింగం చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహదేవపూర్ : మహదేవపూర్ మండలంలోని సూరారం రాపల్లి కోట అంబడి పెల్లి గ్రామాల్లో బుధవారం పోడు భూముల పట్టాలను పంపిణీ చేశారు. ఎంపీపీ రాణిబాయ్, జెడ్పిటిసి గుడాల అరుణ, సర్పంచులు నాగుల నర్సింహారెడ్డి, కాటమైన రాజకసమ్మయ్య, విలాస్ రావు, ఉప సర్పంచులు రమేష్ రెడ్డి, శ్రీశైలం, శ్రీనివాస్, గ్రామ కార్యదర్శులు అంజలి, రాజు, రమేష్ వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి

రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య



నవతెలంగాణ- గోవిందరావుపేట

ఉచిత కరెంటు వద్దు ధరణి వద్దు అంటున్న రేవంత్ రెడ్డి రైతాంగానికి క్షమాపణ చెప్పాలని రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో 163 వ జాతీయ రహదారిపై మంత్రి కేటీఆర్ పిలుపుమేరకు మండల ప్రధాన కార్యదర్శి లకావత్తు నరసింహ గ్రామ కమిటీ అధ్యక్షుడు ఆకినపల్లి రమేష్ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పల్లా బుచ్చయ్య హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వ్యవసాయ రైతులకు 24 గంటల ఉచిత కరెంట్ ఇస్తున్నాడన్నారు. కానీ, ధరణి రద్దు చేస్తాం, ఉచిత కరెంట్ అవసరం లేదంటూ టీపీసీసీ చీఫ్ రేవంత్ మాట్లాడడం సరి కాదన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు రోడ్ల మీదకొచ్చి యూరియా కోసం రోజుల తరబడి నిలబడి చెప్పులు లైన్‌లో పెట్టుకొని ఉన్న రోజులున్నాయని గుర్తు చేశారు. హస్తం పార్టీని తెలంగాణలో శాశ్వతంగా బొంద పెట్టాలని అన్నారు. బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ రైతు భూక్య దేవా మాట్లాడుతూ.. రైతులకు అండగా అన్ని రకాల కార్యక్రమాలు సీఎం కేసీఆర్ చేపడుతున్నారని అన్నారు. ఎంపీటీసీ ఆలూరి శ్రీనివాసరావు, లావుడియా రామచందర్ నాయక్, గోవిందరావుపేట ఉప సర్పంచ్ అల్లంనేని హనుమంత రావు, జెడ్పీ చైర్మన్ పిఆర్వో ములుగు నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి నెమలి బాలకష్ణ, ఉద్యమకారులు అజ్మీరా సురేష్, ఉట్ల మోహన్,దర్శనాలు సంజీవ, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా అధ్యక్ష పదవి ఉద్యమకారులకే ఇవ్వాలి

ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు అజ్మీర సురేష్

నవతెలంగాణ-గోవిందరావుపేట

బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్ష పదవి మళ్ళీ ఉద్యమకారులకే ఇవ్వాలని ఉద్యమకారుల సంఘం జిల్లా నాయకులు అజ్మీర్ సురేష్ విజ్ఞప్తి చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉద్యమకారుల సంఘం సమావేశంలో సురేష్ మాట్లాడారు. బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కుసుమ జగదీశ్ మరణంతో ఖాళీ అయిన జిల్లా అధ్యక్ష పదవిని మళ్ళీ ఉద్యమకారులకే ఇవ్వాలని అన్నారు. ఈ సారి ములుగు నియోజకవర్గం లో గులాబీ జండా ఎగరాలంటే ఎప్పటికి ప్రజల్లో ఉండి, కష్టపడే తత్వం ఉండే ఉద్యమకారుల నేతృత్వం అయితేనే సాధ్యమవుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ మధ్య పార్టీలో కొంత అసంతప్తి, కార్యకర్తలలో అసహనం పెరిగిందని అన్నారు. అందర్నీ కలుపుకుపోయే నాయకత్వం అవసరమని, కార్యకర్తలను అక్కున చేర్చుకొని వారిని ఎల్లవేళలా కాపాడుకునే పద్ధతి లో ఉండే నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమకారుల్లో ఆది నుండి కష్టపడి పనిచేసే తత్వం ఉందని అధ్యక్ష పదవికి ఉద్యమకారులే సరైన అర్హులని అన్నారు. కార్యక్రమంలో అక్కినపల్లి రమేష్,ఉట్ల మోహన్,నామాల మురళి లకావత్ చందులాల్,బత్తుల రాణి,చుక్క గట్టయ్య,జన్ను రాంబాబు,గందర్ల రామకష్ణ, దర్శనల సంజీవ, బైకని ఓదెలు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



రైతును రాజు చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-చిట్యాల

రైతును రాజు చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు బుధవారం మండలంలోని నైన్‌పాక గ్రామంలో రూ.కోటి50 లక్షలతో 33/11 కెవి విద్యుత్తు ఉప కేంద్రానికి శంకుస్థాపన చేశారు. అనంతరం సర్పంచ్ తొట్ల లక్ష్మీ ఐలయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ భవిష్ మిశ్రా వరంగల్ జెడ్పీ చైర్‌పర్సన్, బీఆర్ఎ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి తో కలిసి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. రైతులు, వ్యవసాయం పట్ల అవగాహన లేని మూర్ఖులు ప్రతిపక్ష నాయకులు కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అనుచితంగా మాట్లాడడం సరికాదన్నారు. రైతులకు మూడు గంటలు కరెంటు ఇస్తే సరిపోదా అంటూ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో 24 గంటల ఉచిత విద్యుత్తు దేశంలో



రైతులకు ఇచ్చే ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. స్వరాష్ట్రంలో తొమ్మిదేండ్ల బీఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో అబివృద్ధి సాధించిందని అన్నారు. దీనిని ఓర్వలేక ముఖ్యమంత్రిపై, బీఆర్ఎస్‌పై ప్రతిపక్ష నాయకులు విమర్శలతో పబ్బం గడుపుతున్నారని అన్నారు. అభివద్ధి పరిచిన వారిని గుర్తుపెట్టుకుని కాంగ్రెస్‌ను తరిమికొట్టాలని అన్నారు. ఈ ప్రాంతంలోని కొందరు వ్యక్తులు తమపై భూకబ్జాలు చేశారని ఆరోపిస్తున్నారని, వాటిని నిరూపించాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డి, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షులు మడికొండ రవీందర్రావు, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కామెడీ రత్నాకర్ రెడ్డి వైస్ ఎంపీపీ నిమ్మగడ్డ రాంబాబు, పీఏసీఎస్ డైరెక్టర్ స్వప్న రాజు, సర్పంచ్ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ దృష్టికి పలు సమస్యలు...

సమావేశానికి ముందు స్థానిక జెడ్పిటిసి గొర్రె సాగర్ పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ ప్రాంత రైతులు భూములు ఉండి పట్టాలు లేక కొన్ని సంవత్సరాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని, గతంలో కలెక్టర్ భూ సర్వే చేశారని దీనిపై ప్రాంత ప్రజలకు సరైన వివరణ ఇవ్వాలని కలెక్టర్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన కలెక్టర్ వర్కోలుపల్లి నైన్‌పాక ప్రాంతంలోని రైతులకు సంబంధించిన సర్వేనెంబర్ 440,441,442,443లోని భూములకు సంబంధించి త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు అంద జేస్తామన్నారు. నైన్‌పాక గ్రామ శివారులో విద్యుత్ ఉపకేంద్రం ఏర్పాటు చేస్తున్న పక్కన గుడిసెలు వేసుకున్న లబ్దిదారులు కూడా పట్టాలు అందజేస్తామని తెలిపారు. విద్యుత్తు ఉపకేంద్రం పనులు మూడు నాలుగు నెలల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని విద్యుత్ ఎస్ఈ, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. అనంతరం జడ్పీ వైస్ చైర్మన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ... విద్యుత్ ఇబ్బంది రాకూడదని విద్యుత్ ఉప కేంద్రాలను నిర్మాణిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలకు తెలంగాణ ప్రభుత్వానికి తేడా ఏంటి అనేది పునరాలోచించుకోవాలని వారిని కోరారు.

ఆగస్టు 15 నాటికి సమీకృత కలెక్టరేట్ భవన నిర్మాణం పూర్తి

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో నిర్మిస్తున్న సమీకత కలెక్టరేట్ భవనం ఆగస్టు 15 నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా సంబంధిత ఆర్అండ్‌బీ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు. బుధవారం స్థానికంగా నిర్మిస్తున్న సమీకృత కలెక్టరేట్ చివరి దశ నిర్మాణ పనులను, 100 పడకల ఆసుపత్రి ఆవరణలో రోగుల సహాయకుల గది భవనాలను కలెక్టర్ పరిశీలించారు. 15 ఎకరాల్లో రూ.59కోట్ల45లక్షలతో కలెక్టరేట్ భవన నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. పనులలో వేగం పెంచి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని సూచించారు. ఆగస్టు వరకు పనులు పూర్తి చేస్తే ఆగస్టు చివరి వారంలో సీఎం కేసీఆర్ సమయం తీసుకుని ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. సంబంధిత పనుల పై ప్రతి



రోజు రివ్యూ నిర్వహించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ సకాలంలో పనులు పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం వంద పడకల ఆసుపత్రి ఆవరణలో నిర్మిస్తున్న రోగుల సహాయకుల వేచి చూసేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న గది నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని వైద్యాధికారులకు ఆదేశించారు. తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్‌ను సందర్శించి వివిధ వైద్య పరీక్షల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం రిజిస్టర్లు పరిశీలించారు. రాష్ట్రంలో నిర్వహిస్తున్న ఇతర డయాగ్నొటిక్ సెంటర్లలోని పరీక్షల సంఖ్యను భూపాలపల్లి లో నిర్వహిస్తున్న వైద్య పరీక్షల సంఖ్య , ర్యాంకింగ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సకాలంలో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి అవసరమైన ప్రజలకు పరీక్ష నమూనాలు తీసుకొని ఫలితాలు అందించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్అండ్‌బీ డీఈ రమేష్, డీఎంహెచ్ఓ శ్రీరామ్, గుత్తేదారులు, సంబంధిత అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం

భూపాలపల్లి సీఐ రామ్‌నర్సింహారెడ్డి

శ్రామిక భవనంలో సీసీ కెమెరాలు ప్రారంభం

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

నేరాలు నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర అమోఘం అని భూపాలపల్లి సీఐ రామనరసింహారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కారల్‌మార్క్స్ కాలనీ శ్రామిక భవనంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల ని యంత్రణలో సీసీ కెమెరాలు ప్రధాన పాత్ర పోషిస్తాయన్నారు. నేరాలు జరిగితే త్వరగా సమస్యను పరిష్కరించే విధంగా సీసీ కెమెరాలు ఉపయోగపడతాయన్నారు. కాలనీలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా దోహదపడతాయన్నారు. భూపాలపల్లి టౌన్ లో ఉన్న కౌన్సిలర్లు వారి వారి కాలనీ కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏదైనా చోరీ జరిగినప్పుడు ముందుగా మనకు గుర్తుకు వచ్చేది సీసీ కెమెరాలు అని ద్విచక్ర వాహన దారులు అందరూ విధిగా తలకి హెల్మెట్ ధరించాలన్నారు. అనుమా నాస్పద వ్యక్తుల నుండి వచ్చే సందేశాలను ఓపెన్ చేయరాదని ప్రజలందరూ ఉపయోగించే వాహనాలకు రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ప్రమాద బీమా సైబర్ మూసాల పట్ల అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై స్వప్న కుమారి, కానిస్టేబుల్ శ్రీని వాస్, కౌన్సిలర్లు శిరూప అనిల్, సజ్జనపు స్వామి, సిఐటియు కార్యవర్గ సభ్యులు వెలిశెట్టి రాజయ్య చెన్నూరు రమేష్, సకినాల మల్లయ్య, తోట శ్రావణ్, గోలి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

రేవంత్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం : జెడ్పీ చైర్‌పర్సన్ నాగజ్యోతి

నవతెలంగాణ - ములుగు

రైతులకు రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న 24 గంటల విద్యుత్‌పై టీపీసీసీ ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామని ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై ఏర్పాటుచేసిన రాస్తారోకో కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. కేసీఆర్ పాలనలో రాష్ట్రం సస్యశ్యామలంగాఉందని అన్నారు. రైతు సంక్షేమం కోసం అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వ లేకనే అక్కసు వెలగక్కుతున్నారని అన్నారు. గతంలో పోడు రైతులు పట్టాలు



అడిగితే వారిపై బుల్లెట్ల వర్షం కురిపించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది అన్నారు. నేడు రైతుల సంక్షేమం కోసం 24 గంటలు కరెంట్ ఇస్తుంటే ఓర్వలేక 3 గంటలు కరెంట్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి మాట్లాడటం రైతుల మనోబావాలని దెబ్బ తీయడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు, మంగపేట మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, కుడుముల లక్ష్మీనారాయణ, జెడ్పీటీసీలు సకినాల భవాని, తల్లాడి పుష్పలత, గై రుద్రమ దేవి, పాయం రమణ, కోఆప్షన్ సభ్యులు వలియాబి, ఎంపీపీలు శ్రీదేవి, బుర్ర రజిత సమ్మయ్య, గొంది వాణిశ్రీ, జాకారం సర్పంచ్ రమేష్, ములుగు పట్టణ అధ్యక్షుడు చెన్న విజయ్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షుడు పల్లాబుచ్చయ్య, బైకాని సాగర్, మహేష్, సురేష్, మధు, శ్రీహరి, రాజు, ఆత్మ చైర్మన్ దుర్గం రమణయ్య, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ పాల్గొని మాట్లాడుతూ.... మధ్యాహ్న భోజన కార్మికులకు 2022 మార్చి బడ్జెట్ సమావేశాల సందర్భంగా వేతనాలు పెంచుతున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికి అమలు కాలేదు అన్నారు. కొత్తమెనూ సవరించాలని, పెండింగ్ బిల్లులు సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జూలై 10, 11, 12 తేదీల్లో మూడు రోజులు మధ్యాహ్న భోజన కార్మికులు వంట బంద్ పెట్టి టోకెన్ సమ్మె చేపడుతున్నట్లు తెలిపారు. 13 లోపు సమస్యలు పరిష్కరించకుంటే 14 తరువాత ఏ రోజు నుండైనా నిరవధిక సమ్మెలోకి వెళ్తామని తెలిపారు. జీఓ 8 ప్రకారం వేతనాలను ఏరియర్స్‌తో సహా చెల్లించాలన్నారు. పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కొత్త మెనూను సవరించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణను అక్షయ పాత్ర లాంటి స్వచ్ఛంద సంస్థలకు ఇవ్వరాదన్నారు. కోడిగుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని, అవసరమైన గ్యాస్‌కు సబ్సిడీ ఇవ్వాలన్నారు. అక్రమ తొలగింపులు అరికట్టాలని, రాజకీయ వేధింపులు ఆపాలన్నారు. వంట షెడ్లు, వంట పాత్రలు తదితర మౌలిక వసతులు కల్పించాలని, కాటన్ బట్టల యూనిఫామ్ సామాజిక భద్రత కల్పించాలన్నారు. ప్రమాద బీమా, సౌకర్యం కల్పించాలన్నారు. ఎలాంటి షరతులు లేకుండా బ్యాంక్ ద్వారా రుణాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమ్మె నోటీసును కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు పద్మ, శైలజ, రమేష్, వెంకటమ్మ, రమాదేవి శారద, తదితరులు పాల్గొన్నారు.



కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

కేజీ టూ పీజీ ఉచిత విద్య అందించాలని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బొడ్డు స్మరణ్,కుమ్మరి రాజ్‌కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థలు బంద్ పిలుపులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలలో విద్యాసంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 5100 కోట్ల రూపాయలు స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తక్షణమే విడుదల చేయాలని కోరారు. సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచాలని అన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించాలని అన్నారు. మన ఊరు మనబడి పథకంలో ప్రభుత్వ పాఠశాలలు అన్నింటిని చేర్చి అభివృద్ధి చేయాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనానికి సరిపడా నిధులు కేటాయించాలని, విద్యారంగంలో ఖాళీగా ఉన్న 25వేల ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని, జిల్లాలో ఖాళీగా ఉన్న ఎంఈఓ రెగ్యులర్ పోస్టులను నియమించాలన్నారు. ఇప్పటివరకు మన ఊడి మన పథకాన్ని మొదలుపెట్టి రూ.3000 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం కేవలం 40శాతం పాఠశాలలకు మాత్రమే పూర్తి చేశారన్నారు. తక్షణమే అన్ని డిమాండ్స్ అమలు చేయకుంటే పెద్ద ఎత్తున ఆందోళనలను చేస్తామని హెచ్చరించారు. జిల్లా సహాయ కార్యదర్శి బొడ్డు కిషోర్, కాటారం మండల నాయకులు శ్రీధర్ సందీప్, కార్తీక్, రేగొండ మండల అధ్యక్షుడు రాకేష్ మహదేవపూర్ మండల నాయకులు గోమాస నరేష్, దుర్గం కోటేష్, తదితరులు పాల్గొన్నారు.ఓ

ఫీజులను నియంత్రించాలి : ఏఐఎస్ఎఫ్

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు. ప్రవీణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి నేరెళ్ల జోసెఫ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపైన నిరసనగా అంబేద్కర్ సెంటర్ వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా నిర్వహించారు. ప్రయివేట్ కార్పొరేట్ పాఠశాలలో ఫీజులు నియంత్రించాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, తదితర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బంద్ జయప్రదం చేసిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు, యాజమాన్యాలకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించకుంటే భవిష్యత్తులో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు మోర్రె. సాయి కష్ణ,రమేష్ చారి, పవన్, జుబేర్, వెంకటేష్, గోలి లావణ్య, స్వప్న, సుమలత, స్వరూప, చందన తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ సంపూర్ణం

గోవిందరావుపేట : ప్రభుత్వ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన పాఠశాలల బంద్ బుధవారం సంపూర్ణంగా జరిగింది. మండలంలోని విద్యాసంస్థలలో ఉదయం నుండి ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు మండల వ్యాప్తంగా ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యారంగ సమస్యలను విద్యార్థులకు వివరించి తరగతులను బహిష్కరించేందుకు పిలుపునిచ్చారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సిరిపల్లె జీవన్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్యకు అధిక నిధులు కేటాయించి సమస్యలు



పరిష్కరించాలని కోరారు. ఎస్ఎఫ్ఐ నాయకులు సిరిపల్లి జీవన్ శ్రావణ్ అరవింద్, డివైఎఫ్ఐ నాయకులు పిట్ట అరుణ్, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐబంద్ విజయవంతం

వెంకటాపురం : విద్యారంగ సమస్యలు పరిష్కారం కోసం ఎస్ఎఫ్ఐ తల పెట్టిన రాష్ట్ర వ్యాప్త బంద్‌లో భాగంగా మండల కేంద్రంలోని ప్రయివేట్, ప్రభుత్వ పాఠశాలలు బుధవారం బంద్ పాటించాయి. ఆ సంఘం కో కన్వీనర్ గణేష్, రవి కుమార్ మాట్లాడుతూ ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరారు. నాయకులు మిచా చక్రపాణి, గంగా బోయిన వంశి, తురస వంశికృష్ణ, బాడిశ సూర్య ప్రకాష్, నల్ల బోయిన సురత్, కంతి రాజారావు, పొరిశెట్టి సంతోష్ తదితరులు పాల్గొన్నారు

సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ- కోల్‌బెల్ట్

గతంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం సింగరేణి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జేబీసీసీఐ సభ్యులు మందా నరసింహరావు డిమాండ్ చేశారు. బుధవారం భూపాలపల్లి ఏరియాలోని కేటీకే ఓసి టు గనిలో భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శి కంపేటి రాజయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన పిట్ సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. సింగరేణి హాస్పిటల్స్‌లో లోప భూయిష్ట వైద్య పరికరాలతో బీపీ, షుగర్ లేని వారికి ఉన్నట్లు, ఎమ్మారై స్కాన్ తప్పుడు రిపోర్టులు వస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్‌పైరీ మందుల కొనుగోలుతో కంపెనీ డబ్బు కోట్ల రూపా యల



దుర్వినియోగం అవుతున్నాయన్నారు. సరైన వైద్యులు, మందులు, వైద్య పరికరాలు లేక కార్మికులు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. కార్పొరేట్ హాస్పిటల్ రిఫరల్ పేరుతో రాజకీయ జోక్యం, పైరవీల జోక్యం పెరిగిపోయిందని అన్నారు. కారుణ్య నియామకాలలో చూపిస్తున్న శ్రద్ధ వైద్య సేవలు అందించడంలో చూపించడం లేదని ఆరోపించారు. మీనా హాస్పిటల్స్‌లో జరుగుతున్న అవినీతిపై దర్యాప్తు జరిపాలని డిమాండ్ చేశారు. ఇంపోర్టెడ్ స్టంట్ పేరుతో వేలాది రూపాయలు కార్మికుల జీతాల నుంచి రికవరీ చేయటం సరైన పద్ధతి కాదన్నారు. 2022 -23కి గాను 2022 కోట్ల రూపాయల లాభాలు గడించిన సింగరేణి యాజమాన్యం లాభాలు , లాభాలలో 700 కోట్ల రూపాయలు కార్మికులకు చెల్లిస్తామని ప్రకటించడంలో ఉన్న శ్రద్ధ పేమెంట్ చేయటానికి ఎందుకు ఆలస్యమవుతుందని ప్రశ్నించారు. ఇప్పటికైనా పేమెంట్ చేసేందుకు యజమాన్యం చొరవ చూపాలని కోరారు. 11వ వేతన ఒప్పంద ఏరియర్స్ చెల్లింపులో జాప్యం చేయకుండా ఒకే మొత్తంగా ఆగస్టులో చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఐలయ్యతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పరామర్శ

నవతెలంగాణ - ములుగు

మండలంలోని చిన్న గుంటూరు-ాపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు మేకల సంజీవ కుమారుడు రిషి వర్ధన్ మృతి చెందాడు. బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, మంగపేట మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మీనారాయణ, ముఖ్య నాయకులు కలసి రిషి వర్ధన్ భౌతిక కాయానికి నివాళులు అర్పించారు. అనంతరం సంజీవని కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు పోరిక విజయ్ రామ్‌నాయక్, ఏటూరు నాగారం ఆత్మ కమిటీ చైర్మన్ దుర్గం రమణయ్య,ములుగు జిల్లా యువజన విభాగం అధ్యక్షులు కొగిల మహేష్, జిల్లా సోషల్ మీడియా అధ్యక్షులు శీలం మధు, మల్లూరు ట్రస్ట్ బోర్డు చైర్మన్ ముకుందం, జిల్లా నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య, తిరుపతి, రాజుయాదవ్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
వరంగల్, హనుమకొండ
గురువారం 13 జూలై 2023

ఆదర్శ పాఠశాలలో స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తుల స్వీకరణ

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

మండలంలో నెక్కొండ తండా ఆదర్శ పాఠశాలలో 6, 7 తరగతుల్లో ఖాళీ సీట్ల భర్తీకై విద్యార్థుల నుంచి స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ ప్రణయ్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 18 లోపు స్పాట్ అడ్మిషన్ నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆసక్తి గల విద్యార్థులు పాఠశాలలో ఈ నెల 18 ఉదయం వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలన్నరు. అలాగే ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ఎంపీసీ, బీపీసీ, సిఇసి గ్రూప్లో అడ్మిషన్లకై ఆన్లైన్లో అప్లై చేయని విద్యార్థుల నుండి ధరఖాస్తులు స్వీకరిస్తామని , అడ్మిషన్కై విద్యార్థులు ఈ నెల18న సర్టిఫికెట్స్ తో పాఠశాల ప్రిన్సిపాల్ ను సంప్రదించాలన్నారు. ఎస్సీ, ఎస్టీ ,బీసీ విద్యార్థిని, విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం ఉందన్నారు.

స్నేహితురాలికి పూర్వ విద్యార్థుల ఆర్థిక చేయూత



నవతెలంగాణ-దుగ్గొండి

మండలంలోని మైసంపల్లికి చెందిన జట్టి ఇందిరా భర్త స్వామి అనారోగ్యంతో మరణించగా 1989 పదోతరగతి జడ్పీహెచ్ఎస్ నీరు కుళ్ల బ్యాచ్ కి చెందిన మిత్రులు బుధవారం ఆమెను పరామర్శించారు. మనోధైర్యాన్ని కల్పించి తోటి మిత్రురాలికి అందరు కలిసి రూ. 20వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ మంగ రాజన్న, మాచర్ల దేవేందర్ గౌడ్, జాలారాపు రామస్వామి, పెరుమాండ్ల వెంకట్, దామోదర్‌రెడ్డి,ఎన్.రాజశేఖర్,టి.రమేష్, ఏ.రమేష్, ఆర్.రాజేందర్ దా మోదర్ రెడ్డి, జి అశోక్, వి.సదానందం, కే.మహేందర్, ఎస్ దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల బంద్ విజయవంతం



నవతెలంగాణ-మట్టెవాడ

విద్యారంగ సమస్యల పరిష్కరించాలని కోరుతూవామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన పాఠశాలలు, కళాశాలల బంద్ బుధవారం సంపూర్ణంగా విజయవంతమైంది. నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలను సందర్శించి విద్యార్థి సంఘాల నేతలు పర్యవేక్షించారు.పాపయ్య పెట్ చమన్, మట్టెవాడ జంక్షన్ వద్ద భారీ ధర్నా ఈ సందర్భంగా ఏఐఎస్‌బీ రాష్ట్ర అధ్యక్షులు హకీమ్ నవీద్, ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్.శరత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి యార ప్రశాంత్, పిడిఎస్యు నగర ఉపాధ్యక్షులు అర్జున్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అసమర్థత విధానాల వల్ల విద్యారంగం ప్రభుత్వ విద్యాసంస్థలు సమస్యల వలయంలో నెట్టివేయబడిందని వారు ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో కళాశాలలో ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. మరోవైపు రాష్ట్రంలో కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను అంగడి సర్కు మాదిరిగా మార్చేసి లక్షల రూపాయల ఫీజులను దోచుకుంటున్న ఫీజుల నియంత్రణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని వారు ఆరోపించారు కార్పొరేట్ విద్యాసంస్థలు చేస్తున్న ఫీజుల దోపిడీకి అరికట్టడంకై ఫీజుల నియంత్రణ చట్టాన్ని తేవాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రంలో మనఊరు-మన బడి పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలకు వర్తింప చేస్తూ నిధులను సక్రమంగా ఖర్చు చేయాలని వారు రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్బి ఉమ్మడి జిల్లా కన్వీనర్ రోహిత్, ఫర్కాన్, ఏఐఎఫ్డిఎస్ జిల్లా అధ్యక్షులు, గూడ సాయిరాం , పిట్టల సాయికుమార్ సాయిమోహన్ , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చుక్క ప్రశాంత్ ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈసంపల్లి సాగర్, పిడిఎస్‌యూ నాయకులు శశి, అభి, మొహ్సిన్, అక్షిత, శతి, జ్యోతి, సాయికుమార్ ,సాయిరాం,వంశీ, శివ, రాకేష్, శ్రీకర్ పాల్గొన్నారు.

గుడుంబా తయారుచేస్తున్న మహిళ బైండోవర్

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన మూడు పద్మ భర్త కిషన్ నాటు సారా తయారు చేస్తూ దొరికిన కేసులో గతంలో నల్లబెల్లి తహసిల్దార్ వద్ద బైండోవర్ చేయగా నిబంధనలు ఉల్లంఘటించినందున బుధవారం తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ దూలం మంజుల వద్ద ఎక్సైజ్ సీఐ నగేష్ రెడ్డి రిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎక్సైంజ్ శాఖ ఎస్సై రాజేశ్వరి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ నుండి బీఆర్ఎస్‌లోకి చేరికలు హాస్యాస్పదం

నవతెలంగాణ-చెన్నారావుపేట



టీఆర్ఎస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ కండువాకప్పి సాధారణంగా ఆహ్వానించామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి చెప్పుకోవడం హాస్య స్పదంగా ఉందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ మండల పరిధిలోని జోజిపేట నారాయణ తండా గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కరు కూడా బీఆర్ఎస్‌లో చేరలేదని టీఆర్ఎస్ కార్యకర్తలకు బీఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ ఖాళీ అవుతుంది అని చెప్పడం సిగ్గుచేటు అని కాంగ్రెస్‌ను ఖాళీ చేయడం నీవల్ల కాదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి జీర్ణించుకోలేక వారి పార్టీ కార్యకర్తలకె కండువాలు కప్పి క్షణికానందం పొందుతున్నారని అన్నారు. ఎవరు ఎన్ని అపోహలకు గురి చేసిన కాంగ్రెస్ కార్యకర్తలు తలొగ్గరని అన్నారు. వచ్చేఎన్నికల్లో బీఆర్ఎస్‌కి గుణపాఠం చెప్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఖాయమన్నారు. కార్యకర్తలు ఆ దిశగా కష్టపడి పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్‌కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి మంద యాకయ్యగౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్దేన రమేష్, తప్పేట రమేష్, పలాటి రమేష్, చిట్టె లింగయ్య, జోరు వీరయ్య,ఆరోగ్యం, ఎల్లగౌడ్, హంస భద్రయ్య, చందు, దిలీప్, జెపాల్‌రెడ్డి, వీరేందర్‌నాథ్,లక్క విజేందర్, లచ్చులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా ఆరవ డివిజన్



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఆరవ డివిజన్‌ను అభివృద్ధిలో ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ చెన్నం మధు అన్నారు. బుధవారం 6వ డివిజన్ ఈద్గా ప్రాంతంలో రూ.60 లక్షల రూపాయలతో జరుగుతున్న సీసీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చెన్నం మధు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలుపాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మిర్యాల్ కర్ దేవేందర్, డివిజన్ అధ్యక్షులు మడిపెల్లి సుమన్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి బజ్జూరి అజయ్‌కుమార్, కళారాజేశ్వర్, కిషోర్, రాము, అజాజ్, ఓరం ప్రదీప్, వర్క్ ఇన్‌స్పెక్టర్, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

అభినవ్ భాస్కర్‌కు డాక్టరేట్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా



కామర్స్ విభాగంలో దాస్యం అభినవ్య భాస్కర్ కు కాకతీయ విశ్వవిద్యాలయం డాక్టరేట్ ప్రకటించింది. లి" ప్రమోషన్ ఆఫ్ టూరిజం ఇన్ తెలంగాణ స్టేట్ - ఏ స్టడీ ఆఫ్ సెలెక్టెడ్ టూరిజం ప్లెసెస్'అను అంశంలో ప్రొఫెసర్ సిహెచ్.రాజేశం పర్యవేక్షణలో పరిశోధన చేసిన అభినవ్య భాస్కర్‌కు పీహెచ్‌డీ డిగ్రిని అందిస్తున్నట్లు పరీక్షల విభాగం నియంత్రణ అధికారి మల్లారెడ్డి పత్రిక ప్రకటనలో తెలిపారు. అయితే అభినవ్య భాస్కర్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 60వ డివిజన్ తను పుట్టిన గడ్డ వడ్డేపల్లికి సేవ చేసేందుకు కార్పొరేటర్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు.రాజకీయాల్లో సైతం వారి తండ్రి తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి ప్రదాత మాజీ మంత్రివర్యులు స్వర్గీయ దాస్యం ప్రణయ్ భాస్కర్ ఆశయ సాధనకై అడుగులు వేస్తూనే... ఉన్నత విద్యను అభ్యసిస్తూ అమెరికాలోని విలియం %డ% మేరీ ఇన్ వర్జీనియా అనే ప్రముఖ విద్యా సంస్థ నుండి బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ లో మాస్టర్స్ పట్టాను పొందారు. ఒకవైపు రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న అభినవ్య భాస్కర్ పి.హెచ్.డి పట్టాను పొందాలనే దృఢ సంకల్పంతో పరిశోధనపై మక్కువ పెంచుకుని డాక్టరేట్ ను సాధించారు.ఆయన తన తండ్రి ప్రణయ్ భాస్కర్ పేరిట ఫౌండేషన్ స్థాపించి ఇప్పటికే పలు రంగాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించి పలువురిమన్నలను పొందారు. కార్పొరేటర్ విజయం సాధించి డివిజన్‌ను విజయపథంలో నడిపిస్తున్న యువనేత ఉన్నత విద్యలో సైతం ఉన్నత శిఖరాన్ని అధిరోహించడం పట్ల రాజకీయ ప్రముఖులు, ఆచార్యులు, అధికారులు, తోటి పరిశోధక విద్యార్థులు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘ బలోపేతానికి దోహదం



శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం బలోపేతానికి ప్రభుత్వం చిత్త శుద్ధితో కృషి చేస్తుందని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ అన్నారు. హనుమకొండ అలంకార్ జంక్షన్లోని ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన మత్స్యకారుల పారిశ్రామిక సహకార సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా సమావేశానికి హాజరై మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కొన్నేళ్లుగా ప్రయత్నిస్తున్నామని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మత్స్యకారులకు చాపల పంపిణీ కార్యక్రమంతోపాటు అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్, బుస మల్లేశం, మత్స్యకార సహకార సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

వేతనాలు పెంచాలని డిమాండ్, మూడురోజుల టోకెన్ సమ్మె సక్సెస్

హనుమకొండ, వరంగల్ జిల్లాల సీఐటీయూ జిల్లా కార్యదర్శులు రాగుల రమేష్, ముక్కెర రామస్వామి






నవతెలంగాణ-సుబేదారి / వరంగల్

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన రెండువేల రూపాయల వేతనాన్ని ఏరియర్స్ తో సహా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మధ్యాహ్న భోజన పథకం కార్మికుల యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జూలై10,11, 12 తేదీల్లో టోకెన్ సమ్మె హనుమకొండ, వరంగల్ జిల్లాల్లో జయప్రదంగా ముగిసింది. ఈ సందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టరేట్‌ల ఎదుట బుధవారం మధ్యాహ్న భోజన కార్మికులు రెండు గంటలపాటు ధర్నా చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలి, సీఐటీయూ జిందాబాద్, పెండింగ్ బకాయిల్ని వెంటనే ఇవ్వాలి, గుర్తింపుకార్డులు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లాల కార్యదర్శులు రాగుల రమేష్, ముక్కెర రామస్వామిలు మాట్లాడుతూ గత 20ఏళ్లుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని వండి పెడుతున్న కార్మికులపట్ల ప్రభుత్వము సవతితల్లి ప్రేమ కనబరు స్తుందని విమర్శించారు. రూ.26వేల కనీస వేతనం ఇవ్వాలని స్వచ్ఛంద సంస్థలకు మధ్యాహ్న భోజన పథకాన్ని లని ఆలోచన విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని కోడిగుడ్లకు అదనపు బడ్జెట్ కేటాయించాలని కోరారు. పాఠశాలల్లో వంటకోసం షెడ్లునిర్మించాలని వంట పాత్రలు ప్రభుత్వమే ఇవ్వా లనిసంవత్సరానికి రెండుజతల కాటన్ చీరలు కార్మి కులకు అందజేయాలని గుర్తింపుకార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

అదనపు గ్యాస్‌ను సబ్సిడీ తోటి ప్రభుత్వము ఇవ్వాలని వంటకు సంబంధించిన సరుకులను ప్రభుత్వము సప్లైచేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏలాంటి షరతులు లేకుండా బ్యాంకు ద్వారా రుణాలుఅందించాలని మధ్యాహ్న భోజన కార్మికులను అక్రమ తొలగింపులు రాజకీయ వేధింపులు ఆపాలని కోరారు. ప్రమాద బీమా ఈఎస్ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని ఈ సందర్భంగా రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. రాబోవుకాలంలో కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మె చేపడతామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనపథకం కార్మికుల యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ నిడికొం డ రజిత, సక్కుబాయి, కవిత, శాంత, సమ్మక్క, స్వప్న , రాధమ్మ, కలమ్మ,రజిత, రాజమ్మ, కరుణ ,రమాదేవి, నిర్మల, ప్రేమలత, పద్మ ,లక్ష్మి, వసుంధర లతోపాటు 14 మండలాల నుండి మధ్యాహ్న భోజన కార్మికులు, వరంగల్ కలెక్టరేట్ ముందు ధర్నా అనంతరం అడిషనల్ కలెక్టర్ శ్రీవాత్సవ గారికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు రజిని,సారిక,అనసూర్య, జన్ను మేరీ, చింత ఎల్లమ్మ, దార సుజాత, అంకంమల్లికాంబ, పోలేపాక లక్ష్మి, భైరవణ సర్వజన, అన్న ఉమా,కుమ్మరి రాజు, సీఐటీయూ నాయకులు మధుకర్, రాఘవరెడ్డి, యాకూపాషా, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే పెద్ది



నవతెలంగాణ-ఖానాపురం


గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు హక్కుపత్రాలు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కృషితో 80ఏళ్ల కల నెరవేరి పోడు భూముల గోడు తీరింది. బుధవారం మండలంలోని మనుబోతుల గడ్డ, బండమీది మామిడితండా, ధర్మరావుపేట, నాజీ తండా, వేపచెట్టు తండా, భద్రతండ, మంగళారపేట గ్రామాల్లో పోడు భూముల హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ఎమ్మెల్యే చేతుల మీదుగా పోడుదారులకు హక్కుపత్రాలను అందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ గత 80 ఏళ్లుగా పాలించిన ప్రభుత్వాలు చేయని పనిని తెలంగాణ ప్రభుత్వం చేసి గిరిజనులకు పోడు భూముల హక్కు పత్రాలను అందించామన్నారు. గిరిజనులకు, గిరిజనే తరులకు పోడు భూమి ఆసరాగా ఉందని, భూమిపై ఆధారపడి ఎంతోమంది జీవనాన్ని కొనసాగిస్తున్నారని వారికి హక్కుపత్రాలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగామన్నారు. పోడు భూములకు రైతుబంధు అందించి, సీఎం కేసీఆర్ చొరవతో 24 గంటల ఉచిత కరెంటు కూడా అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక చిన్న తండాలను గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రతి గ్రామానికి లింకేజీ రోడ్లను, సీసీ రోడ్లను, బీటీ రోడ్లను మంజూరు చేసి గ్రామాలను సుందరంగా తీర్చిదిద్దామని అన్నారు. రైతుల కళ్ళల్లో సంతోషం చూడడానికి రామప్ప నుండి పాకాల కు నీటి తరలించి రైతులకు రెండు పంటలు పండే అవకాశాన్ని కల్పించామన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన గ్రామ పంచాయతీలకు గ్రామపంచాయతీ భవనాలు మంజూరు చేశామని, నిర్మాణ కార్యక్రమం త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ప్రతి ఇంటికి ప్రభుత్వ సంక్షేమ పథకాల అందించామని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి చేయాల్సింది చాలాఉందని, మరియొకసారి ప్రజల ఆశీర్వాదం ఉంటే అభివద్ధి చేసి చూపుతామని ఈ సందర్భంగా వారు ప్రజలను కోరారు.

పోడు భూముల పట్టాల సాధనకై సహకరించిన ప్రతిఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ వేములపల్లి ప్రకాష్‌రావు, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్, ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఎఫ్ఆర్‌ఓ రమేష్, సీఐ సూర్య ప్రకాష్, స్థానిక ఎస్ఐ పిట్టల తిరుపతి ఆర్ఎస్ఎస్ కన్వీనర్ వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండలం అధ్యక్షులు వెంకటనర్సయ్య, ఎంపీవో రవి, సర్పంచ్‌లు బాలకిషన్, రమేష్, పద్మావతి వెంకన్న, సోమయ్య, బాలరాజు మస్తాన్, సొసైటీ డైరెక్టర్లు, వార్డు మెంబర్లు, పోలీస్ సింబ్బంది, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, కార్యదర్శులు, గిరిజనరైతులు తదితరులు లబ్దిదారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అన్యాయం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం : ఏబీఎస్ఎఫ్

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

విద్యారంగ సమస్యల పరిష్కరించాలని ఏబీఎస్ఏఫ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ కు పిలుపునిచ్చారు హన్మకొండ లో ఏబీఎస్ఏఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థలను బంద్ చేయించడం జరిగింది అనంతరం ఏబీఎస్ఏఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలపై నిర్లక్ష్యంగా వ్యవహరించడం జరుగుతుందని తెలంగాణ ఏర్పాటైన నాటి నుంచి కూడా సీఎం కేసీఆర్ విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారంటూ ఆరోపించారు. తెలంగాణ బడ్జెట్ లో విద్యకు నిధులు కేటాయించకుండా విద్యార్థుల పట్ల తెలంగాణ ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందంటూ ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా ప్రైవేట్ విద్యాసంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం కొమ్ముకాస్తుందని అన్నారు ప్రైవేట్ యాజమాన్యాలు ఇష్టరాజ్యాంగ ఫీజుల దోపిడీ చేస్తున్న కానీ విద్యాశాఖ అధికారులు ప్రజాప్రతినిధులు స్పందించకపోవడం విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయకుంటే రాబోయే రోజుల్లో విద్యార్థుల సత్తా ఏంటో తెలియజేస్తాం అని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏబీఎస్ఏఫ్ నాయకులు మచ్చ పవన్, కళ్యాణ్, మధుగౌడ్, కిరణ్ సాయి సురేష్ వెంకటేష్ పాల్గొన్నారు.



సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

డిప్యూటీ డిఎంహెచ్ఓ ప్రకాష్

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, ఉప కేంద్రాన్ని డిప్యూటీ డిఎంహెచ్ఓ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సిబ్బందికి సూచించారు. ఉప కేంద్రంలో నిర్వహించే ఇమిునైజేషన్ కార్యక్రమాన్ని పరిశీలించి సిబ్బందికి తగు సూచనలను చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండేవిధంగా వైద్య సిబ్బంది ఎప్పటికప్పుడు ప్రజలకు అవగా హన కల్పించి అందుబాటులో ఉండాలని సిబ్బందికి ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కేంద్రంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య అధికారి పి బి ఆచార్య, సూపర్వైజర్ హెప్సిబా, ఏఎన్ఎం మాధవి, ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు జెడ్పీ చైర్‌పర్సన్ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట



మండలంలోని పెద్దకోడపాక గ్రామానికి చెందిన మంద సమ్మయ్య, కోగిల రవీందర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించారు. పత్తిపాకలో పెద్దిరెడ్డి చిన్న గురువారెడ్డి ఇటీవల మరణించగా, బాధిత కుటుంబాలను బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ గండ్రజ్యోతి సందర్శించి మతుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. మైలారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త నూనె సుధాకర్ గుండెపోటుతో మరణించగా, జడ్పీ చైర్‌పర్సన్ సందర్శించి భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆమెవెంట ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, సర్పంచులు అబ్బు ప్రకాష్‌రెడ్డి, అరికిళ్ళ ప్రసాద్, చిట్టిరెడ్డిరాజిరెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ దూదిపాల తిరుపతిరెడ్డి, పరకాల ఏఎంసీ వైస్‌చైర్మన్ మారపల్లి నందం, నాయకులు రాజిరెడ్డి, చంద్రారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'ఢిల్లీ'స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగేల తిరుపతి

నవ తెలంగాణ ఎన్జీవోస్ కాలనీ



విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, ప్రవేటు విద్యాసంస్థలలో ఫీజులను నియంత్రించాలని బుధవారం వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో ఇచ్చిన బంద్ లో భాగంగా ఖమ్మం జిల్లాలో బంద్ నిర్వహించాలని వెళ్లిన విద్యార్థి ,యువజన సంఘాల నాయకులపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యజమాన్యం గుండాలతో దాడి చేయించడానికి తీవ్రంగా ఖండించాలని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతికోరారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థుల తల్లిదండ్రులను దోచుకుంటూ, విద్యను వ్యాపారం చేస్తూ, పేద విద్యార్థులకు విద్యను అందుబాటులో లేకుండా చేస్తూ, విద్యా పేరుతో వ్యాపారం నిర్వహిస్తూ, ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్ యాజమాన్యంపై, ప్రభుత్వం చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, దాని గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హనుమకొండ జిల్లాలో ఢిల్లీ పబ్లిక్ స్కూల్ వ్యవహారం అలానే ఉందని, ప్రభుత్వ అధికారులు ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పై కనీసం తనిఖీలు నిర్వహించకపోవడం వాళ్ల మీద చర్యలు చేపట్టకపోవడం వల్లే రెచ్చిపోతున్నారని ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులను నియంత్రించాలని డిమాండ్ చేశారు.

పెద్ద చెరువు నీటి విడుదల

నవతెలంగాణ-ఆత్మకూర్



రైతుల అభ్యున్నతేలక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఆత్మకూరు వైస్ఎంపీపీ రేవూరి సుధాకర్‌రెడ్డి, వంగాల భగవాన్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పెద్ద చెరువు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ దిగువన ఉన్న 800 ఎకరాల పొలాలు సాగులోకి వస్తాయని తెలిపారు. నీరు పొలాలకు ఉపయోగ పడుతూ రయకుంట లోకి వెళతాయని అన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కషితో గ్రామాలు అభివద్ధి చెందాయని అన్నారు. ఉప సర్పంచ్ వంగాల స్వాతి భగవాన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ అంకుస్, గ్రామ పార్టీ కార్యదర్శి వార్డ్ సభ్యుడు రేవూరి ప్రవీణ్ రెడ్డి, నాయకులు పొగాకుల సంతోష్. ఉన్నారు.

వైద్య సిబ్బందితో అవగాహన సదస్సు

నవతెలంగాణ-మట్టెవాడ



బోదకాలు (ఫైలేరియా) రాకుండా నివారించేందుకు, వ్యాధి వ్యాప్తిని అరిక ట్టేందుకు డిఇసి అల్బెండజోల్ మాత్రల పంపిణీ (మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్) కా ర్యక్రమంపై బుధవారం హనుమకొండ జిల్లాలోని ఐనవోలు, కొండపర్తి, కడిపికొండ సీహెచ్‌సిల బోడగుట్ట యూపిహెచ్‌సి వైద్యాధికారులకు, సూపర్ వైసర్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం హనుమకొండ జిల్లా డిఎంహెచ్ఓ కాన్ఫరెన్స్ హాల్‌లోనిర్వహించటం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి అడిష్ నల్ డిఎంహెచ్‌కు డాక్టర్ టి.మదన్‌మోహన్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ ఈ శిక్షణ అనంత రం తిరిగి వైద్యాధికారులు తమ తమ పిహెచ్‌సిలలో సిబ్బందికి శిక్షణనిర్వహించి ఆగస్టు 10 నుండి సామూహిక మాత్రల పంపిణి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించాలన్నారు. ప్రజల్లో కార్యక్రమం పట్ల అవగాహన కలిగించాలన్నారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ. డిఎంహెచ్ఓ. డాక్టర్ యాకూబ్‌పాషా, మాస్ మీడియా అధికారి అశోక్ రెడ్డి, ప్రసన్నకుమార్, సబ్ యూనిట్ అధికారులు లింగమూర్తి, పరంజ్యోతి, జ్యోతి, శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ

ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రైతు బీమా2023-24 సంవత్సరంనాకు అర్హులైన రైతులు గడువు05-08-2023 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఏవో నాగరాజు ఒక ప్రకటన తెలిపారు.పనికి సంబంధించినవి పట్టాదారు పాస్ పుస్తకం కలిగి ఉండి.18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలు కలిగిన రైతుల దరఖాస్తు చేసుకోవాలి.ఆధార్ కార్డు వయసు ప్రమాణికం. గతంలో పథకంలో నమోదైన రైతులు తిరిగి దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదన్నారు.ప్రస్తుతం వయసు 18 ఏళ్ల నుండి 59 ఏళ్లు అనగా 1994 ఆగస్టు 14 నుండి 2005 ఆగస్టు 14 మధ్యకాలంలో జన్మించిన వ్యక్తులు ప్రస్తుతం సంవత్సరంలో కాలంలో 2023-24 రైతు బీమాకు అర్హులు.

సెక్స్‌వర్కర్లు, ట్రాన్స్‌జెండర్ లకు డ్రై రేషన్ ఇవ్వాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలను అనుసరించి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,వరంగల్ కార్యదర్శి జె. ఉపేందర్‌రావు వరంగల్ జిల్లాలోని వివిధ స్వచ్ఛంద సేవా సం స్థల నిర్వాహకులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయమూర్తి మాట్లాడుతూ అర్హత గల ప్రతి ఒక్క సెక్స్ వర్కర్లకు, ట్రాన్స్ జెండర్ లకు డ్రై-రేషన్ ఇప్పించాలని తెలిపారు. డ్రై-రేషన్ ఇప్పించడంలో స్వచ్ఛంద సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి దష్టికి తీసుకురాగా, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్వప్న మాధురి డి.పి.యం., రుద్రమదేవి మహిళా మండలి, మారి వరంగల్, మారి భూపాలపల్లి, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సేవా సంస్థల నుండి సభ్యులు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నిలయంగా 100 ఫీట్ల రోడ్డు

నవతెలంగాణ-కాశిబుగ్గ

బాలాజీ నగర్ జంక్షన్ నుండి లేబర్ కాలనీ వరకు ఉన్న100 ఫీట్ల రోడ్డు ప్రమాదాలకు నిలయంగా మారిందని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొత్తకొండ రాజు అన్నారు. బుధవారం కొత్తకొండ రాజు ఆధ్వర్యం లో బిజెపి ప్రతినిధి బందం 100 ఫీట్ల రోడ్డును సందర్శించారు. ఈ సంద ర్భంగా కొత్తకొండ రాజు మాట్లాడుతూ రోడ్డుపై ట్రాక్టర్లు జెసిబిలు హెవీపైపులు ఉంచడం వల్ల అనేక ప్రమాదాలు జరుగుతున్నా యని, ఇటీవల ఎన్టీఆర్ నగర్ కాలనీకి చెందిన నాగరాజు అనే యువకుడు ఆగిఉన్న ట్రాక్టర్ను ఢీకొని మరణించాడన్నారు. అదేవిధంగా బాలాజీ నగర్ నుండి లేబర్ కాలనీ వరకు సిసి రోడ్డు వేసిన అధికారులు సైడ్ డ్రైనేజ్ కట్టకపోవడం వల్ల ప్రజల ఇండ్లలోకి మురుగునీరు చేరి అనేక ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. రోడ్డు మధ్యలో డివైడర్ ఏర్పాటు చేయాలని కోరారు. అదేవిధంగా 100 ఫీట్ల రోడ్డుకు ఇరువైపులా చెత్తకుప్పలు ఉండడంవల్ల బాటసారులకు వాహనాదారులకు దుర్వాసన వస్తుందని తెలిపారు ఇప్పటికైనా ఎమ్మెల్యే ఆరూరి రమేష్, అధికారులు, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య దృష్టిసారించి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు ఆడెపు అనిల్, ఫోరండ్ల బిక్షపతి, చందు పటేల్, కూచన భిక్షపతి, పస్తం సమ్మయ్య సిరిగిరి జంపయ్య, దేవేందర్, కుమార్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
జనగామ, మహబూబాబాద్
గురువారం 13 జూలై 2023

మనోజ్ రెడ్డి జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డా.తాటికొండ రాజయ్య ముఖ్య అనుచరుడు, నియోజక వర్గ కోఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఉత్సాహంగా చిల్పూరు మండలకేంద్రంలో జరిగాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే రాజయ్య సమక్షంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో నియోజక వర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేసేందుకు మరింత కష్ట పడాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితా బాలరాజు, మండల ఇంచార్జీ పోలేపల్లి రంజిత్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బొమ్మిశెట్టి బాలరాజు, రంగు రమేష్, దిశా కమిటి సభ్యులు మాలోత్ రమేష్‌నాయక్, ఎంపిటీసీ కంకటి రవీందర్, దయాకర్, భూక్య యాదగిరి, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు, తదితరులు పాల్గొన్నారు.

హరితహారం విజయవంతం చేయాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

హరితహారం విజయవంతం చేయాలని మేజర్ గ్రామ పంచాయితీ సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం 9వ విడుతలో భాగంగా బుధవారం మేజర్ గ్రామ పంచాయితీ పరిధిలో ఇందిరా నగర్ కాలనీలో సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్ స్థానికులతో కలిసి వార్డులో రోడ్డుకు ఇరువైపులా స్థానికులతో కలిసి మొక్కలు నాటి, ప్రతీ ఇంటికీ 6మొక్కల చొప్పున పంపిణీ చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ పచ్చదనంతో విరజిల్లాలని ప్రతీఏటా మొక్కల్ని పెంచే కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రతీఒక్కరూ బాధ్యతగా పర్యావరణ పరిరక్షణలో సహకరించి మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సత్యం, వార్డు సభ్యులు గాండ్ల శోభన్ బాబు, రజాక్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం



నవతెలంగాణ-పెద్దవంగర

బీఆర్ఎస్‌తోనే సబ్బండ వర్గాల సంక్షేమం సాధ్యమని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సాయిగార్డెన్‌లో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ బీఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని దిశానిర్దేశం చేశారు. సీఎం కేసీఆర్ నేతత్వంలో రాష్ట్రంలోని ప్రతి గడపకు సంక్షేమ పథకాలను అందుతున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరించాలని కోరారు. వచ్చే ఎన్నికల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ నెల 15 న తొర్రూరులోని గోపాలగిరిలో రూ.175 కోట్లతో నిర్మించనున్న ఆయిల్‌ఫామ్‌కు మంత్రులు నిరంజన్‌రెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావులు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మంత్రుల పర్యాటనకు పార్టీ శ్రేణులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ ఈదురు రాజేశ్వరి, పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రాంచంద్రయ్య శర్మ, ఎఫ్ఎసీఎస్ మాజీ వైస్ చైర్మన్ ముత్తినేని శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ సంజయ్, మండల నాయకులు శ్రీరామ్ సుధీర్, ఎంపీటీసీ సభ్యులు ఏదునూరి శ్రీనివాస్, బానోత్ రవీందర్, పీఏసీఎస్ డైరెక్టర్ అనపురం రవి, మండల యూత్ అధ్యక్షుడు కాసాని హరీష్, మండల సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్రసాని రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కుట్టుశిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు

నవతెలంగాణ-పెద్దవంగర

మహిళలు ఉచిత కుట్టు శిక్షణ శిబిరాన్ని సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా వృద్ధి చెందాలని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషాదయాకర్ రావు, ఎంపీపీ ఈదురు రాజేశ్వరి ఐలయ్య, జెడ్పీటీసీ శ్రీరామ్ జ్యోతిర్మయి సుధీర్‌లు అన్నారు. బుధవారం మండల పరిధిలోని పోచంపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు మిషన్ శిక్షణ శిబిరాన్ని మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్యశర్మ, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తుందన్నారు. గ్రామాల్లోని మహిళలు కుట్టు శిక్షణలో నైపుణ్యాన్ని సాధించి, స్థిరపడాలని ఆకాంక్షించారు. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. భారీగా నిధులు విడుదల చేస్తూ, గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నాడని వ్యాఖ్యానించారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ బొమ్మరబోయిన కల్పనరాజు, సర్పంచ్‌లు యాదలక్ష్మి, మనోహర్, ధరావత్ రాజేందర్‌నాయక్, ఎంపీటీసీ సభ్యులు బానోత్ విజయసోమన్న, ఏదునూరి శ్రీనివాస్, ఉపసర్పంచ్ శేఖర్, ఏపీఎం నరేంద్ర కుమార్, సీఏలు సుజాత, పద్మ, సుధాకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం

పెద్దవంగర: పార్టీ కార్యకర్తల కుటుంబాలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఉషాదయాకర్ రావు అన్నారు. చిన్నవంగర కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు పాకనాటి వెంకట్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మతి చెందారు. బుధవారం విషయం తెలుసుకున్న ఉషాదయాకర్‌రావు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఆమె వెంట మండల రైతు కోఆర్డినేటర్ పాకనాటి సోమారెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు జలగం శేఖర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండపల్లి విజయపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

చిన్నగూడూరు సర్వసభ్య సమావేశం వెలవెల



నవతెలంగాణ-చిన్నగూడూరు

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం సర్వసభ్య సమావేశం ఎంపీడీవో అధ్యక్షతన ఏర్పాటు చేయగా ఎంపీపీ వల్లూరి పద్మ వెంకటొరెడ్డి హాజరై మాట్లాడారు. సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కాకపోవడంతో ఖాళీగా ఉన్న కుర్చీలను చూసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాసమస్యల పరిష్కారానికి మూడు నెలలకు ఒకసారి జరిగే సర్వసభ్య సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరు కాకపోవడం దేనికి నిదర్శనమన్నారు. ప్రజలకు మనమీద ఉన్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా చిత్తశుద్ధితో పని చేయాలన్నారు. సమావేశం మొదలైన అనంతరం ఆయా అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఈకార్యక్రమంలో వైస్ ఎంపీపీ వీరయ్య, మండల కోఆప్షన్ సభ్యులు మోసిన్ బేకింగ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మండల మీడియా ఇన్‌చార్జిగా ఎడ్ల మహేష్

నవతెలంగాణ-నెల్లికుదురు



బీఆర్ఎస్ పార్టీ మండల మీడియా ఇన్‌ఛార్జ్‌గా శ్రీరామగిరి గ్రామానికి చెందిన ఎడ్ల మహేష్‌ను శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు నియమించినట్లు బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం ఆయనకు నియామకపత్రాన్ని అందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్ల మహేష్ అభివృద్ధికి కృషి చేస్తున్న క్రమంలో ఆయనకు గతంలో సోషల్ మీడియా ఇన్చార్జిగా బాధ్యతలు అప్పజెప్పారు. ఇప్పుడు నూతనంగా మండల మీడియా ఇన్‌ఛార్జ్‌గా మహబూబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదేశాల మేరకు బాధ్యతలను అప్పజెప్తున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా నూతన మీడియా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినప్పుడల్లా మిత్రులకు సమాచారం తెలియజేస్తానని, గ్రామాల్లో ప్రజలను చైతన్య పరిచేందుకు నావంతు కృషి చేస్తానన్నారు. అనంతరం జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

సంకల్ప రథయాత్రను విజయవంతం చేద్దాం

నవతెలంగాణ-కొత్తగూడ

టీఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర శాఖ పిలుపులో భాగంగా ఈనెల 16 నుండి 31 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగే పాత పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రను విజయవంతం చేయాలని టీఎస్ సిపిఎస్ఈయు బాధ్యులు నీలం రమేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం వద్ద పెన్షన్ సాధన సంకల్ప పాదయాత్ర గోడపత్రికలను గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి.వెంకట్రామ్ చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం టీఎస్ సిపిఎస్ఈయు మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు చాట్ల పొట్టయ్య, పోనుక విజయ్ కుమార్, కల్తీ ఎల్లయ్య, లక్కాకుల రమేష్, బొమ్మెర రమేష్, జాడి ప్రభాకర్, సూర్యనారాయణ, శ్రీలత, ఉమారాణి, సంధ్యారాణి, రవి, వీరులాల్, కష్ణమూర్తి, హరినాథ్, సుభాష్, విజేందర్ తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి రైతులకు భేషరతుగా క్షమాపణ చెప్పాలి





ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

రాష్ట్ర రైతాంగాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలని మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. రేవంత్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం చిల్పూర్ మండల కేంద్రంలో ఎంపీపీ బొమ్మిశెట్టి సరితాబాలరాజు, స్టేషన్‌ఘన్‌పూర్‌లో మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇప్పుడిప్పుడే రాష్ట్రంలో కాంగ్రెస్ బాగుపడుతుందనుకునే లోపే ఇటీవలి వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ పేరుతో రైతులకు వరాలిస్తే ఆదిలోనే హంసపాదు అన్నట్టుగా ఉచితాలు బంధు చేయాలని, రైతులకు 3గంటలు కరెంట్ సరిపోతుందని చెప్పడం సిగ్గుచేటన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు ఉచిత 24గంటల విద్యుత్, సాగునీరు, రైతు బంధు, భీమా, నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందిస్తే, రైతు ద్రోహి రేవంత్ ఈతీరుగా మాట్లాడటం సరైంది కాదన్నారు. ఐకాసలో 193దేశాలుంటే, భారత దేశంలో ఏరాష్ట్రంలో, ఎక్కడాలేని విధంగా రైతు సంక్షేమ పథకాలను అందిస్తూ, రూ.13వేల కోట్లు వెచ్చించి ఉచిత విద్యుత్, 72వేల కోట్లు70 లక్షల మంది రైతులకు రైతుబంధు, భీమా ద్వారా రూ.5లక్షలు అందిస్తున్న ఘనత కేసీఆర్‌దే అన్నారు. దేశమంతా తెలంగాణ మోడల్ కావాలని ఆబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో రైతు రాజ్య స్థాపన దేశమంతటా జరగాలని పిలుపునిస్తే, దేశమంతా తెలంగాణ వైపు చూస్తున్నదన్నారు. గతంలో బిజేపి రైతులకు వ్యతిరేకంగా నల్ల చట్టాలు తెచ్చి, వెనక్కి తీసుకోని రైతులకు మోడీ క్షమాపణ చెప్పారన్నారు. మోటార్లకు మీటర్లు పెడితే అదనంగా ఏడాదికి 5వేల కోట్ల చొప్పున 5 ఏండ్లకు రూ.25 వేలకోట్ల ఆదాయం వస్తుందని తెలిపినా, గొంతులో ప్రాణం ఉన్నంత వరకూ మోటర్లకు మీటర్లు పెట్టనని తేల్చి చెప్పి రైతు పక్షపాతిగా సీఎం కేసీఆర్ ముందుకు సాగుతున్నారన్నారు. తక్షణమే రేవంత్‌రెడ్డి రైతులకు క్షమాపణ చెప్పేంతవరకూ నిరసనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జెడ్పీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, ఆకుల కుమార్, ఎంపిపి కందుల రేఖ గట్టయ్య, నియోజక వర్గ కో ఆర్డినేటర్ కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, దిశా కమిటి సభ్యులు మాలోత్ రమేష్‌నాయక్, రంగు రమేష్, ఎంపిటీసీ కంకటి రవీందర్, దయాకర్, భూక్య యాదగిరి, సర్పంచ్ సురేష్ కుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ చల్లా చందర్ రెడ్డి, డైరెక్టర్లు రాజన్ బాబు, మల్లేష్, మూల నాగరాజు, మోతే శ్రీను, హరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేఖి కాంగ్రెస్

లింగాలఘనపురం:

తెలంగాణ సీఎం కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రంలోని రైతులకు ఉచితంగా 24 గంటల నాణ్యమైన కరెంట్ ఇస్తుంటే 3 గంటలు ఉచిత విద్యుత్ చాలు అంటూ అమెరికాలో ఎన్ఆర్ఐ మీట్ అండ్ గ్రీట్ లో టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వివాదాస్పద రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అన్నదాతలకు అండగా , రైతన్నలకు సంఘీభావం తెలుపుటకు రైతువేదికల వద్ద ధర్నా కార్యక్రమాలు చేస్తూ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చినందున కేటీఆర్ పిలుపు మేరకు బుధవారం స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలలో రేవంత్‌రెడ్డి వివాదాస్పద రైతు వ్యతిరేక వ్యాఖ్యలపై నిరసనగా అన్ని మండల కేంద్రాలలోని రైతువేదికల వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతన్నలకు సంఘీభావం తెలుపుటకు ధర్నా చేపడుతూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అందులో భాగంగానే లింఘాలఘనపురం మండలం, బండ్లగూడెం రైతువేదిక వద్ద మండల రైతుబంధుసమితి కన్వీనర్, మండల పార్టీ అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా కార్యక్రమం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం కార్యక్రమంలో తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రివర్యులు ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రైతులతో కలిసి రైతువేదిక వద్ద నిరసన తెలిపి ధర్నా కార్యక్రమాన్ని చేపట్టి అనంతరం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ధర్నా కార్యక్రమాన్నీ ఉద్యేశించి ఎమ్మెల్యే మాట్లాడారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, భాగ్యలక్ష్మి, ఎంపిటిసి మంగమ్మ, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ పేదల పాలిట సంజీవని

ఎంపీ మాలోతు కవిత

నవతెలంగాణ-మహబూబాబాద్

సీఎం సహాయ నిధి పథకం పేదల పాలిట సంజీవనిగా ఉందని అనారోగ్యం బారిన పడి అప్పులపాలై ఆస్రత్రిలో చికిత్స పొందిన వారికి సహాయంగా నిలుస్తుందని ఎంపీ మాలోతు కవిత అన్నారు బుధవారం మహబూబాబాద్ ఎంపీ క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు ఈసందర్భంగా కవిత మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు ప్రాణప్రధాయనిగా నిలిచిందన్నారు గతంలో అంతు పట్టని రోగాల బారిన పడి అప్పులపాలై ఆర్థికంగా చితికిపోయిన కుటుంబాలు ఇల్లు, వాకిలి అమ్ముకున్నారని ఇప్పుడా ఆపరిస్థితి లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల పక్షపాతిగా అన్ని వర్గాల ప్రజల అండగ ఉంటున్నారన్నారు. మొత్తం 89 మంది లబ్ధిదారులకు 28,81,500 విలువగల చెక్కులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీ కో ఆప్షన్ మహబూబ్ పాషా పీఎసీఎస్ చైర్మన్ సంపేట



రామునాయక్, మహబూబాబాద్ ఎంపీపీ సురేందర్, మౌనిక కురవి చైర్మన్ రామునాయక్, కురవి మాజీ ఎంపీపీ వెంకన్న బోడ లక్ష్మణ్‌నాయక్ బూర్ల ప్రభాకర్ గౌడ్, నల్లని ప్రవీణ్‌రావు పొన్నాల యుగేందర్, అసిఫ్ అలీ, భూక్య ప్రవీణ్ నాయక్ మనాది రాజేష్, గుగ్రాల సురేష్‌లు పాల్గొన్నారు.

ప్రజాప్రతినిధులు, అధికారులు అభివృద్ధికి దోహదపడాలి

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

నవతెలంగాణ-గూడూరు

మండల అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అధికారులు దోహదపడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు బుధవారం గూడూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బానోత్ సుజాత మోతీలాల్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పలు శాఖలపై సమీక్ష నివేదికలను నిర్వహించారు. విద్యా వైద్యం, విద్యుత్, అటవీ శాఖ , వ్యవసాయం, పశుసంవర్ధక శాఖ లపై సమీక్షించారు. మొత్తం 26 శాఖలకు గాను ఆరుశాఖలు మాత్రమే సమీక్షించడం జరిగింది. పలుశాఖల సమీక్షలో గుండెంగ ఎంపీటీసీ బోడ కిషన్, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్‌లు అధికారులను ప్రశ్నించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వడంలో అపరాజపల్లి, లైన్‌తండ గ్రామాలలో గిరిజన రైతులకు అన్యాయం జరిగిందని, వారికి న్యాయం చేయాలని గూడూరు సర్పంచ్ రమేష్ అన్నారు. అనంతరం మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు కలిసి మరింత అభివృద్ధి చేయాలన్నారు సీజనల్ వ్యాధుల పట్ల వైద్యశాఖ అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యుత్ శాఖ వారు వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన పెంపొందించాలన్నారు. పోడు భూముల విషయంలో అర్హులైన రైతులందరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



రైతులందరూ ఆందోళనకు గురి కావద్దన్నారు ఈ సీజన్‌లో వ్యవసాయం రైతులకు ఎప్పటికప్పుడు పలు సూచనలు అందజేయాలని వ్యవసాయ అధికారులకు సూచనలు ఇచ్చారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందన్నారు. మండలంలోని అధికారులు అందుబాటులో ఉండి ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు ఈసమావేశంలో తహసీల్దార్ ఎమ్. అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, జెడ్పి కోఆప్షన్ నెంబర్ ఎండ.ఖాసిం, వైస్ ఎంపీపీ ఆర్య వీరన్న, మండల సర్పంచ్‌లఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణరావు, గూడూరు సర్పంచ్ నునావత్ రమేష్, ఎంపీటీసీ కత్తి స్వామి, తీగలవేణి ఎంపిటిసి వేం వాసుదేవరెడ్డిలు వివిధ గ్రామాల ఎంపీటీసీలు సర్పంచులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

టూరిజం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామకలెక్టరేట్



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జిల్లాలోని టూరిజం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలని జిల్లా అధికారులను కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని మినీసమావేశ మం దిరంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి వల్మిడి, బొమ్మెర, పాలకుర్తి టూరిజం ప్రాజెక్టు సుందరీకరణపనులపై సం బంధిత అధికారులతో సమీ క్షించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వల్మిడి రామాలయంలో జరు గుతున్న పనులను తాను స్వయంగా తనిఖీ చేశానని, వల్మిడి కొండపై ఉన్న అండాల్ అమ్మవారు, ఆంజనేయస్వామి, శివాలయంలో పనులు కళ్యాణ మం డపం, అంతర్గత రోడ్లు, సోలార్ లైట్‌లు, మెట్ల మార్గం, గ్రీనరీ, తాగు నీరు, వా టర్‌ట్యాంక్, కోనేరు, అతిథి గృహం, కార్యాలయ భవనం, సోమేశ్వరాలయం, ఆర్చీ, కళ్యాణ మండప, సుబ్రహ్మణ్యస్వామి టెంపుల్, బొమ్మెర స్తూపం వద్ద సుం దరీకరణ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్ డిఎ పిడి రాంరెడ్డి, జిల్లా టూరిజం అధికారి గోపాల్‌రావు, ఆర్అండ్‌బి ఈఈ హుస్సేన్, పంచాయతీరాజ్ ఈఈ చంద్రశేఖర్, డిపిఒ రంగాచారి, ఉద్యాన వనశాఖ అధికారి లత, డిఈ జీవన్, కాంట్రాక్టర్ నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ పామ్ తోటల సాగు లక్ష్యాలు సాధించాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లాలో ఆయిల్ ఫామ్ తోటల సాగుకు వనరులు అనుకూలంగా ఉన్నందున రైతులను ప్రోత్సహించాలని, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. బుధవారం ఐడిఓసి.లోని కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో రైతుబంధు, రైతు బీమా, పంట నమోదు, ఎరువులు, విత్తనాల విక్రయాలు, ఆయి ల్‌ఫామ్ తోటల సాగు విస్తరణకు తీసుకుంటున్న చర్యలపై సంబంధిత వ్యవ సాయ అధికారులతో క్లస్టర్‌ల వారీగా కలెక్టర్ సమీ క్షించారు. ఈసందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ... జిల్లాలో ఆయిల్‌ఫామ్ తోటల సాగుకు వనరులు అను కూలంగా ఉన్నందున ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. జిల్లాలో నిర్దేశించుకున్న 7వేల ఎకరాల లక్ష్యాలకు గాను 5వేల ఎకరాలలో ఆయిల్ ఫామ్ పంట సాగు 80 శాతం సాధించేందుకు నిరంతరంగా కృషి చేయాలని అం దుకు ప్రణాళికబద్ధంగా కృషిచేయాలన్నారు. ఈసమావేశంలో జిల్లా వ్యవ సాయశాఖ అధికారి చత్రునాయక్, ఉద్యానశాఖ అధికారి సూర్య నారాయణ, సహా యసంచాలకులు లక్ష్మీనారాయణ, శోభన్ బాబు, వ్యవసాయ శాఖ ఏఓ.నరేందర్ ఉద్యానశాఖ అధికారులు, వ్యవసాయ అధికారులు, వ్యవసాయవిస్తరణ అధి కారులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమ అమర కళాకారుల సేవలు చిరస్మరణీయం



నవతెలంగాణ-జనగామ

తొలి మలి విడత తెలంగాణ ఉద్యమంలో అమర కళాకారుల పాట మాట నేటికి చిరస్మరణీయమని పలువురు ప్రముఖ కళాకారులు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల వేదిక ఆధ్వర్యంలో జనగామలో బుధవారం జరిగిన తెలంగాణ ఉద్యమ అమర కళాకారులకు పాటల నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా నెహ్రూ పార్క్ నుండి జూబ్లీ ఫంక్షన్ హాల్ వరకు జరిగిన కళాకారుల ర్యాలీని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి చౌదరి డప్పు, డోలు కొట్టి ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కలం, గళంతో ఉద్యమ సెగ రగిలించిన కళాకారులకు ఆత్మ గౌరవం ఎంతో ముఖ్యమన్నారు. ప్రభుత్వం కళాకారులను గుర్తించి తగిన స్థానాన్ని కల్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో బమ్మెర పోతన సాహిత్య వేదిక వ్యవస్థాపకులు కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల వేదిక అధ్యక్షులు ఎస్‌కె.రాజు, ప్రధాన కార్యదర్శి గట్టగల్ల సంజీవ, ప్రముఖ కళాకారులు ఎపూరి సొమన్న, మురళి, మధు, గర్జన, స్వర్ణ, దరువు అంజన్న, మోహన్ బైరాగి, సాయన్న, అంబేద్కర్ ఫొటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా.జేరిపోతుల పరశురామ్, కళాకారుల వేదిక నాయకులు జి.కృష్ణ, అయిలా సోమనర్సింహచారి, పెట్లోజు సోమేశ్వరాచారి, చిలుమోజు సాయికిరణ్, సురేష్ మహాజన్ తదితరులు పాల్గొన్నారు.

అక్రమం కాదు.. అది నా భూమే..!

బీఆర్ఎస్ జిల్లా నాయకులు టేకుల యాదగిరిరెడ్డి



నవతెలంగాణ-నర్సింహులపేట

మాకు వారసత్వంగా వస్తున్న భూమిని కొందరు గిట్టని వారు చేస్తున్న పని అని జిల్లా బీఆర్ఎస్ నాయకులు టేకుల యాదగిరిరెడ్డి ఆరోపించారు. బుధవారం శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. 32,33 సర్వే నెంబర్లలో 6.30 గుంటల భూమి కలదని, అందులో నుంచి 2.0 ఎకరాలు కస్తూరిబా ఆశ్రమ పాఠశాలకు విరాళంగా ఇచ్చినట్లు, 4.30 గుంటల భూమి ఉన్నదని ఆయన తెలిపారు. ఇందులో కెళ్ళి 15 గుంటల భూమి గ్యాస్ గోదాముకు, ఐదు గుంటల భూమి నరసింహ రావుకి, మాల్ సతీమణి ఎంపీపీ అయ్యాక 2.20 ఎకరాల భూమిని అంజిరెడ్డి, మరో వ్యక్తికి, రెండున్నర గంటల భూమిని, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అమ్మినట్లు ఆయన తెలిపారు. నాకు వాస్తవంగా 1.30 గుంటల భూమి ఉండాలని ఆయన తెలిపారు. 1987- 88 నుండి ప్రస్తుతం ధరణి వరకు నేనే ఉన్నానని ఆయన తెలిపారు. ఎట్లా బదనం చేయాలని కొందరు దుష్టశక్తులు కంకణం కట్టుకొని చేస్తున్న పని అని తెలిపారు. ప్రస్తుతం రైతుబంధు కూడా వస్తుందని ఆయన తెలిపారు. ఇట్టి భూమిపై రెవెన్యూ కార్యాలయంలో సర్వేయర్ హద్దులు నిర్ణయించక, హద్దురాళ్లను తీశేశారని, ఇట్టి విషయంపై స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు. హద్దురాళ్ళు మించి ఉన్నాయని, పాతిన రాళ్లను ఫుల్ సింగ్ అనే వ్యక్తి తీసేసినట్లు ఆయన తెలిపారు. ఇట్టి విషయంపై సీఐ సత్యనారాయణ విచారణ చేశారని, ఆక్రమంలో పొంతనలేని విస్తీర్ణాలు చెబుతూ వచ్చారని, సీఐ చూసి వెళ్ళినాక మరుసటిరోజే హద్దురాళ్లను చెడగొట్టినట్లు తెలిపారు. భయభ్రాంతులకు గురి చేస్తూ ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దీని వెనుకాల కాంగ్రెస్ నాయకులు ఉండి నడిపిస్తున్నారని, వారితోటే ఈకథంతా నడుస్తుందని తెలిపారు. ఇతరుల భూమి నాకెందుకు అని, విరాళంగా ఇచ్చిన భూమిని ఇచ్చిన కుటుంబ నేపథ్యం మాదని అని తెలిపారు. ప్రస్తుతం ధరణి పాసుబుక్, సర్వేయర్ ఇచ్చిన రిపోర్ట్, ఈఇబ్బందులను భరించలేక కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ తెచ్చుకున్నానని, ఇదే కాకుండా జడ్జిమెంట్ కాపీ కూడా కోర్టు ద్వారా పొందానని తెలిపారు. వస్త్రం తండా గ్రామ నివాసులకే తెలుసునని, పక్క రైతులు కూడా వారి తండావాసులేనని తెలిపారు. గిరిజనులం ఒకటని, యాదగిరిరెడ్డికి ఎందుకు సపోర్ట్ చేసేదని ఒకానొక సందర్భంలో అన్నట్లు ఆయన తెలిపారు.

రైల్వేట్రాక్‌పై గుర్తు తెలియని మృతదేహం

నవతెలంగాణ-గార్ల



గుండ్రాతిమడుగు-గార్ల రైల్వే స్టేషన్‌ల మధ్య రైల్వే ట్రాక్ పై గుర్తు తెలి యని మృతదేహం లభ్యమైనట్లు డోర్న కల్ రైల్వే జిఆర్‌పి ఎస్సై శ్రీకాంత్ బుధవారం తెలిపారు. ఎస్సై శ్రీకాంత్ తెలిపిన వివరాల ప్రకారం పైన తెలిపిన రెండు స్టేషన్ల ల మధ్య కెయం నెంబర్ 454/10-12 ఏరియాలో రైల్వేట్రాక్ పై గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయిందని తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తి రైలు నుండి జారిపడి మృతి చెందినట్లు భావిస్తున్నట్లు తెలిపారు. మృతుడు వయసు 40-45 సంవత్సరాల మధ్య ఉంటుందని అన్నం ఫౌండేషన్ సహాయం తో మతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించి నట్లు తెలిపారు. మృతుని ఆచూకీ తెలిసిన వారు డోర్నకల్ రైల్వే పోలీసులు 9490332143 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

తూతూమంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు

నవతెలంగాణ-గూడూరు



బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా కొనసాగిందని కనీసం కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ సర్పంచులను మాట్లాడే అవకాశం కూడా ఇవ్వలేదని గూడూరు సర్పంచ్‌లు నునావత్ రమేష్, గూడూరు ఎంపీటీసీ కత్తి స్వామి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఎంపీటీసీల ఫురం కన్వీనర్ తీగలవేణి, ఎంపీటీసీ వేంవాసుదేవరెడ్డిలు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతిసారి మండల సర్వసభ్య సమావేశం పూర్తిస్థాయిలో మండల శాఖల సమీక్ష జరగవలసి ఉంటుంది కాని విరుద్ధంగా నాలుగైదు శాఖల సమీక్ష అనంతరం ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడి వెళ్లడంతో ప్రజల సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. హడావుడి చేసి వెళ్లడం కంటే ప్రజల సమస్యలు పరిష్కరించడం కోసం సమావేశాలు పెడితే బాగుంటుందన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు రెండు నిమిషాలు సమయం కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులకు సమయం ఇవ్వడం లేదని, తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీలో సిబ్బంది గత నాలుగురోజులుగా సమ్మె చేయడంతో గ్రామాలలో చెత్తాచెదారం పేరుకుపోయిందని, సీజనల్ వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలన్నారు. తూతూమంత్రంగా కాకుండా ప్రజల సమస్యల పరిష్కారం కోసం సమావేశాలు నిర్వహించి ప్రజా సంక్షేమం కోసం కృషి చేయాలని వారు సూచించారు.

ఎమ్మెల్యే ఆరూరి ని కలిసిన బేడ బుడగ జంగాలు



నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని చింతనెక్కొండ గ్రామానికి చెందిన బేడ బుడగ జంగాలు బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను హనుమకొండ లోని ఎమ్మెల్యే రమేష్ స్వగృహంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ నేపథ్యం లో బేడ బుడగ జంగాలు తమకు కులకమిటీ హాలు, బోరువేయాలని కోరగా వెంటనే ఎమ్మెల్యే రమేష్ స్పందించి హామీ ఇచ్చారు.అలాగే ప్రభుత్వం విడుదల చేస్తున్న తదితర పథకాలు మాకు అందించాలని వారు ఎమ్మెల్యే ను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ గటిక సుష్మా మహేష్, ఉప సర్పంచ్ దేవేందర్, బేడ బుడగ జంగాల కుల పెద్దలు తూర్పాటి రమేష్, కష్ణ, నాగరాజు, యశ్వంత్, వీరన్నతో పాటు మరో వందమంది కులసంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇండ్ల స్థలాల కోసం కలెక్టర్‌కు జర్నలిస్టుల వినతి

నవతెలంగాణ-దుగ్గొండి

దుగ్గొండి మండలంలో గత కొన్నేళ్లుగా పనిచేస్తున్న జర్నలిస్టులు వారికి ప్రభుత్వం నుండి ఇండ్ల స్థలాలు, ఇండ్లను కేటాయించాలని కోరుతూ బుధవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు దుగ్గొండి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దోర్నాల రమేష్, ప్రధాన కార్యదర్శి రౌతు హరికష్ణ లతోపాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.



వెదజల్లే పద్ధతి వైపే రైతుల మొగ్గు

నవతెలంగాణ-శాయంపేట

రైతులు వరి సాగులో నాటు వేసే పద్ధతి కాకుండా, వెదజల్లే పద్ధతి వైపు మొగ్గుచూపుతున్నారు. వెదజల్లే పద్ధతిలో కూలీల ఖర్చు మిగలడంతో పాటు, 110 రోజుల్లో పంట చేతికి వస్తుండడంతో రైతులందరూ వెదజల్లే పద్ధతి వైపు ఆసక్తి కనబరుస్తున్నారు. మండల పరిధిలోని గ్రామాలలో 50 శాతం మంది రైతులు వరి నాటు పద్ధతి కాకుండా, వెదజల్లే పద్ధతిలోనే సాగు చేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు తెలుపుతున్నారు. వెదజల్లే పద్ధతిలో వరి విత్తనాలను సంచిలో పోసి నాన పెట్టడంతో, ఐదు రోజుల్లో మొలకలు వస్తాయని, వీటిని పొలంలో వెదజల్లుతారని రైతులు తెలుపుతున్నారు. నారుమడి పద్ధతిలో వరి విత్తనాలను నారుమడి పోసి 30 రోజుల్లో పెరిగిన నారును కూలీలతో నాట్లు వేయించడం జరుగుతుందన్నారు. వెదజల్లే పద్ధతిలో నాట్లు వేయడానికి కూలీల ఖర్చు తగ్గుతుందని, 110 రోజులోనే పంట చేతికి వస్తుందని, ఎకరాకు 12 కిలోల విత్తనాల సరిపోతాయని రైతులు తెలుపుతున్నారు. నారుమడి పద్ధతిలో 130 రోజుల్లో పంట చేతికి వస్తుందని, దీనికి 25 నుండి 30 కిలోల వరకు విత్తనాలు పడతాయని తెలిపారు.

యూత్ కమిటీలను బలోపేతం చేయాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లో యూత్ కమిటీల ను బలోపేతం చేయడానికి కషి చేయాలి అని సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు, మండల సీనియర్ యూత్ నాయకులు బూర శ్యామ్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండలంలో సోషల్ మీడియా మరియు యూత్ కమిటీలను బుధవారం మండలంలోనీ నారాయణపురం, రోళ్ళకల్ గ్రామాలలో సోషల్ మీడియా యూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్యఅతిథిగా మండల సమన్వయ కమిటీ సభ్యులు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి ఎర్రబెల్లి వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.అలాగే ఆయా గ్రామాల సర్పంచులు కొత్తూరు రామ్మోహన్, సరిత, నారాయణపురం గ్రామపార్టీ అధ్యక్షులు యాకంతం, మరియు మండల సోషల్ మీడియా కమిటీ సభ్యులు కందికట్ల ప్రవీణ్, నల్ల మాస రంజిత్, నారాయణపురం ఉపసర్పంచ్బొమ్మెర లింగం, మండల నాయకులు నల్లమాస సంపత్ గౌడ్, గోగుల బాబు, సింగారపు రమేష్ సింగారపు రమేష్, ఈర్యా నాయక్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా బీఆర్ఎస్ : పెద్ది

నవతెలంగాణ-చెన్నారావుపేట

రాబోవు ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీదే విజయమని విజయాన్ని ఎవరు అడ్డుకోలేరని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని జోజిపేటకు చెందిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు బి ఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాధారణంగా ఆహ్వానించారు అనంతరం సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలు ఆర్థిక అభివద్ధి సాధిస్తేనే తెలంగాణ రాష్ట్ర బాగుంటుందని పేదలకు అండగా టిఆర్ఎస్ పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, మాజీ జెడ్పిటిసి, కో ఆప్షన్ సభ్యులు, పలు గ్రామాల సర్పంచులు, క్లస్టర్ బాధ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సర్పంచ్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లోని పోతర్ల జ్ఞానేశ్వరి బుధవారం మతి చెందగా స్థానిక సర్పంచ్ చింత పట్ల మాలతి సోమేశ్వర రావు సందర్శించి మతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ సర్వర్, రైతు బంధు మండల అధ్యక్షులు చిన్నపాక శ్రీనివాస్, వార్డుసభ్యులు నూనెఏకాంతం, చిన్నపెల్లి కుమార్, చిరుకొండ సుధాకర్, జంగ రమేష్, రామసాని సాయిలు, బి ఆర్ ఎస్ యూత్ నాయకులు చిన్నపెల్లి అజయ్ తదితరులు ఉన్నారు.

ఘనంగా సీత్లా పండుగ వేడుకలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని ఇస్లావత్ తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పలు తండాల్లో బుధవారం సీత్లా పండుగ వేడుకలను స్థానిక గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఇస్లావత్ తండా, మూడు తండా, మంగళిబోడు తండా, ధరంసోత్ తండా, భూక్యా తండా, మూడు బీచారీ తండాకు చెందిన గిరిజనులు తమ పశువులకు ఎలాంటి రోగాలు రాకుండా, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని వేడుకుంటు దాటోడీ చేపట్టారు. మహిళలు ప్రత్యేక నైవేద్యంతో ఆటపాటలతో సందడి చేసి పూజలు చేశారు.

అధ్వాన్నంగా ఐదవ డివిజన్ కొత్తూరు జెండా కాలనీలు

తేలికపాటి వర్షాలకు దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలి

శాశ్వత నిర్మాణాలు చేపట్టాలని ప్రజల ఆందోళనలు



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న అధికారులు ప్రజాప్రతినిధులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని హనుమకొండ 5వ డివిజన్ కొత్తూరు జెండావాసులు వాపోతున్నారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ నిత్యం జనసందోహంగా ఉండే కాలనీలో రోడ్డు డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వానంగా మారిందని మున్సిపల్ అధికారులకు, స్థానిక కార్పొరేటర్‌కు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న తీరుగా వ్యవహరిస్తున్నారని వారు ధ్వజమెత్తారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న కాలనీలో వర్షం పడితే మురికినినంత రోడ్డుపైకి వచ్చి జలమయమై దుర్వాసన వస్తుందని దానివల్ల ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని కాలనీవాసులు తెలిపారు. కాలువల పక్కన మంచినీరు పైపులైను ఉండడంతో ఆ నీరంతా కలుషితమై ఆ నీరు సేవించిన ప్రజలందరూ అనారోగ్యాలు గురవుతున్నారని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్‌శాఖకు నిధులు సమకూర్చిన వాటిని వినియోగించే క్రమంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అందులో భాగంగానే స్థానిక కార్పొరేటర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కావడంతో తాను అధికారులకు సమస్యలను విన్నవించిన పట్టించుకునే పరిస్థితి లేనిపక్షంలో అధికార పార్టీకి చెందిన నాయకులు విస్మరించే పరిస్థితులు ఎదురవుతున్నాయన్నారు. మున్సిపల్ సిబ్బందికిఎన్నిసార్లు మొరపెట్టుకున్నా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజల ఆరోగ్యాలతో చెలగాట మాడుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో స్థానిక ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లిన పరిస్థితిని సమీక్షించిన దాఖలాలు లేవన్నారు. వర్షాలకు దెబ్బతిన్న రోడ్లను నాసిరకం పనులతో ముగించి చేతులు దులుపుకున్నారని వారు ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు స్థానిక కార్పొరేటర్ ప్రజా ప్రతినిధులు స్పందించి ఐదో డివిజన్ కొత్తూరు జెండా కాలనీలో పర్యటించి శాశ్వత పనుల నిర్మాణాలు చేపట్టి ప్రజలకు అసౌకర్యం లేకుండాచూడాలని కాలనీవాసులు కోరారు.

గుండెపోటుతో రేషన్ డీలర్ మృతి



నవతెలంగాణ-నల్లబెల్లి

మండల కేంద్రంలో రేషన్ షాపు కొనసాగిస్తున్న డీలర్ పరికి నరేష్ (30) అనారోగ్యంతో బాధపడుతూ గుండెపోటుతో మృతిచెందిన సంఘటన బుధవారం ఉదయం చోటుచేసుకుంది. అతనికి భార్య అనూష ఒక కుమార్తె ఉన్నారు వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

నూతన సిఐ కలిసిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-నడికూడ

పరకాల నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన సందర్భంగా జూపల్లి వెంకటరత్నంను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ నడికూడ మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి (చందు), అలాగే బిఆర్ఎస్ పార్టీ పరకాల పట్టణ అధ్యక్షులు మడికొండ శ్రీను, నాయకులు బండి శ్రీధర్, హమీద్, తదితరులు పాల్గొన్నారు.

టాక్స్ క్లినిక్‌ను సద్వినియోగం చేసుకోండి

ఐసిఏఐ వరంగల్ బ్రాంచ్ చైర్మన్ రాయబారపు హరికష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా వరంగల్ బ్రాంచ్ ఆధ్వర్యంలో సి ఎ రాయబారాపు హరికష్ణ అధ్యక్షతన టాక్స్ క్లినిక్స్ ను ఐ సి ఏ ఐ బ్రాంచ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదాయపు పన్ను చెల్లింపుదారుల సందేహాలను సలహాలను అధయపు పన్ను దాఖలు చేసే క్రమంలో పన్ను చెల్లింపుదారులు నివత్తి చేయడానికి మరియు సులభతరంగా ఆదాయపన్ను దాఖలు చేయడానికి సులువైన విధంగా సమర్పించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం 13, 14 తేదీల్లో రెండు రోజులు ప్రత్యక్ష పన్నుల కమిటీ ఐ సి ఏ ఐ టాక్స్ క్లినిక్ ను భారతదేశం మొత్తం 168 శాఖల్లో ఐదు ప్రాంతీయ కౌన్సిల్ లో అవగాహన సదస్సును ఏర్పాటు చేస్తున్నారు. ఈ టాక్స్ క్లినిక్స్ ప్రచురణ సహకారంతో వరంగల్ బ్రాంచ్ కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ టాక్స్ క్లినిక్స్ లో ఆదాయపన్ను పన్నుదారులకి ఉచితంగా ఎటువంటి రుసుము లేకుండా ఇన్కమ్ టాక్స్ రిటన్ ఫైలింగ్ క్రమంలో ఎదురయ్యే సందేహాలు, సమగ్ర సమాచారాన్ని నిపుణులతో కూడిన కమిటీ నివత్తి చేస్తారు.

ఈ టాక్స్ క్లినిక్ ద్వారా తాము టాక్స్ చెల్లింపు దారులకు మరియు ఐటీ డిపార్ట్మెంట్ కు వారధిగా ఉంటామని అన్నారు. ఉద్యోగ, వ్యాపారస్తులకు పరిశ్రమల యజమానులకుఇన్కమ్ టాక్స్ మీద అవగాహన పెంచి ఐటి రిటర్న్ యొక్క ప్రాముఖ్యతను కులం కుశంగా వివరిస్తామని వరంగల్ బ్రాంచ్ చైర్మన్ సీఏ రాయబారపు హరికష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అందరూ భాగస్వాములై భవిష్యత్తులో ఆదాయపు పన్నుకు సంబంధించి పూర్తి అవగాహన పెంచుకోవచ్చని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

అగ్రకుల ఆధిపత్య పాలనకు చరమ గీతం పాడుదాం

నవతెలంగాణ-కాజీపేట

అసెంబ్లీ ఎన్నికల్లో బీసీల రాజకీయ సాధికారతను సాధించడానికి జూలై 15 హైదరాబాదులో జరిగే బీసీల రాజకీయ ప్లీనరీని విజయవంతం చేయాలని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికష్ణ గౌడ్ అన్నారు. ప్రశాంత్ నగర్ కార్యాలయంలో బీసీ ప్లీనరీ గోడపత్రులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బైరి రవికృష్ణగౌడ్ మాట్లాడుతూ అగ్రకుల ఆధిపత్య పాలనకు చరమగీతం పాడేందుకు బీసీలు నడుం బిగించాలన్నారు. బీసీల జనాభా ఎంతో రాజకీయ వాటాకూడా అంతే దక్కాల్సిందేనని, బీసీలంతా రాజకీయంగా దండు కట్టి బానిసత్వాన్ని బద్దలు కొట్టాలన్నారు. భవిష్యత్ తరాల బీసీ బిడ్డల జీవితాల్లో వెలుగు నింపాలంటే మనమందరం ఐక్యమై రాబోయే ఎన్నికల్లో బీసీల సత్తా చాటాలన్నారు. ఈ కార్యక్రమంలోఉమ్మడి వరంగల్‌జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్‌గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, దాడి మల్లయ్యయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల సంపత్ కుమార్, కర్నే రవీందర్, నాయకులు మారగోని రవి కుమార్, పంజాల మధు, బుర్ర శ్రీనివాస్, పాలడుగుల అనిల్ కుమార్, గద్దె అనూప్ కుమార్, మంద దినేష్, బత్తుల రాము తదితరులు పాల్గొన్నారు.



మత్స్యకారులకు ఆలంబనగా ఆక్వాకల్చర్ అభివృద్ధి

ఫిషరీస్ ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ వెల్లడి



నవతెలంగాణ-హనుమకొండ

తెలంగాణ రాష్ట్రంలోని మత్స్య సహకార సంఘాలలో సభ్యులుగా ఉన్న సుమారు 5 లక్షల మత్స్యకార కుటుంబాల సర్వతోముఖాభివద్ధికి దోహదం చేసే విధంగా రాష్ట్రంలో ఆధునిక విధానాలను అనుసరించే ఆక్వా కల్చర్ రంగాన్ని అభివృద్ధి పరిచేందుకు తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ ఫెడరేషన్ సమగ్ర అధ్యయనం నిర్వహించేందుకు సిద్ధపడుతున్నట్లు ఫిషరీస్ ఫెడరేషన్ రాష్ట్ర చైర్మన్ పిట్టల రవీందర్ వెల్లడించారు. ఉమ్మడి వరంగల్ లో జిల్లాలోని ప్రాథమిక మత్స్య సహకార సంఘాల వార్షిక సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పిట్టల రవీందర్ బుధవారం గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలోని చెరువులు కుంటలు రిజర్వాయర్లు తదితర నీటి వనరుల్లో సాంప్రదాయ విధానాలను అనుసరిస్తూ అనేక తరాలుగా చేపల పెంపకాన్ని నిర్వహిస్తున్న మత్స్యకారులకు ఆధునిక పద్ధతులను పాటిస్తూ నిర్వహించే ఆక్వా కల్చర్ జల సేద్యంలో అవసరమైన ప్రావీణ్యాన్ని అందించేందుకు తగిన శిక్షణా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. చేపలను శుద్ధి చేయడం (ఫిష్ ప్రాసెసింగ్) అదనపు విలువల జోడింపు (వ్యాల్యూఆడిషన్) చేపలు రొయ్యల పచ్చళ్ళ తయారీ, ఎండుచేపల తయారీ తదితర పద్ధతుల్లో చేపల ఆహార ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేసేందుకు వీలుగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆక్వా కల్చర్ పరిశ్రమలను నిర్వహించేందుకు పెద్ద ఎత్తున అవకాశాలు మెరుగుపడతాయని పిట్టల రవీందర్ ఈ సందర్భంగా వివరించారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ చొరవతో "సమీకృత మత్స్య అభివృద్ధి పథకం" అమలు ద్వారా సుమారు ఒక లక్ష 18 వేల మంది మత్స్యకారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా లబ్ధిని చేకూర్చినట్లు పిట్టల రవీందర్ వివరించారు. కాగా తెలంగాణలోని సువారు 5 లక్షల మత్స్యకారుల కుటుంబాలకు చెందిన దాదాపు 20 లక్షల జనాభా అవసరాలకు తగినట్లుగా వారి కుటుంబ ఆదాయాలను పెంపొందించాలనే లక్ష్యంతో మత్స్య రంగానికి ఆలంబనగా ఆక్వాకల్చర్‌ను అనుసంధానం చేసేందుకు అమలు చేయవలసిన కార్యాచరణ ప్రణాళికనుఫిషరీస్ ఫెడరేషన్‌సిద్ధం చేస్తున్నదని ఫెడరేషన్ చైర్మన్ పిట్టల రవీందర్ వెల్లడించారు.

సీఎంఆర్ఎఫ్ నిరుపేదలకు వరం

వరంగల్ జిల్లా జెడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి

నవతెలంగాణ-శాయంపేట

నిరుపేదలకు వైద్య ఖర్చుల నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సీఎంఆర్ఎఫ్ పథకం నిరుపేదలకు వరమని వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. మండల పరిధిలోని గ్రామాలలో లబ్దిదారులకు మంజూరైన 3 లక్షల 74 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బుధవారం వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి శాయంపేట, పత్తిపాక గ్రామాలలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ కషి చేస్తున్నారని తెలిపారు. కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా నిరుపేద ఆడపిల్లల వివాహ ఖర్చులకు లక్ష 16 వేల రూపాయలను అందజేస్తున్నారని, రైతు సంక్షేమం కోసం రైతుబంధు, రైతుబీమా, రుణమాఫీ లాంటి సంక్షేమ పథకాలను అందజేస్తూ ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి, వైస్ ఎంపీపీ రామ్ శెట్టి లతా లక్ష్మారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కుసుమ శరత్, సర్పంచులు చిట్టిరెడ్డి రాజిరెడ్డి, బొమ్మకంటి సాంబయ్య, గుండెకారి రజిత శ్రీనివాస్, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, ఉప సర్పంచ్ దైనంపల్లి సుమన్, నాయకులు రాజేందర్, పాపయ్య, రాజమహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక కాంగ్రెస్‌ను తరిమికొడదాం : బీఆర్ఎస్









నవతెలంగాణ-మట్టెవాడ

నేడు కరెంటు వద్దు అన్న కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజలకు సంక్షేమ పథకాలను కూడా దూరం చేస్తాడని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ వ్యవసా య రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా బుధవారం వరంగల్ నాయుడు పంపు జంక్షన్‌లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ ధర్నాలో యోజకవర్గానికి చెందిన అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై నాయుడుపంపు జంక్షన్ లో మానవహారంగా ఏర్పడి, రైతులకు వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ తో నిరసనను తెలియజేసి రోడ్డుపై బైఠాయించారని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రేవంత్ రెడ్డి రైతులకు వ్యతిరేకంగా చేసిన వాక్యాలను తీవ్రంగా ఖండిస్తున్నానన్నారు.ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్‌తో పాటు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు,మాజీ కార్పొరేట ర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు దేవాలయ కమిటీ చైర్మెన్స్, డైరెక్టర్లు, పీఏసీఎస్ చైర్మన్లు, రైతు ప్రేమికులు హాజరయ్యారు.

రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే టి.రాజయ్య

వేలేరు : కాంగ్రెస్, బిజెపి రెండు రైతు వ్యతిరేక పార్టీలు, ఈ రెండు పార్టీలు రైతుల ఆగ్రహానికి గురికాక తప్పదు, రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి అని స్టేషన్ ఘణపూర్ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య బుధవారం వేలేరులో అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 24 గంటల కరెంటు వద్దు 3 గంటల కరెంటు సరిపోతుందని తానాసభలలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ వేలేరు అంబెడ్కర్ చౌరస్తాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు దర్నా నిర్వహించారు . ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయానికి రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇస్తున్న 24 గంటల కరెంటు వద్దు 3 గంటల కరెంటు సరిపోతుందని టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి తానాసభలలో చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, రాష్ట్ర రైతుబంధు సమితి చైర్మన్‌పల్లా రాజేశ్వర్ రెడ్డిల పిలు పు మేరకు స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలోని ఏడు మండల కేంద్రాలలో మండల రైతుబంధు సమితి కన్వీనర్ల ఆధ్వర్యంలో జరిగే దర్నాలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేయడం. అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసారు. కార్యక్రమంలో మండల రైతు కోఆర్డినేటరు ఎంపిపి సమ్మిరెడ్డి

జడ్పీటీసీ చాడ సరిత, వైస్ ఎంపిపి సంపత్, ఎంపిటిసి బాల్నే వెంకటేశ్వర్లు, సర్పంచులు మేక రవీందర్, ఉపసర్పంచ్ గొవింద సురెష్, టీఆర్ఎస్ గ్రామ , మండల పార్టీ బాద్యులు సర్పంచులు మండల కోఆర్డినేటర్స్ , మండల ఇంచార్జ్ లు, ముఖ్యనాయకులు , మండల రైతుబంధుసమితి సభ్యులు , గ్రామరైతుబంధుసమితి కోఆర్డినేటర్స్-సభ్యులు , మహిళ నాయకులు , రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనగలరు.

నడికుడ : రైతులకు వ్యతిరేకంగా 24 గంటల ఉచిత కరెంట్ వద్దు 3గంటల కరంట్ ముద్దు అని రైతులపై విషం కక్కిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వాక్యాలను వ్యతిరేకిస్తూ బుధవారం కౌకొండలోముక్కెర రాజు ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో లింగాల తిరుపతి, సర్పంచ్ మేకల రమేష్, ఎంపిటిసి మేకల సతీశ్, ఉపసర్పంచ్ ముక్కెర సురేష్, పూరెళ్ల భాస్కర్, సాధిక్ పాషా, గుబిరె సుధాకర్, పేర్వాల శరత్ బాబు, అల్లే శ్రీనివాస్, ఓదెల భాస్కర్, పసుల శంకరయ్య, గోల్కొండ చిన్ని, మేకల స్వామిదాస్, గోల్కొండ మోహన్, పసుల కర్ణాకర్, ముక్కెర శ్రీనివాస్, మేకల రవి ,మోర్తాల కార్తీక్, రంజిత్ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వ్యవసాయానికి మూడు గంటల కరెంటు సరిపోతుందని చెబుతూ ఒక ఎకరాకు ఒక గంట చొప్పున మూడు ఎకరాల రైతులకు మూడుగంటల కరెంటుచాలు అని మాట్లాడ డం జరిగిందని విమర్శిస్తూ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను బుధవారం మండలంలోని లేంకాలపల్లి, నారక్కపేట, గుండ్లపహాడ్ తదితర గ్రామాలలో దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కారుకూరి శ్రీనివాస్, గుండ్ల పహాడ్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బైరుపాక సుధాకర్, ఎంపిటిసి ఓదెల విజయలక్ష్మి రవి, వక్కల చంద్రమౌళి, పెంట శివ పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

దామెర : దామెర మండలంలో రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ఆదేశానుసారము మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్లో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు గండు రాము,ఎంపీటీసీ పోలం కపాకర్ రెడ్డి ,గోగుల సత్యనారాయణ రెడ్డి ,శంకర్ ,కుమార్ ,జన్ను మల్లయ్య తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కాశిబుగ్గ : రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అవసరం లేదని కేవలం మూడు గంటలు ఇస్తే సరిపోతుందని వ్యాఖ్యానించిన కాంగ్రెస్ పార్టీని ప్రజలు తరిమికొట్టాలని గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బుధవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్ వద్ద టిఆర్ఎస్ పార్టీ శ్రేణులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య మాట్లాడారు. ఈకార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గంద్రతి భాస్కర్, జంగం రాజు, గంద్రాతి నవీన్, సాత్పాటి సంతోష్, పత్రి సుభాష్, పత్రి రాజ పోశాలు, ఈర్ల రాజేందర్, కొత్తపల్లి అనిల్, సునీల్, కత్తెరశాల రామ్ చందర్, సుంచు కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

నెక్కొండ రూరల్ : మండలంలోని అలంఖానిపేట, అప్పాల్‌రావుపేట, మడిపల్లి, పెద్దకొరుపోలు ,రెడ్లవాడ, సాయిరెడ్డిపల్లె, మడిపల్లి ,కస్నా తండా, వెంకటాపురం గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షులు కర్పూరపు శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి 24 గంటల ఉచిత కరెంటు రద్దుచేసి మూడు గంటల కరెంటు మాత్రమే ఇవ్వాలని, రైతుల పట్ల వివక్షపూరిత మాటలు మాట్లాడడం కాంగ్రెస్ పార్టీ వైఖరి రైతుల పట్ల నిజస్వరూపం బయటపడిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు చీకటి శ్రీనివాస్, ఉపసర్పంచ్ గుంటుక నర్సయ్య, అప్పాలావు పెటలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ మాజీ వైస్ చైర్మన్ బాలకష్ణ ,కుమారస్వామి, శ్రీనివాస్, దామోదర్, సర్పంచులు మహబూబ్బాషా, స్వాతి రమేష్, రవి, కుమార్, శ్రీలత ప్రసాద్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాయపర్తి : తెలంగాణ రాష్ట్రంలో రైతాంగ అభివద్ధిని అణచివేసేందుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మునావత్ నరసింహ నాయక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. తదుపరి తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కుసుమ సత్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం నరసింహ నాయక్ మాట్లాడుతూ... రాష్ట్రంలో రైతాంగానికి 24 గంటల ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు వ్యాఖ్యానించడం సిగ్గుచేటు అన్నారు. ఉచిత విద్యుత్ విధానాన్ని రద్దు చేయాలని దురుద్దేశంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వ సంక్షేమాలపై విషం చిమ్మే ప్రయత్నం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, పీఏసీఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రా రెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, జిల్లా పార్టీ నాయకురాలు వనజ రాణి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, సర్పంచులు గారె నర్సయ్య, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సుమతి యాదవ రెడ్డి, తారశ్రీ రాజబాబు, శ్రీలత శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు ఐత రాంచందర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చెవ్వు కాశీ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి : రైతు వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని తరిమి వేయాలని కేంద్రంలోని బస్టాండ్ కూడలి వద్ద మండల పార్టీ అధ్యక్షులు గోడిశాల సమ్మయ్య గౌడ్ ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు .ముఖ్య అతిధులుగా హాజరైన హనుమకొండ జిల్లా పరిషత్ చైర్మన్ డాక్టర్ మారేపల్లి సుధీర్‌కుమార్ ఎంపీపీ మేకల స్వప్న లు మాట్లాడుతూ రైతులకు మూడు గంటల ఉచిత విద్యుత్ చాలు ఎకరానికి ఒక గంట అంటూ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. రైతుల పాలిట కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న విధానాలను రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, ఎంపీ టీసీల ఫోరం మండల అధ్యక్షులు కడారి రాజు, యేల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తంగేడ శాలిని మహేందర్, మేకల కోమల, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, గోడిశాల వినయ్, గుండేటి సతీష్, చిట్టిగౌడ్ , బిఆర్ఎస్ పార్టీ పిట్టల మహేందర్, గుండ ప్రతాప్ రెడ్డి, దేవేందర్ రావు, రాజేశ్వరరావు, సాంబమూర్తి, జంగంరాజు, సాతూరి వెంకన్న ,బాపూరావు, సూరయ్య, కొమురయ్య, భాస్కరరావు, సురేష్ రెడ్డి, సమ్మయ్య, రవీందర్ రెడ్డి, శివాజీ ,శ్రీనివాస్, యూత్ నాయకులు సుర సాంబరాజు, గణేష్, సాయి ప్రవీణ్, నవీన్, భాస్కర్, ప్రశాంత్, కార్తీక్, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : తెలంగాణ రైతాంగం గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదని బిఆర్ ఎస్ మండల కన్వీనర్ కంది కష్ణ రెడ్డి మండల రైతు కన్వీనర్ బుర్రి తిరుపతి లు అన్నారు. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ బుధవారం మండల కేంద్రంలోని బిఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ముందు నర్సంపేట, నెక్కొండ ప్రధాన రహదారి పై దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతులను అపవాస్తం చేస్తూ దిగుజారుడు మాటలు మాట్లాడిన రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరైంది కాదు అని అన్నారు గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతుల ను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది తెలంగాణ రైతన్నకి 24గంటల ఉచిత విద్యుత్ రాష్ట్ర ప్రభుత్వం ఇస్తుంటే విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో దీన్ని తెలంగాణ రాష్ట్ర రైతాంగం తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుండే మల్లయ్య, జిల్లా కోఆప్షన్ సభ్యులు మహ్మద్ రఫీ , సొసైటీ చైర్మన్ మురహరి రవి, సర్పంచ్ అనుముల కుమారస్వామి, జిల్లా రైతు కోర్డినేటర్ తుటి శ్రీనివాస్,మాజీ మండల అధ్యక్షుడు బాల్నే వెంకన్న గౌడ్ మండల కోఆప్షన్ సభ్యులు ఎం ఏ గఫర్ , ,మాజీ జడ్పీటీసీ జున్నుతుల రాంరెడ్డి, గ్రామ రైతు కోర్డినేటర్ కొండ వీటి ప్రదీప్ కుమార్, రూరల్ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కంది కష్ణ చైతన్య రెడ్డి, సొసైటీ డైరెక్టర్ జంగిలి రాజు మాజీ ఎంపీటీసీ మాదాసి కుమార స్వామి నర్మెట సాంబయ్య, సాదు నర్సింగరావు, పైసా సారంగం కొమ్ముల భాస్కర్, మంద చిన్నూ, విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

రైతు బీమాకు పేర్లు నమోదు చేసుకోవాలి

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలంలోని పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు రైతు బీమా కోసం వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంబంధిత పత్రాలతో నమోదు చేయించుకోవాలని వ్యవసాయ శాఖ అధికారి నాగరాజు ఓ ప్రకటనలో కోరారు. ప్రభుత్వం రైతులకు కల్పిస్తున్న రైతు బీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పట్టాదారు పాసు పుస్తకం కలిగిన రైతులు 18 నుండి 59 సంవత్సరాలు వయస్సు కలిగిన రైతులు ఆధార్ కార్డు ప్రామాణికం చేసుకుని ఆగస్టు 5వ తేదీలోపు వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ విస్తారనాధికారుల వద్ద నమోదు చేసుకోవడం తప్పనిసరన్నారు. ఇటీవల పోడు భూములకు హక్కుపత్రాలు పొందిన రైతులు సైతం దరఖాస్తు చేసుకోవాలన్నారు. గతంలో నమోదు చేసుకున్న రైతులు మళ్లీ నమోదు చేయనక్కరలేదన్నారు.

14న మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో ఈనెల 14న మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆమంచ కృష్ణమూర్తి తెలిపారు. ఈనెల 15న నిర్వహించాల్సిన మండల సభను, అనివార్య కారణాల వలన 14న నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ మెతుకు తిరుపతిరెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి, వరంగల్ జిల్లా జడ్పీ చైర్ పర్సన్ గండ్ర జ్యోతి హాజరుకానున్నట్లు తెలిపారు. మండల సభను దృష్టిలో పెట్టుకొని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలను, చెత్తాచెదారాన్ని, బిల్డింగ్ పైన ఉన్న చెత్తాచెదారాన్ని తొలగించాలని ఉప సర్పంచ్ సుమన్ కు ఎంపీపీ సూచించగా, సుమన్ ప్రత్యేక చొరవతో మల్టీ పర్పస్ సిబ్బందితో శుభ్రం చేయించారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీది


కాశీబుగ్గలో...


ఆత్మకూర్‌లో...


చెన్నారావుపేటలో...

టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ అయుబ్

నవతెలంగాణ-కాశిబుగ్గ

రైతంగానికి ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ దేనని టీపీసీసీ కార్యదర్శి మహ్మద్ అయుబ్ అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం కాశీబుగ్గలోని ఓసిటి విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయుబ్ మాట్లాడుతూ రైతులకు ఉచిత విద్యుత్ అందించి, రైతులకు సబ్సిడి ఎరువులు, పనిముట్లు అందించి వారిని అన్ని విధాల ఆదుకున్న ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. తొమ్మిదేళ్ల పాలనలో విద్యుత్ సంస్థలను రూ.60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని అన్నారు. సత్యాగ్రహ దీక్ష నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకు అధికార బిఆర్ఎస్ పార్టీ రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించి ప్రజల్లో తప్పుడు సంకేతాలు పంపుతున్నారని మండిపడ్డారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భాషిపాక సదానందం, గోల్లేన రవి, దాసి రాందేవ్, జన్ను ఆదామ్, పాషా, రాజు, దినేష్, రవి, తజమ్ముల్, కిషన్, గౌస్, వరుణ్, వశిష్ట, వేణు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ : టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు, ఆరోపణలు మానుకోవాలని ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు కమలాపురం రమేష్ అన్నారు. టిపిసిసి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ నాయకులు రేవంత్ రెడ్డి పై చేస్తున్న దుష్ప్రభావాన్ని ఖండిస్తూ కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ ఉచిత కరెంట్ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ తెలంగాణలో 90శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారని 24 గంటల పేరుతో రైతులను మభ్య పెట్టే కంటే కోతలు లేకుండా రైతులకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు తప్ప ఎక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వము, ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని ఎక్కడ రేవంత్ రెడ్డి చెప్పలేదని రమేష్ స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ హామీకి కట్టుబడి ఉందన్నారు, రైతులను తప్పు దోవ పట్టించడానికే చీప్ పాలిటిక్స్ చేస్తున్నాయని, బిఆర్ఎస్ ఎన్ని కుయుక్తులు పన్నినా తెలంగాణ లో రైతులు బిఆర్ఎస్ పార్టీని నమ్మరని రమేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పి ఎ సి ఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, చౌళ్ళపెల్లి సర్పంచ్ రవీందర్, ఆత్మకూర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, బరుపట్ల కిరీటి, ఆత్మకూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భయ్య కుమారస్వామి, ఆత్మకూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, ఆత్మకూరు మండల్ కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జైపాల్ రెడ్డి, ఆత్మకూరు మండలం యూత్ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్ జిన్నా వెంకట్ రమణారెడ్డి, ఆత్మకూరు మండల యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, ఆత్మకూరు మండల ప్రచార కార్యదర్శి కాడబోయిన రవి, మండల్ యూత్ ఉపాధ్యక్షుడు కాడబోయిన రాజ్ కుమార్, ఆత్మకూరు మండల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి ఖాజా, కోలా రమేష్, వడ్డేపల్లి ప్రసాద్, వెళ్తే వెంకటేశ్వర్లు, మార్తా కేదారి, భయ్యా రామకృష్ణ, బూర రాజేందర్, ఎండి షరీఫ్, గుండెబోయిన శ్యామ్, కామారం గ్రామ పార్టీ అధ్యక్షులు రాజు, చిదిరాల సుధాకర్, బగ్గి శ్రీను, రాసమల్ల రాము, మాజీ వైస్ ఎంపీపీ ముద్దం సాంబయ్య, మానగాని, తిరుపతి, పెరుమండ్ల ప్రభాకర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాయపర్తి : రుణమాఫీ, నాణ్యమైన కరెంట్, సబ్సిడీ ఎరువులు ఇచ్చి రైతులను ఆదుకున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మాచర్ల ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని వరంగల్ - ఖమ్మం జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేసిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కాంగ్రెస్ అన్నారు. అధికార పార్టీ నిరసనలు వ్యక్తం చేయడం హేయమైన చర్య అన్నారు. టిఆర్ఎస్ పార్టీ బిఆర్ఎస్ అని మార్చడం వల్ల రాష్ట్ర ప్రజలకు ఒరిగింది ఏం లేదని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం హామీ మేరకు 24 గంటల కరెంట్ ఇచ్చిన పాపాన పోలేదు అని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎరువుల బస్తాలకు ఉన్న ధర బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో నాలుగు రేట్లు పెరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు మహమూద్, బిసి సెల్ మండల అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు అఫ్రోస్ ఖాన్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు చిర్ర మల్లయ్య నాయకులు పెండ్లి మహేందర్ రెడ్డి, కోతి వీరన్న, వశపాక రాజు, ఎల్లారెడ్డి, కుంట రాజు, శ్రీనివాస్, మునావత్ వెంకట్, బొమ్మెర కల్యాణ్, డీజె శ్రీను, గుగులోత్ యాకూబ్, రాజేష్, రియాజ్, కందికట్ల యాకయ్య, రాము, రామ్మూర్తి, పిరని ప్రవీణ, రమేష్, బూడిద రవి, నవీన్, రాజశేఖర్, గారె మధు, ఫెరోస్, దేవేందర్, ప్రభాకర్, వెంకటేశం, జగన్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం. కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల అనుసారం మండల కేంద్రంలో, మండలంలోని గుండ్లపహాడ్ గ్రామంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఉచిత కరెంటు పేరుతో తెలంగాణ రైతులను కేసీఆర్ ప్రభుత్వం మోసం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారి శేఖర్, అశోక్, ఉపాధ్యక్షుడు పెద్దల కొమురరెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, ఇతర మండల నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హనుమకొండ చౌరస్తా : వరంగల్ పశ్చిమ నియోజక వర్గం 54వ డివిజన్ పోచమ్మ కుంట మహిళలతో విస్తత స్థాయి సమావేశం నిర్వహించిన వరంగల్ జిల్లా డీ సీ సీ బీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గతంలో అమలు చేసిన ప్రజా ప్రయోజనకరమైన పథకాలు ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్తు, ఫీజు రీ ఎంబర్స్మెంట్, జలయజ్ఞం, మహిళలకు పావలా వడ్డీ రుణాలు, రైతు రుణమాఫీ, సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే నిత్యావసర సరుకుల ధరలు, ఇందిరమ్మ ఇండ్లు, అర్హులైన వారికి వద్ధాప్య పింఛన్లు, ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకున్న నిరుపేదలకు ఇండ్ల పట్టాలు తదితర అంశాల గురించి విశదీకరించారు.అలాగే ఈసారి కాంగ్రెస్ పార్టీకి కేంద్ర, రాష్ట్రాలలో పట్టం కట్టాలని అధికారంలోకి రాగానే నిత్యావసర వస్తువుల ధరలు అందరికి అందుబాటులో ఉండేలా ధరలను నియంత్రిస్తామని, రేషన్ షాపులలో గతంలో మాదిరిగా తొమ్మిది రకాల సరుకులను పంపిణీ చేస్తాము ఖమ్మం జనగర్జనలో మా కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ గారు చెప్పిన విధంగా వద్ధాప్య పింఛన్లు నాలుగువేల రూపాయలు అర్హులైన అందరికీ ఇస్తాము. 18 సంవత్సరాలు నిండి చదువుకునే మహిళలకు ఉచిత ఎలక్ట్రిక్ స్కూటీ పంపిణీ అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్యనందిస్తాంఆరోగ్య శ్రీ పథకం ద్వారా ఐదు లక్షల రూపాయల వరకు ఉచిత నాణ్యమైన వైద్యం అందిస్తామని ఇలాంటి అనేకమైనటువంటి ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు మేలు చేసే ఇస్తామని వీటన్నిటి గురించి ప్రజలలోకి విస్తతంగా తీసుకెళ్లాలని మనవి చేశారు.

దామెర : పరకాల నియోజకవర్గం దామెర మండల కేంద్రంలో ఉచిత కరెంటు పేరుతో రైతులను మోసం చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వ వైఖరి నీ నిరసిస్తూ దామెర మండల కేంద్రంలో టిపిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇనుగాల వెంకట్రామిరెడ్డి హాజరై దామెర బస్టాండ్ సెంటర్ నుండి విద్యుత్ సబ్ష్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు .అనంతరం వారిని పోలీసులు అరెస్టు చేసి స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఇనగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఉచిత కరెంటు విషయంలో టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారాన్ని ఖండిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, ఎంపీటీసీ శనిగరం కళా సుధాకర్, పరికరాల మధు, కందికొండ సంపత్, సదిరం పోశయ్య, దామెర శంకర్, దుబ్బాసి రాజేందర్, అమ్మ రమేష్, కిన్నెర కోటి పాల్గొన్నారు.

కాశిబుగ్గ : సత్యాగ్రహ దీక్ష నుండి ప్రజల దృష్టిని మరల్చేందుకే బిఆర్ఎస్ పార్టీ అనవసర రాద్ధాంతం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ వరంగల్ మండల అధ్యక్షుడు జన్ను అరుణాకర్ అన్నారు. పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం గ్రేటర్ వరంగల్ 3వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జన్ను సుధాకర్ ఆధ్వర్యంలో పైడిపల్లిలో విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా అరుణాకర్ మాట్లాడుతూ 24 గంటల ఉచిత విద్యుత్ అని గొప్పలు చెప్పుకుంటున్న టిఆర్ఎస్ పార్టీ రైతంగానికి కనీసం 12గంటలు నాణ్యమైన విద్యుత్ ఇవ్వడం లేదని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గాదె రాము, నాగవెల్లి వెంకటేశ్వర్లు, బోయిని ఐలయ్య, జన్ను ఎల్లయ్య, జన్ను శ్రీను, సారయ్య, కటయ్య, సంయెల్ పాల్గొన్నారు.

ఐనవోలు : మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దిష్టిబొమ్మ దహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ ఇన్చార్జి నమిండ్ల శ్రీనివాస్ హాజరై వారు మాట్లాడుతూ తెలంగాణ పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి అమెరికాలోని తానా సభలో మాట్లాడిన మాటల భావాన్ని వక్రీకరించి కెసిఆర్,కేటీఆర్ దొంగే దొంగ.. దొంగ.. అని అరచిన చందంగా ఉందని తెలంగాణలో ఏ యొక్క ప్రాంతంలోని సబ్ స్టేషన్ నుండి 24 గంటల ఉచిత కరెంటు ఇస్తున్నారో ఫామ్ హౌస్ నుండి బయటకు వచ్చి నిరూపించాలని , భారత రాష్ట్ర సమితి పార్టీ రైతుల పక్షపాత ప్రభుత్వమైతే, భూమి ఉన్న ప్రతి రైతుకు సాదా బైనమా ద్వారా ఎందుకు పట్టాలిపించలేదు , పది సంవత్సరాల నుండి పరిపాలిస్తూ రెండుసార్లు హామీ ఇచ్చి రుణమాఫీ ఎందుకు చేయలేదు, రైతు పండించిన పంటకు కనీస మద్దతు ధర లేక చేసిన అప్పులు తీరక ఆడపడుచుల పెళ్లిళ చేయలేక ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాల రోదనలు మిన్నంటి భారతదేశంలోనే తెలంగాణ రైతు ఆత్మహత్యలు రికార్డు స్థాయిలో మూడో స్థానంలో ఉండగా, నిస్సిగ్గుగా కెసిఆర్, కేటీఆర్, భారత రాష్ట్ర సమితి కార్యకర్తలు, నాయకులు రైతులకు ఏదో వెలగబెట్టినట్టు రోడ్ల మీదికి వచ్చి రైతుల తరపున దిష్టిబొమ్మ దహనాల కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం దయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందని భారతదేశ చరిత్రలో రైతులు అడగకుండానే రైతులకు అనేక రకాల పథకాలు ప్రవేశ పెట్టిన పార్టీ ఏదైనా ఉందంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని ఏ పార్టీ రైతును అడిగిన ఇట్టి విషయాన్ని స్పష్టం చేస్తారని వారు అన్నారు. వచ్చే నాలుగు నెలల్లో రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో కెసిఆర్ లాగా 24 గంటల కరెంటు ఇస్తున్నామని దొంగ మాటలు చెప్పి 10 నుండి 12 గంటల కరెంటు ఇచ్చి చేతులు దులుపుకునే వారం కాదని 24 గంటల ఉచిత కరెంటు రైతులకు ఇచ్చి తీరుతామని ఇట్టి విషయంలో రైతులు మదనపడి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కూస చిరంజీవిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేటే చిరంజీవిరావు, అధికార ప్రతినిధి కొత్తూరు సునీల్, మహిళా మండల అధ్యక్షురాలు ఇల్లందుల ఎలిషా, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు యాకర సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బరిగేల భాస్కర్, పైడ్ల సంపత్, మీరు మహ్మద్, మనపాటి రాజు, తమ్మడపల్లి సుమన్, రాజారపు వెంకన్న, మడూరి మల్లేశం, గిరక రాజు, గాడుదుల రాములు, మండల నాయకులు కటుకూరి బాబు

నెక్కొండ : కాంగ్రెస్ పార్టీ పీసీసీ అధ్యక్షుడు ఎనుముల రేవంత్ రెడ్డి పిలుపుమేరకు. నర్సంపేట నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఈ సందర్భంగా టిపిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి. మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనర్హతవేటుకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా చేపట్టే కాంగ్రెస్ సత్యాగ్రహదీక్ష ను నీరుగార్చేందుకుగానూ.బీజేపీ పార్టీతో కలిసి రాజకీయ కుట్రలో భాగంగా ఉచిత విద్యుత్ అంశం తెరపైకి తీసుకొచ్చారని.బి ఆర్ ఎస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తుందనడం సిగ్గుమాలినచర్యని-24 గంటలు ఇచ్చేది సింగిల్ ఫేస్ విద్యుత్ మాత్రమేనని-రైతులకు కావాల్సింది త్రీ ఫేస్ విద్యుత్ అని.అలాంటి త్రీ ఫేస్ విద్యుత్ రాష్ట్రంలో ఎక్కడ ఇస్తున్నారో బిఆర్ఎస్ నాయకులు నిరూపించాలని-విద్యుత్ సంస్థలను కోట్ల రూపాయల అప్పుల్లోకి నెట్టిన ఘనత కేసీఆర్ దేనని ఈ సందర్భంగా డిమాండ్ చేస్తూ.నాడు రైతులకు 9-గంటలు విద్యుత్ అందించిన ఘనత-సబ్సీడీపై వ్యవసాయ పనిముట్లను అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొల్లి సుబ్బారెడ్డి, కుసుమ చెన్నకేశవులు మూసిన శ్రీనివాస్, ఓ బి సి సెల్ మండల అధ్యక్షుడు మాదాటి శ్రీనివాస్ కాంగ్రెస్ నాయకులు బక్కి నరేష్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రావుల మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సింగం ప్రశాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలో బుధవారం మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహన దహనం చేశారు. ఈ సందర్భంగా జాటోత్ శ్రీనివాస్ నాయక్ గారు మాట్లాడుతూ ఉచిత కరెంట్ విషయంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను వక్రీకరిస్తూ బిఆర్ఎస్ పార్టీ చేసిన దుష్ప్రచారన్ని తీవ్రంగా ఖండించారు. అమెరికాలో ఎన్నారైలు అడిగిన పలు ప్రశ్నలకు రేవంత్ రెడ్డి సమాధానం ఇస్తూ తెలంగాణలో 90శాతం రైతులు సన్న,చిన్నకారు రైతులే ఉన్నారని తెలిపారని 24 గంటల పేరుతో రైతులను మభ్య పెట్టే కంటే కోతలు లేకుండా రైతులకు ఎనిమిది గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తే బాగుంటుందని మాత్రమే అభిప్రాయం వ్యక్తం చేశారని తెలిపారు తప్పా ! ఎక్కడ ఉచిత విద్యుత్ ఇవ్వమని ఉచిత విద్యుత్ రద్దు చేస్తామని ఎక్కడ రేవంత్ రెడ్డి చెప్పలేదని జాటోత్ శ్రీనివాస్ నాయక్ స్పష్టం చేశారు. రుణమాఫీ అనీ, ఉచిత ఎరువులు అనీ..నమ్మించి మోసం చేసి, తరుగు పేరుమీద రైతులను దోచుకు తింటున్న బిఆర్ఎస్, ఇచ్చిన మాట మీద నిలబడి ఒక్క సంతకంతో రుణమాఫీలు చేసి ఉచిత కరెంటు అందించిన కాంగ్రెస్ ను విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పథకమే అని, ఉచిత విద్యుత్ కు పేటెంట్ హక్కు కాంగ్రెస్ కే ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్ హామీకి కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఎంపీటీసీ బోట్ల మహేంద్ర, వడ్లకొండ ఎంపిటిసి అత్తి రేవతి,వాణిజ్య అధ్యక్షులు ధారం పూర్ణ చందర్, పట్టణ అధ్యక్షులు కూసం రామ్ చందర్, సోమారం ఎంపీటీసీ సరోజన, నియోజకవర్గం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొమ్ము రమేష్, జిల్లా సోషల్ మీడియా ఇంచార్జ్ ఎర్రబోయిన సాంబరాజు యాదవ్,మండలం కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జూలపల్లి సురేందర్ రావు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు భాస్కర్,సీనియర్ నాయకులు కత్తుల ఐలయ్య, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మూడు దేవరాజ్,నాయకులు పంతులు నాయక్ పాల్గొన్నారు.

ఖానాపురం : తెలంగాణ మంత్రులు టిపిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలకు నిరసిస్తూ, మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ఆధ్వర్యంలో కెసిఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మంత్రులు మంగళవారం రోజు రేవంత్ రెడ్డి పైన చేసిన వ్యాఖ్యలు అర్థరహితమని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోనే ఉచిత కరెంటు ప్రారంభించి రైతుల బిల్లులను మాఫీ చేసిందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. కెసిఆర్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగల తొక్కిందని మండిపడ్డారు. 2018 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు రుణమాఫీ రైతులకు ఉచిత ఎరువులు ఇస్తానని వాగ్దానం చేసి ప్రభుత్వం ఏర్పటయ్యాక వాటిని మర్చిపోయాడని, రైతులు వ్యవసాయంలో వరి సాగు చేస్తే ఉరి అని, రైతులకు ఉరి తాళ్ల గతి చేసిన ముఖ్యమంత్రి దేశంలో కేసీఆర్ ఒక్కడే అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ రైతుల కోసం ప్రాజెక్టులు కట్టి ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వాలు అని ఈ సందర్భంగా తెలియజేశారు. మరోసారి తెరాస నాయకులు కాంగ్రెస్ పార్టీపై అర్థరహిత వాక్యాలు చేస్తే ఊరుకోమని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి, ఖానాపూర్ మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లె శ్రీనివాస్, ఖానాపురం మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎలగందుల రాజు, ఖానాపూర్ మండల ఉపాధ్యక్షులు మారబోయిన రాములు, ఖానాపూర్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు భాను ప్రసాద్, మంగళారపేట ఎంపీటీసీ మూడు పుల్ సింగ్, ఖానాపూర్ మండల్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోడెం ఎల్లగౌడ్ ,మంగళ వారి పేట, నాజీ తండా, మనుబోతుల గడ్డ, గ్రామ పార్టీ అధ్యక్షులు బొమ్మగాని నవీన్ కమాలుద్దీన్, మోహన్ ఖానాపురం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పల్లప్రశాంత్ ఖానాపూర్ మండలం మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని సాగర్ రావు సీనియర్ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చెన్నారావుపేట : వ్యవసాయానికి ఉచిత కరెంటు ఇచ్చింది, ఇయ్యబోయేది కూడా కాంగ్రెస్ అని కాంగ్రెస్ ఎప్పుడు రైతుల పక్షమే ఉంటుందని పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ అన్నారు. టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట మాజీ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ,ఆదేశానుసారం బుధవారం మండల కేంద్రంలోని సీఎం కెసిఆర్ దిష్టి బొమ్మ దహనము చేశారు. చెన్నారావుపేట సబ్ స్టేషన్ ముట్టడించారు. ఈ సందర్భంగా గోపాల్ నాయక్ మాట్లాడుతూ,అధికారం లో వున్న బి ఆర్ఎస్ పార్టీ వాళ్ళు ప్రతిపక్ష నాయకుల దిష్టి బొమ్మ తగలపెట్టడం సిగ్గు చేయడానికి విమర్శించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు సైనికులుగా పని చేసి సమిష్టిగా ఉండి కాంగ్రెస్ పార్టీ అధికారం వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమం లో నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, తప్పెట రమేష్, %జీబర్% యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మండల నాయకుడు ఆరోగ్యం ,మండలం మైనార్టీ సెల్ అధ్యక్షుడు అమిరుద్దీన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్య లక్ష్మరాజు, విజయ్ , ఉప సర్పంచ్ వీరన్న, రమేష్, యూత్ ఉపాధ్యక్షుడు కందిక ప్రవీణ్, హంస భద్రయ్య, జోరు వీరయ్య, చెవ్వ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.


దామెరలో...


ఖానాపూర్‌లో...


నడికుడలో...


నల్లబెల్లిలో...


నెక్కొండలో...


పర్వతగిరిలో...


రాయపర్తిలో...


హనుమకొండ చౌరస్తాలో...

గ్రామ పంచాయితీ సిబ్బంది సమ్మె నోటీసు

నవతెలంగాణ-నల్లబెల్లి

గ్రామపంచాయతీ సిబ్బంది అన్ని మండల కేంద్రాలలో గ్రామాలలో పర్మినెంట్ చేయాలని సమ్మెలు నిర్వహిస్తున్న నల్లబెల్లి మండలానికి చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది ఇప్పటివరకు ఎటువంటి సమ్మెలు చేయలేదని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఎటువంటి నిర్ణయం తీసుకోక పోవడంతో గురువారం నుండి మండల సిబ్బంది సమ్మె నిర్వహిస్తున్నట్లుగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో మండల స్థాయి అధికారులకు సమ్మె నోటీసును బుధవారం అందించారు. గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, జీవో నెంబర్ 60 ప్రకారం సిబ్బంది వేతనం చెల్లించాలని, కారోబార్ బిల్ కలెక్టర్కు సలహా కార్యదర్శిగా నియమించాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, గ్రామపంచాయతీ సిబ్బందికి ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగుల మండల కమిటీ నల్లబెల్లి సిబ్బంది కోరారు. ఈ కార్యక్రమంలో కారోబర్ల మండల అధ్యక్షుడు పాషా, రాజకుమార్, విజేందర్, లింగయ్య, రాంబాబు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికుల అర్ధ నగ్న నిరసన

ఐనవోలు : మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగస్తులుగా గుర్తించాలని 11వ.పీఆర్సి ప్రకారం కనీస వేతనం 19.వేలు కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కార్మికులు చేస్తున్న సమ్మె .7వ రోజు సమ్మెకు బహుజన సమాజ్ పార్టీ వర్ధన్నపేట అడిషనల్ ఇంచార్జి మాదారపు రవికుమార్, అధ్యక్షులు భాషిక నాగరాజు, వర్ధన్నపేట ఇన్చార్జి చింత శివం, అయినవోలు అధ్యక్షులు శిన పెల్లి కృష్ణ సంపూర్ణ మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం జీవో నెంబర్ 51నీ వెంటనే సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి జీవో నెంబర్ 6%శీ%ప్రకారం కార్మికులకు వేతనాలు చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను అమలు





చేయకుండా శ్రమ దోపిడీ చేస్తుంది తెలంగాణ రాష్ట్ర సాధన కోసం గ్రామపంచాయతీ కార్మికులు సమరశీల పోరాటాలు చేశారని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది మండల అధ్యక్షులు కొత్తూరు ఏశోబు, గ్రామ శాఖ అధ్యక్షులు కొండేటి రవి, ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య చంద్రయ్య, వెంకటనర్సు, మానస, రూప, లక్ష్మి, భాగ్య, వరలక్ష్మి, వనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : పంచాయతీ కార్మికుల హక్కుల సాధనకై చేస్తున్న సమ్మె బుధవారం నాటికి ఏడోవ రోజుకు చేరింది. సమ్మెలో భాగంగా పంచాయతీ కార్మికులు అర్ధనగ్న ప్రదర్శన చేసి నిరసన తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా వారు కోరారు. మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు బుధవారం పంచాయతీ కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలిపారు. అనంతరం మండల పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు పంచాయతీ కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ.. గ్రామాలు పచ్చదనంగా, పరిశుభ్రంగా ఉంచడంలో పంచాయతీ కార్మికులు ముఖ్య భూమిక పోషిస్తున్నారని అన్నారు. తాత్కాలిక కార్మికుడుని అడ్డగించిన పంచాయతీ సిబ్బంది మండలంలోని గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పంచాయతీ సిబ్బంది వారి హక్కుల సాధనకై సమ్మె బాట పట్టారు. సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులకు అనుగుణంగా గ్రామాలలో తాత్కాలిక కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించారు. బుధవారం ఖానాపురం గ్రామపంచాయతీ ఏర్పాటుచేసిన తాత్కాలిక కార్మికుడు గ్రామపంచాయతీ ట్రాక్టర్ నడుపుతుండడంతో గమనించిన పంచాయతీ సిబ్బంది తాత్కాలిక కార్మికుడిని అడ్డుకొని నిలదీశారు. సమ్మెలో ఉన్న కార్మికుల స్థానంలో తాత్కాలిక సిబ్బందిని ఏర్పాటు చేయకుండా ఉండాలని అధికారులను, ప్రభుత్వాన్ని కోరారు.

చెన్నారావుపేట : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికుల ఈపీఎఫ్, పీఎఫ్ లాంటి సౌకర్యాలు కల్పించకుండా తీవ్ర అన్యాయం చేస్తూ ఇన్ని సంవత్సరాలుగా వ్యక్తి చాకిరి చేయించుకుని ఇప్పుడు ముఖం చాటేస్తుందని వరంగల్ జిల్లా గ్రామపంచాయతీ కార్మిక సంఘం కార్యదర్శి అబ్బుదాసి అశోక్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయం ముందు అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ సిబ్బంది న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి ఉద్యోగాలను పర్మినెంట్ చేసి కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ అధ్యక్షుడు కంచె దూడయ్య ఉపాధ్యక్షుడు గార్నపల్లి రాజు, కార్యదర్శి కుసుమ సురేష్, అశోక్, రవి, తిరుపతి, కళ్యాణ్, శ్రీను, దేవ్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులతో గొంతు నొక్కుతున్న బీఆర్ఎస్

మహాదేవపూర్: అక్రమ అరెస్టులతో బీఆర్ఎస్ తమ గొంతు నొక్కుతున్నదని కాంగ్రెస్ నాయకులు అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన నిరసన కార్యక్రమనికి వెళ్తున్న కాళేశ్వరం కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కి తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. బీఆర్ఎస్ ఉచిత కరెంటు పేరుతో రైతులకు 9గంటల కరెంటు ఇస్తూ మిగితా 15 గంటల కరెంటు కార్పొరేట్ కంపెనీలకు అమ్ముకుంటు సొమ్ముచేస్కుంటున్నదని అన్నారు. ప్రజలే ఓటుతో బుద్ధి చెప్తారన్నారు. ప్రతిపక్ష నాయకుని దిష్టిబొమ్మను తగపెట్టాలని పాలకులు పిలుపు ఇవ్వడం నీచమైన చర్య అన్నారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆదరణ చూసి ఓర్వ లేక బీఆర్ఎస్ కుట్రలు చేస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో పక్కగా తెలంగాణ రైతాంగానికి ఇరవై నాలుగు గంటల విద్యుత్ ఇవ్వడం జరుగుతుందని రైతులకు మళ్ళీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. మహాదేవపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రాజబాబు కాళేశ్వరం గ్రామాశాఖ అధ్యక్షులు మంగాయి లక్ష్మణ్, మండల ప్రధాన కార్యదర్శి మాడుగుల పవన్ శర్మ, మంగాయి సాడువాలి పాల్గొన్నారు

సత్యగ్రహ మౌన దీక్షలో ఎమ్మెల్యే శ్రీధర్ బాబు

నవతెలంగాణ-మల్హర్‌రావు



గాంధీ భవన్ లో బీజేపీ కేంద్ర ప్రభుత్వం ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ పై అనుసరిస్తున్న రాజకీయ కక్ష సాధింపు చర్యలను నిరసనగా బుధవారం సత్యాగ్రహ మౌన దీక్ష చేపట్టారు. జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు హాజరై మాట్లాడారు. రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేన్నారు.రైతులకు బేడీలు వేసిన నీచ చరిత్ర బీఆర్ఎస్ పార్టీదేన్నారు.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు వక్రీకరించి ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేయడం సిగ్గుచేటన్నారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ -మహాముత్తారం

మహాముత్తారం మండలం లోని సబ్ స్టేషన్ ముందు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షు లు పక్కల సడవలి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేశారు. కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇస్తామని చెబుతున్నది బూటకం అని అన్నారు. రైతులకు కేవలం 10 గంటలు గానీ 12 గంటలు కరెంటు ఇస్తూ ప్రైవేటు విద్యుత్ సంస్థల నుంచి అత్యధిక ధరలకు కరెంటు కొనుగోలు చేస్తూ, కమీషన్లు కాజేస్తూ రైతుల్ని మోసం చేస్తు న్నాడని రేవంత్ రెడ్డి బయటపెట్టారన్నారు. ఇది జీర్ణించుకోలేని కెసిఆర్ రేవంత్ రెడ్డి మాటలు వక్రీకరించి తప్పుడు ప్రచారాలు చేయడం సరి కాదన్నారు. బీఆర్ఎస్‌కు ప్రజలే బుద్ధి చెప్తారని హె చ్చరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు పోలిస్ స్టేషన్‌కు తరలించారు. టీపిసిసి సభ్యులు బెల్లంకొండ కిష్టయ్య జిల్లా పరిషత్ ఫ్లోర్ లీడర్ జయశంకర్ జిల్లా లింగమల్ల శారదా దుర్గయ్య,ఎంపీపీ రత్నం సుభద్ర సడవలి, కో ఆప్షన్‌మెంబర్ నజీర్‌ఖాన్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ ముక్కెర రాజమల్లుగౌడ్, మండల ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశి రాజ్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి పక్కల రాజబాబు, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రాజయ్య పాల్గొన్నారు,

గణపురం : మండల మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ముందు బుధవారం కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు రేపాక రాజేందర్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. వైస్ ఎంపీపీ విడిదినేని అశోక్ మాట్లాడుతూ సత్యాగ్రహ దీక్ష నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే బీఆర్ఎస్ అనవసర రాద్ధాంతం చేస్తున్నారన్నారు తొమ్మిదిన్నరేళ్ల పాలనలో విద్యుత్ సంస్థలను రూ.60వేల కోట్ల అప్పుల్లో ముంచిన ఘనుడు సీఎం కేసీఆర్ అని ఎద్దేవా చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంపటి భువన సుందర్, మండల ప్రధాన కార్యదర్శి కన్నబోయిన కుమార్ సర్పంచులు మాద మమత సుధాకర్, గంద్ర ఆగమ రావు, ఒద్దుల విజయ అశోక్ రెడ్డి,గ్రామ కమిటీ అధ్యక్షులు ఓరుగంటి కష్ణ ధర్మరావుపేట సాయిలు, మైలారం భూక్య సమ్మయ్య అప్పయ్యపల్లి కొడారి రవి, మండల అధికార ప్రతినిధి మల్లికార్జున్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

చిట్యాల : కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులు సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మధువంశీ కృష్ణ అన్నారు. 24 గంటల విద్యుత్‌పై రేవంత్ వ్యాఖ్యలను వక్రీకరించడం సరికాదన్నారు. కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేస్తారని ముందస్తుగా కాంగ్రెస్ పార్టీ నాయకులను అరెస్టులు చేయించారన్నారు. అరెస్ట్ అయిన వారిలో మాజీ సర్పంచ్ చిలుకల రాయకోమురు,చిట్యాల ఎంపీటీసీ దబ్బెట అనిల్,కాంగ్రెస్ పార్టీ మండల యూత్ ఉపాధ్యక్షులు అల్లకొండ కుమార్, మండల యూత్ ఉపాధ్యక్షులు బొజ్జం వేణు, స్టూడెంట్ ఆర్గనైజర్ సకినాల రాకేష్, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

మొగుళ్ళపల్లి : కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న సత్యాగ్రహ దీక్షనుంచి ప్రజల దష్టిని మరల్చేందుకు బిఆర్ ఎస్ ప్రభుత్వం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పై చేస్తున్న కుట్రలకు నిరసనగా మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ ముందు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మొగుళ్ళపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ ఆఫీస్‌ను ముట్టడించి పెద్ద ఎత్తున నిరసన చేపట్టి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బండి సుదర్శన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు పడిదల ప్రకాష్ రావు, మండల అధికార ప్రతినిధి నీరటి మహేందర్, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు మల్సాని రాజేశ్వర్ రావు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోల్నేని లింగారావు, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు నడిగోటి రాము పాల్గొన్నారు.

కాటారం : సీఎం కేసీఆర్ అన్ని విధాలుగా రైతుల మోసం చేసుకున్నారని కాటారం మండలం అధ్యక్షులు వేమునురి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీపీ పంత కాని సమ్మయ్య అన్నారు. టీపీసీసీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం మండల కేంద్రంలోని సబ్ స్టేషన్ ఎదుట సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్య, వైస్ ఎంపీపీ తిరుమల తిరుపతి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, జాడి మహేశ్వరి, తదితరులు ఉన్నారు

మల్హర్‌రావు : ఉచిత కరెంటు ఇచ్చింది, తెచ్చింది కాంగ్రెస్ పార్టీని ఎంపిపి చింతలపల్లి మల్హర్ రావు,భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షుడు దండు రమేష్,మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య అన్నారు. మండల కేంద్రమైన తాడిచెర్ల సబ్ స్టేషన్ ముందు ఆందోళన, నిరసన చేపట్టారు. సింగిల్ విండో డైరెక్టర్ ఇప్ప మొండయ్య, తిరుపతి రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, ఎంపిటిసి ఏనుగు నాగరాని లక్ష్మీ నారాయణ,కొండ రాజమ్మ, కేశరపు చెంద్రయ్య, ఉపసర్పంచ్ చెంద్రయ్య పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రేవంత్ దిష్టిబొమ్మ దహనం



నవతెలంగాణ-మల్హర్‌రావు

ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన నేపథ్యంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ,మంథని మాజీ ఎమ్మెల్యే ల్, పెద్దపల్లి జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్, భూపాలపల్లి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ జక్కు హర్షిణి ఆదేశాల మేరకు మండల కేంద్రమైన తాడిచెర్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. సర్పంచ్ సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, కాళేశ్వరం దేవస్థాన డైరెక్టర్ బండి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాటారం : మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ చేసిన వ్యాఖ్యలు నిరసనగా ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఏడు గంటలు మాత్రమే కరెంటు ఇచ్చి రైతులను ఇబ్బంది పెట్టి ఎంతో మంది రైతులను బలితీసుకున్నది కాంగ్రెస్ పార్టీ కాదా అని రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు నుండి నేటి వరకు రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్ కి దక్కుతుందని అన్నారు. పీఏసీఎస్ చైర్మన్ చల్లా నారాయణరెడ్డి, రైతు బంధు అధ్యక్షులు కుడుదుల రాజబాబు, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు భూపెల్లి రాజు, మండల ప్రధాన కార్యదర్శి జోడు శ్రీనివాస్, స్వామి, బొడ్డు రాజబాబు, గాలి సడవలి, ఐలి రాజబాబు, మండల లక్ష్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మహాముత్తారం : మహాముత్తరం మండలం యామన్‌పల్లి ప్రధాన కూడలిలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు కాల్వచర్ల రాజు ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే శ్రీధర్ బాబు, దిష్టి బొమ్మలను బీఆర్ఎస్ మండల నాయకులు దహనం చేశారు. రైతు బంధు మండల అధ్యక్షులు మార్కా రాము గౌడ్ , మాజీ జెడ్పీటీసీ మందాల రాజిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ సోమ శాంత కుమార్, కాటారం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాధారపు స్వామి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు లింగమల్ల రమాదేవి, మండల యూత్ అధ్యక్షులు జైపాల్ నాయక్, జగన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ఏటూరునాగారం ఐటీడీఏ : రాష్ట్రంలో రైతులందరికి కేసీఆర్ ప్రభుత్వం 24 గంటల పాటు ఉచిత విద్యుత్‌ను అందజేస్తుంటే కాంగ్రెస్ పార్టీకి చెందిన పీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి కేవలం మూడు గంటల ఉచిత విద్యుత్ సరిపోతుందని అనడం సరికాదని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గర్దాసి సునీల్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రాంతంలో రేవంత్‌రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా పార్టీ ఆధ్వర్యంలో గంటల పాటు ధర్నా నిర్వహించారు. రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ ను దగ్ధం చేసేందుకు ప్రయత్నించగా పోలీసులు అడ్డుకొని దిష్టిబొమ్మను లాకెళ్లారు. ఎంపీపీ అంతటి విజయ నాగరాజు, సర్పంచ్ ఈసం రామ్మూర్తి, మల్లారెడ్డి, అల్లి శ్రీను, ఖాజాపాషా, చంద్రబాబు, సప్పిడి రాంనర్సయ్య ముత్తేష్, సురేష్, చిన్ని, బట్టు రమేష్, తిరుపతమ్మ పాల్గొన్నారు.



మహదేవపూర్ : రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ రైతులకు 3 గంటల విద్యుత్ చాలంటు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మహాదేవ పూర్‌లో బీఆర్ఎస్ నాయకులు బుధవారం రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. మండల నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

వాజేడు: 24 గంటల ఉచిత కరెంట్ పై రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ వాజేడు మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. మండల అధ్యక్షులు పెనుమల్లు రామకష్ణారెడ్డి పాల్గొని



రేవంత్‌రెడ్డి నిజ స్వరూపం బయటపడింది

నవతెలంగాణ-చిట్యాల

రైతుల ద్రోహి రేవంత్ రెడ్డి నిజ స్వరూపం బయటపడిందని ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని నైన్ పాక గ్రామంలో ప్రధాన కూడలి వద్ద తెలంగాణ కాంగ్రెస్ చీఫ్ రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. బీఆర్ఎస్ నాయకులు రైతులతో పాల్గొన్న గండ్ర వెంకటరమణారెడ్డి మాట్లాడారు. రాష్ట్రంలో 24 గంటల నాణ్యమైన విద్యుత్ అందిస్తున్న రైతులకు అవసరం లేదని, కేవలం ముడుగంటల విద్యుత్ చాలు అని రేవంత్ తన అక్కసువెళ్లగక్కడం సరికాదన్నారు. ఇందుకు తెలంగాణ రైతులంతా కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి రావడానికి కాంగ్రెస్ నేతలు ఢిల్లీ నాయకత్వాన్ని రప్పించి డిక్లరేషన్ అని చెప్పి రైతుల పాలిట శాపంగా చేస్తున్న హామీలను రైతాంగం తిప్పికొడుతుందన్నారు. జెడ్పిటిసి సాగర్ రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు మడికొండ రవీంద్రరావు, పీఏసీఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.



మాట్లాడారు. రైతులను చిన్నచూపు చూసే కాంగ్రెస్ పార్టీని బొందపెట్టాలన్నారు.



బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా రాస్తారోకో..

తాడ్వాయి : రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని163 జాతీయ రహదారి పై ధర్నా రాస్తారోకో చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది అన్నారు. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. రాబోయే రోజుల్లో రైతు వ్యతిరేక నాయకులకు బుద్ధి చెప్పాలి అన్నారు. మండల ప్రధానకార్యదర్శి పోగు నాగేష్, మండల ఉపాధ్యక్షులు చల్ల రజినీకార్ రెడ్డి,మండల మహిళ అధ్యక్షురాలు సోమా నాగమ్మ, ఉపసర్పంచ్ ఆలేటి ఇంద్రారెడ్డి, బిఆర్ఎస్ వై ములుగు జిల్లా ఉపాధ్యక్షులు డ్యాగాల సలెందర్,మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహనరావు , బండారి చంద్రయ్య, గ్రామకమిటి అధ్యక్షులు కోర్నిబెల్లి శేషగిరి,గజ్జెల సమ్మయ్యసీనియర్ నాయకులు పత్తి గోపాల్ రెడ్డి, ఆలేటి జైపాల్ రెడ్డి,మహిపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



వాడీ వేడిగా జడ్పీ సర్వసభ్య సమావేశం

ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా చూడాలి : జడ్పీ చైర్మన్

నవతెలంగాణ - ములుగు



ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ ములుగు జిల్లాకు కోట్ల రూపాయల నిధులను వెచ్చిస్తూ అభి వృద్ధికి బాటలు వేస్తున్నారని జిల్లాలోని అధికారుల తీరు సంక్షేమ పథకాలను విజయవంతంగా, పారదర్శకంగా ప్రజల్లోకి తీసుకెళ్తూ అభివద్ధి సంక్షేమాన్ని ప్రజలకు అందించడంలో వారథులుగా పనిచేస్తూ ప్రభుత్వానికి చెడ్డ పేరు రాకుండా ఉండాలని జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అన్నారు. బుధవారం దివంగత జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ కు జడ్పీ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రారంభానికి ముందు సభా సభ్యులు, అధికారులు అందరితో కలిసి ములుగు జడ్పీచైర్మన్ బడే నాగజ్యోతి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ములుగు జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి అధ్యక్షతన సమావేశం వాడి వేడిగా జరిగింది. నీటి పారుదలవైద్య ఆరోగ్య జిల్లా విద్యా రంగం ,ట్రైబల్ వెల్ఫేర్ ,జిల్లా వ్యవసాయశాఖ ఆర్అండ్ బి, భూగర్భ గనులు, బిసి వేల్ఫేర్, విద్యుత్, ఉద్యానవన, మిషన్ భగీరథ ,వెటర్నరీ,ఫిసరీస్, ఎక్సైజ్ , సెర్ప్, జిల్లా పంచాయితి, మైనార్టీసంక్షేమం తదితరుల శాఖల ప్రగతి నివేదికలపై చర్చ జరిగింది. నీటి పారుదలశాఖ తరపున ఇఇ అప్పలనాయుడు ఈసమావేశానికి హాజరై ప్రగతి నివేదిక తెలిపారు. ఏటూరు నాగారంలో గతంలో వచ్చిన వరదల మూలంగా ముప్పు కరకట్ట నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. జిల్లా విద్యా శాఖ తరపున జిల్లా అధికారి పాణిని పాల్గొనగా గోవిందరావుపేట, మంగపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై స్థాన చలనం కల్పించడం జరగుతుందని, ఎవరిని అడిగి ఈ డిప్యూటేషన్లు ఇస్తున్నారని స్థానిక ప్రజా ప్రతినిధులను సమాచారం అందించాల్సిన అవసరం లేదా అని గోవిందరావుపేట ఎంపిపి సూడిశ్రీనివాస్ రెడ్డిని అడిగారు. కాగా సభా సభ్యులు ఫైర్ అయ్యారు. సర్వ శిక్షా అభియాన్ లో భాగంగా ఎమ్మార్పీఉద్యోగులకు మూడు నెలల నుండి జీతాలు అందని విషయం గురించి సభా సభ్యులు తమ దష్టికి ఈవిషయం ఉద్యోగులు తీసుకవచ్చారని ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఏం చేస్తున్నారంటూ మందలించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరపున అల్లం అప్పయ్య హాజరై ప్రగతి నివేదిక తెలుపగా ఇందులో భాగంగా జిల్లాలో మలేరియా వ్యాధి చాలా వరకు తగ్గిందని అన్నారు. అనంతరం ప్రభుత్వ కార్యక్రమాలపై చర్చించారు.వాజేడు మండలం పేరూరు గ్రామంలో 108 వాహనం ఒక్కటి ఏర్పాటుచేయాలని జడ్పీటిసి తల్లాడి పుష్పలత కోరారు. ప్రభుత్వానికి నివేదికపంపిస్తామని అల్లెం అప్పయ్య తెలిపారు. ములుగు జిల్లాఆసుపత్రి సూపరింటెండెంట్ సర్వసభ్య సమావేశానికి హాజరు కాలేదు. దీనిపై వివరణ ఇవ్వాలని సమావేశం నిర్వహించకుంటే ఆసుపత్రిలో రోగులు పడుతున్న ఇబ్బందులు అధికారుల దష్టికి ఏలాపోతాయని సభా సభ్యులు సీరియస్ అయ్యారు. అనంతరం అల్లం అప్పయ్య ఆసుపత్రి ఆర్ఎంఓ ప్రవీణ్ రెడ్డిని పిలిపించి వచ్చేసమావేశాలకు హాజరు అవుతారని వివరించారు. ఎటువంటి సమాచారం లేకుండా హాజరైన ఆ శాఖ అధికారిణి ఎప్డిఓ జోగేందర్‌ను పూర్తిసమాచారం లేకుండా సమావేశానికి ఎందుకు వచ్చారంటూ జడ్పీ చైర్ పర్సన్ బడే నాగజ్యోతి మందలించారు. జిల్లా పశు వైద్యశాఖ తరపున ఎడి శంకర్ హాజరై వచ్చేవారంలో చేపట్టనున్న గొర్రెల పంపిణీ కార్యక్రమం గురించి వివరించారు. జిల్లా వ్యవసాయశాఖ హైదర్ అలీ హాజరు అవ్వగా రైతువేదిలలో శిలా పలకాలుఏర్పాటుచేయాలని సభా సభ్యులు సూచించారు. ఎస్సీ కార్పొరేషన్ తరపున ఆ శాఖ ఎడి తుల రవి హాజరై ప్రగతి నివేదిక తెలిపారు. లబ్ది దారుల ఎంపిక పారదర్శకంగా జరుగాలని జడ్పీ చైర్ పర్సన్ సూచించారు. మిషన్ భగీరథ ఇఇ సుభాష్ , భూగర్భ గనుల శాఖ తరపున రాయల్టీ ఇన్స్ పెక్టర్ శంకర్, ఫిసరీస్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రతాప్, ఎలక్ట్రిసిటి డిఓ నాగేశ్వర్ రావు, ఆర్ అండ్ బి ఇఇ వెంకటయ్య, సెర్ప్ అదికారి శ్రీనివాస్ డిపిఓ వెంకయ్య, ఎక్సైజ్ సిఐ సుదీర్ కుమార్ తదితరులు సమావేశానికి హాజరై ప్రభుత్వ నివేదికలను వివరించారు.జడ్పీటిసిలు సకినాల భవాని, గై రుద్రమదేవి, పాయం రమణ, తల్లాడి పుష్పలత, తుమ్మల హరిబాబు, కరమ్ చంద్ గాంధీ, కోఆప్షన్ సభ్యులు వలి యాబీ, రియాజ్ మిర్జా, ఎంపిపిలు గండ్రకోట శ్రీదేవి, బుర్ర రజిత, గొంది వాణిశ్రీ, సూడిశ్రీనివాస్ రెడ్డి, జడ్పీ సిఇఓప్రసూన రాణి, వివిద శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరవధిక సమ్మె

నవతెలంగాణ - ములుగు

మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని,గ్రామ పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని,కనీస వేతనం చెల్లించాలి అని చేస్తున్న గ్రామపంచాయతీ ఉద్యోగుల నిరవధిక సమ్మె బుధవారం 7 వరోజు కొనసాగింది. జిల్లా జెఏసి చైర్మన్ రత్నం రాజేందర్ సమ్మె శిబిరాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ కార్మికులు సమ్మె చేస్తుంటే పిలిచి చర్చలు జరపాల్సిన ప్రభుత్వం పోటీ కార్మికులను పెట్టి సమ్మెను నీరుగార్చాలని ప్రయత్నం చేస్తున్నారని, అధికారులు ఆ ప్రయత్నం విరమించుకోవాలని అన్నారు. లేదంఏట పోటీ కార్మికులను అడ్డుకుంటామని అన్నారు. జీఓ 51 సవరించి మల్టిపర్పస్ విధానం రద్దు చేయాలని అన్నారు. కారోబార్, బిల్ కలెక్టర్ లకు అసిస్టెంట్ కార్యదర్శి లుగా అర్హులందరికీ ప్రమోషన్ కల్పించాలి, ఇన్సూరెన్స్, ప్రమాద భీమా 10 లక్షల వరకు పెంచాలని, గ్రామ పంచాయతీ సిబ్బందికి పిఎఫ్ ,ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. బకాయి వేతనాలు తక్షణమే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు ఓరుగంటి రఘు, సాంబయ్య, సదయ్య,సుధాకర్, భద్రమ్మ, రామకష్ణ, సురేందర్, అశోక్, రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.

మల్హర్‌రావు: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీ సిబ్బంది జెఏసి ఆధ్వర్యంలోచేస్తున్న నిరవధిక సమ్మెకు బీఎస్పీ మండల అధ్యక్షులు గుగ్గీల రాజకుమార్ సంఘీభావం, మద్దతు ప్రకటించారు. ముఖ్య అధితిగా విచ్చేసిన మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి కందుగుల రాజన్న మాట్లాడారు. సిబ్బందికి తమ పూర్తి మద్దతు ఉంటుందన్నారు. బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి రాగానే మొట్టమొదటి సంతకం గ్రామపంచాయతీ, పారిశుద్ధ్య కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి గౌరవవేతనం అందిస్తామని అన్నారని పేర్కొన్నారు. మండల నాయకులు నక్క మహేష్ తదితరులు పాల్గొన్నారు



గణపురం : గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని బుధవారం జీపీ సిబ్బంది డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ ఉద్యోగులు చేసిన సమ్మె ఏడవ రోజుకు చేరుకుంది. మండల గౌరవ అధ్యక్షులు కర్న రాజమౌళి మండల అధ్యక్షులు చెప్యాల వేణు, వైస్ ప్రెసిడెంట్ పెంతలా శ్రీను, కోశాధికారి పొదిల్లా శివ శంకర్, కారోబార్లు శివుడు రంజిత్ మద్దెల రాజు, ప్రశాంత్, తిరుపతి, చంద్రమౌళి, రమేష్, తదితరులు పాల్గొన్నారు

ఏటూరునాగారం ఐటీడీఏ : గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మల్టిపర్పస్ వర్క్స్ 51 జీఓను వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జీపీ కార్మికులు చెప్పటిన సమ్మె 7వ రోజుకు రావడంతో కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించకుంటే సమ్మె ఉధృతం చేస్తామని అన్నారు. బ్లాక్ కాంగ్రెస్, అసెంబ్లీ ఇన్‌చార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, వార్డు సభ్యులు మానస, హన్మంతు, నాయకులు రాధిక, ఎల్లయ్య, దేవేందర్, లాలయ్య నర్సింగరావు, కొప్పుల శ్రీను, గౌస్, రమేష్, ఖలీల్, జీపీ కార్మికులు పాల్గొన్నారు.

వాజేడు : పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి తడికల శివకుమార్ అన్నారు. ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రంలో ఏడు రోజులుగా సమ్మె చేస్తున్న పంచాయతీ కార్మికులకు బుధవారం మండల నాయకులతో కలిసి మద్దతు తెలిపారు. వారి న్యాయమైన డిమాండ్లను అంగీకరించకపోతే సమ్మెకు మద్దతుగా నిలబడి ఉధృతం చేస్తామని హెచ్చరించారు. పార్టీ భద్రాచలం నియోజకవర్గ ఇన్చార్జి కుమ్మరి రాంబాబు, సోషల్ మీడియా ఎస్‌డిసి రాష్ట్ర కమిటీ సభ్యులు జనగం కేశవరావు, బీఎస్పీ సీనియర్ నాయకులు నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు

కాటారం : రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు ప్రదర్శిస్తున్న నిరసన నిరవధిక దీక్ష బుధవారంతో 7వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా కాటారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్మికులు వినూత్నంగా చుక్కలు తీసేసి అర్ధ నగ్న ప్రదర్శించి నిరసన తెలిపారు. కారోబార్లు శ్రీనివాస్, మెండ మల్లేష్, కొండయ్యలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రవి, లక్ష్మీనారాయణ శశి కుమార్ ,మహిళా కార్మికులు తదితరులు పాల్గొన్నారు..



పోడు పట్టాల పంపిణి చరిత్రాత్మకం : సర్పంచ్

నవతెలంగాణ -మహాముత్తారం

పోడు భూముల సమస్యకు సీఎం కేసీఆర్ శాశ్వత పరిష్కారం చూపారని, గిరిజనులకు భూ హక్కు పత్రాలు అందజేసి వారి జీవితాల్లో వెలుగులు నింపారని జీలపల్లి సర్పంచ్ కొడపర్తి మల్లిక సత్యనారాయణఅన్నారు.బుధవారం మహ ముత్తారం మండలంలోని జీలపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ ఆధ్వర్యంలో పోడు పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ.. దేశం లో ఎక్కడ లేనటువంటి గిరిజన ఆదివాసులకు పోడు భూములకు పట్టాలు ఇచ్చి తెలంగాణ రైతులను రారాజు ను చేసిన గొప్ప మహానుభావుడు సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని అన్నారు. పోడు పట్టాలు అందిన వారికి వారి అకౌంట్లో రైతు బంధు కూడా జమవుతుందని అన్నారు.పోడు పట్టాదారులు సర్పంచ్ కు , వార్డు సభ్యులకు స్వీట్లు పంచి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు , రైతులు కొడిపే రాజు, సిగినేని కష్ణం రాజు, కోడి బుచ్చమ్మ తోర్రం కిష్టయ్య అసోదుల అర్జయ్య, చిడెం వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ- కాటారం

కొత్తపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ, రైతు కమిటీ, మైనార్టీ కమిటీలను సర్పంచ్ అజ్మీర రఘురాం నాయక్ అధ్యక్షతన ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షులుగా దాసరి సదయ్య గౌడ్, ఉపాధ్యక్షులుగా బద్ధి సాంబయ్య, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర్ తిరుపతి, కోశాధికారిగా పాగే ప్రేమ్ కుమార్, సంయుక్త కార్యదర్శిగా సుందిళ్ల పులేందర్, గ్రామ రైతు కమిటీ అధ్యక్షులుగా చల్లా రత్నాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా బొక్కల శ్రీనివాస్, చూడ మల్లారెడ్డి,పోషన్న, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర చందర్, కార్యదర్శిగా అజ్మీర రాజు, సంయుక్త కార్యదర్శి ఉదయ్ కోశాధికారిగా శంకర్, మైనార్టీ కమిటీ అధ్యక్షులుగా అబ్దుల్ మజీద్, ఉపాధ్యక్షులుగా ఎస్కే ఇమామ్ సహాబ్, ప్రధాన కార్యదర్శిగా మహమ్మద్ నయీమ్ పాషా, సంయుక్త కార్యదర్శిగా మహమ్మద్ కాజా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో కాటారం వైస్ ఎంపిపి చీర్ల తిరుమల - తిరుపతి రెడీ,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గద్దల రమేష్, కొత్తపల్లి ఎంపీటీసీ హాట్కర్ రూప - ఓంసింగ్,తేజవత్ సుశీల,కొత్తపల్లి గ్రామ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు చిట్యాల చంద్రయ్య,తోడే మాధవ రెడ్డి,పాగే చంటి,ఉప్పుల లక్ష్మయ్య,దాసరి సత్యం,గొడిషెల శ్రీనివాస్, ఎల్లంకి వెంకన్న,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చిలుముల అశోక్,సుందిళ్ళ ప్రభుదాస్,జాడి వినోద్ కుమార్,గంగారాం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కనకం రాకేష్,కొత్తపల్లి యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిట్యాల చిరంజీవి పాల్గొన్నారు.

శ్రమ దోపిడీ చేస్తున్న ప్రభుత్వం : జంపాల రవీందర్

నవతెలంగాణ - ములుగు

తెలంగాణ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మె ,బుదవారం కు మూడవరోజు చేరింది. ఈరోజు సమ్మెలో భాగంగా ములుగు జిల్లా కేంద్రంలో ,ర్యాలీ నిర్వహించి డాక్టర్ బిఆర్, అంబేద్కర్ కి, వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా పాల్గొన్న సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంపాల రవీందర్ మాట్లాడుతూ మూడు రోజులుగా పాఠశాలలలో వంటలు బందు చేసి సమ్మె చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం సోచనీయమైన విషయం అన్నారు. మేమేదో గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు అన్నారు, గౌరవ ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటించిన ప్రకారం జీవో నెంబర్ 8 విడుదల చేసి నేటికీ ఐదు నెలలు కావస్తున్నా పెంచిన వేతనాలను చెల్లించడం లేదు అన్నారు. అలాగే వంట కార్మికులకు పెండింగ్ బిల్లులు చాలా ఉన్నవి, అవి వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.కానీ ఎంఈఓ, డిఇఓ లు బిల్లులు మొత్తం చెల్లించినాము కానీ అవి ఎస్టీఓలలో ఉన్నవి అంటున్నారని, ఇది 9 నెలలుగా జరుగుతున్న తతంగం మని, ఎస్టిఓ తో సంబంధం లేకుండా వెంటనే వంట కార్మికుల ఖాతాలలో జమ అయితేనే బిల్లులు వచ్చినట్లని అన్నారు. అలాగే వంట సరుకులు, కోడిగుడ్లు, వంట గిన్నెలు, గ్యాస్లు, తదితరవి ప్రభుత్వమే సరఫరా చేస్తామని ప్రకటించడం జరిగినది, కానీ నేటికీ అమలు జరగడం లేదు అన్నారు. అందుకే ప్రభుత్వం వెంటనే స్పందించి పెంచిన వేతనాలను, పెండింగ్ బిల్లులను, వెంటనే అందించాలని, అలాగే పిఎఫ్ , ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలని ,యూనిఫామ్ అందించాలని, అక్రమ తొలగింపులను నిలుపుదల చేయాలని, హెల్త్ కార్డులు అందించాలని, నియామక పత్రాలు అందించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు అందేవరకు సమ్మె కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు బండి నరసయ్య, సంఘం జిల్లా అధ్యక్షురాలు



సామల రమ, జిల్లా ప్రధాన కార్యదర్శి గున్నాల రాజకుమారి , జనగాం శోభ,మండలాల అధ్యక్షులు సరోజన ,ఉమా, ఫర్వీణ, పోచమ్మ ప్రమీల, రమణ, శ్రీనివాస్, రవీంద్ర,సరిత, భారతి,యమలీల,అనసూర్య,వినోధ,విజయ,కమల, లక్ష్మి,రాధ,లలిత,శోభ, రాణి, తదితరులు పాల్గొన్నారు.

కేవీఆర్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొడకండ్ల

ఉమ్మడి వరంగల్ డిసిసిబి వైస్ చైర్మన్ కుందూరు వెంకటేశ్వర్‌రెడ్డి జన్మదిన వేడుకలను పురస్కరించుకొని బుధవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ఆవరణలో బీఆర్ఎస్ శ్రేణులు కేక్ కట్ చేసి ఆయన జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీలలో సైడ్ డ్రెయినేజీలు నిర్మించాలి

నవతెలంగాణ-గార్ల

గ్రామాలలో సైడ్ డ్రెయినేజీ లు లేకపోవడం వలన భారీ వర్షాలకు వరదనీరు నేరుగా రోడ్డుపై నుంచి ఇళ్లలోకి ప్రవహిస్తుందని సైడ్ డ్రెయినేజీలను వెంటనే నిర్మాణం చేపట్టాలని బిఎస్ పి పార్టీ మండల అధ్యక్షుడు అజ్మీర వెంకన్న డిమాండ్ చేశారు. మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో బిఎస్ పి పార్టీ నాయకుల బృందం బుధవారం పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. గ్రామపంచాయతీలలో డ్రైనేజీ కాలువలు, బీటీ రోడ్లు పూర్తి స్థాయిలో లేకపోవడం వలన వరదనీరు ఇండ్లలో ప్రవహిస్తుందని ప్రజలు స్వయంగా చెప్పడం బాధాకరమని అన్నారు. తక్షణమే అధికారులు,ప్రజాప్రతినిధులు సైడ్ డ్రెయినేజీ ల నిర్మాణానికి కృషి చేయాలని డిమాండ్ చేశారు.ఈకార్యక్రమం లో బహుజన సమాజ్ పార్టీ నాయకులు మోహన్ నాయక్, అర్జున్, రవి తదితరులు పాల్గొన్నారు.

చినుకు పడితే.. చీకట్లే....

నవతెలంగాణ-దంతాలపల్లి



చిన్నపాటి వర్షం ఈదురు గాలులకే మం డలంలోని దొనకొండ గ్రామంలో విద్యుత్ సరపర వ్యవస్థ అస్తవ్యస్త మవుతుంది. విద్యుత్ తీగలకి అల్లుకున్న చెట్లు, విద్యుత్ స్తంభాలు నేలకొరగడం, వైర్లు తెగడం, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోవడం వంటి ఘటనలతో కొన్ని నెలల నుంచి గ్రామ సర్పంచ్ చొప్పరి ఉప్పలయ్య, గ్రామస్తులు, అధికారులకు విన్నవించిన కాని ఏమి పట్టనట్లు వ్యవహరిస్తూ ఎవరికి చెప్పుకున్నా మాకు భయం లేదు అన్నట్లు అధికారులు వ్యవహరిస్తున్న తీరుపై బుధవారం గ్రామ పంచాయతీలో గ్రామసభలు వెల్లబోసిన తీరు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చీకటిని పారదోలి వెలుగుని తీసుకువచ్చి చిరు గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చొప్పరి ఉప్పలయ్య, ఉప సర్పంచ్ సోమన్న, పంచాయతీ కార్యదర్శి విజయ్, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

టీఎస్ యుటిఎఫ్ పోరాట ఫలితమే సమస్యల పరిష్కారం

నవతెలంగాణ-తొర్రూరు

జూలై 20న హైదరాబాద్లో జరిగే చలో ఎస్ పి డి ఆఫీస్ ముట్టడిని విజయవంతం చేయాలని టీఎస్ యుటిఎఫ్ మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ మురళీకృష్ణ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక కేజీబీవీ పాఠశాలలో చలో ఎస్ పి డి కార్యాలయం విజయవంతం చేయాలని కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కేజీబీవీపీ ఏర్పడి న నాటి నుండి ఎన్నో సమస్యలు టీఎస్ యుటిఎఫ్ పోరాటం చేయడం ద్వారానే పరిష్కారమయ్యాయని, అదేవిధంగా ముఖ్యంగా కేజీబీవీ, యు ఆర్ ఎస్, ఎస్ ఎస్ సిబ్బందికి బేసిక్ పే ఇవ్వాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని మరియు ఇతర ముఖ్యమైన సమస్యలను పరిష్కరించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఇందులో భాగంగానే జిల్లా కేంద్రాల్లో మే 23 రోజు ర్యాలీలు, నిరసనలు చేపట్టడం జరిగింది అని , అయినా కూడా సమస్యల పరిష్కారం కాలేదు అన్నారు. సమస్యల పరిష్కారంలో విద్యా శాఖ విఫలం చెందిన సందర్భంలో జూలై 20న చలో ఎస్ పి డి ఆఫీస్ కార్యాలయ ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగింది అని మురళీకృష్ణ తెలిపారు.కేజీబీవీ ఉద్యోగులందరూ ఈ ముట్టడి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర సీనియర్ నాయకులు బి.నారాయణ, జిల్లా కార్యదర్శి కె బిక్షపతి, తొర్రూరు మండల అధ్యక్షులు ఈ రమేష్, మండల ఉపాధ్యక్షులు జి రంజిత్, ప్రధాన కార్యదర్శి డి యాకుబ్ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ ప్రభుత్వం అంతర్గత రోడ్లను పూర్తి స్థాయిలో నిర్మించి స్థానిక సంస్థలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తుందని సర్పంచ్ నూనావత్ జ్యోతి, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్, జడ్పీటీసి జాటోత్ ఝాన్సీ లక్ష్మీబాయిలు అన్నారు. మండలంలోని పినిరెడ్డిగూడెం గ్రామంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అంగోత్ బిందు సహకారంతో 5 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసి ధనియాకుల రాజకుమారి, ఉప సర్పంచ్ సిహెచ్. ఎల్లయ్య, వార్డు సభ్యురాలు బి.ఝాన్సీ, గ్రామపెద్దలు పి.శ్రీనివాస్, జి.సీతారాం, ఎం.నాగమణి, మండల బిఆర్ ఎస్ నాయకులు బి.మురళి, జి.కిషన్ తదితరులు ఉన్నారు.

కెనాన్ ఫొటో వర్క్ షాప్ సద్వినియోగం చేసుకోవాలి

మండల అధ్యక్షులు కడారి రమణ

నవతెలంగాణ-నెల్లికుదురు

కెనాన్ ఫోటోవర్క్ షాప్‌నీ ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సద్వినియోగం చేసుకోవాలని ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు కడారి వెంకటరమణ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో మానుకోట మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కెనాన్ ఫోటోగ్రఫీ వర్క్ షాప్ పోస్టర్ ఆవిష్కరణకు జిల్లాప్రధాన కార్యదర్శి బొమ్మూరు వెంకన్న చారి ముఖ్య అతిథిగా పాలొల్గొని ఆవిష్కరణ చేశారు. అధ్యక్షులు కడారి వెంకటరమణ మాట్లాడుతూఈనెల 19మహబూబాబాద్ లోని హర్ది గార్డెన్లో నిర్వహించే కెనాన్ కెమెరాలలో ఉన్న టెక్నాలజీ చెప్పా అటువంటి క్లాసులను ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈకార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు వేముల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దుబ్బాకుల వీరన్న, మండల కోశాధికారి సింగరం నాగేంద్ర ప్రసాద్, మండల ఉపాధ్యక్షుల ఎశ్రీకాంత్ సీనియర్ ఫోటోగ్రాఫర్ అండెం శ్రీధర్, వల్లపు నరేష్ నగేష్, నరసింహ, విశ్వనాథ్, అంజి,యాకుబ్, ప్రశాంత్, మానుకోట మండల అసోసియేషన్ అధ్యక్షులు దుగ్గి చెన్నయ్యలు తదితరులు పాల్గొన్నారు.

వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి రైతులకు మేలు

నవతెలంగాణ-గార్ల

మెట్ట పద్ధతిలో వరి విత్తనాలు వెదజల్లే పద్ధతి వరి సాగు విధానం వలన సాగు చేసే రైతులకు సాగు ఖర్చు తగ్గి పెట్టుబడి ఆదా అవుతుందని మండల వ్యవసాయ అధికారి కావటి రామారావు సూచించారు. మండలంలో మెట్ట పద్ధతి లో వరి విత్తనాలు వెదజల్లే పంటను క్షేత్ర స్థాయిలో బుధవారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధానం వలన వరి మడి పెంచాల్సిన అవసరం ఉండదని, సాధారణ నాటు పద్ధతి లో 20 కేజీల విత్తనాలు అవసరం అవుతుంది, ఈ విధానం లో కేవలం 10 కేజీల విత్తనాలు అవసరం అవుతాయని చెప్పారు. సమయం తక్కువ గా కూలీల అవసరం లేకుండా సరైన కలుపు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు.విత్తనాలు వెదజల్లిన రెండు రోజుల లోపు 1 లీటరు పిండి మెథాలీన్ అనే కలుపు మందును, 20 రోజుల తరువాత ట్రైయాఫమోన్ 20 శాతం, ఇథోసల్ఫ్యూరాన్ 10 శాతం, కౌన్సిల్ యాక్టివ్ 8 గ్రాముల మందును పిచికారీ చేయాలని సూచించారు. ఈ విధానంలో రైతుకు ఎకరానికి 6-7 వేల రూపాయలు ఆదా అవుతుందని, 15 రోజు ల ముందుగానే పంట కోతకు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎఇవో కిరణ్, రైతులు వెంకటేశ్వర్లు, కె.బాల తదితరులు ఉన్నారు.

సిరి కుటుంబానికి జెడ్పీ చైర్మెన్ పరామర్శ

నవతెలంగాణ-బయ్యారం

మండలంలోని బాల్యతండాలో బీఆర్ఎస్ నాయకులు అజ్మీరా కుమార్ అన్న అజ్మీరా శిరి అనారోగ్యంతో చనిపోవడంతో వారి పార్థివ దేహానికి మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ బిందునాయక్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి జర్పుల కవిత-శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి అంగోత్ కాంతి, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు అజ్మీరా దేవోజీ, వార్డు సభ్యులు జర్పుల లలిత-రాము, నాయకులు గుగులోత్ రమేష్, చిరంజీవి, బానోత్ మంత్రియ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన తినుబడారాలను అందించాలి

సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి

నవతెలంగాణ- బచ్చన్నపేట

నాణ్యమైన తినుబండాలను అందించాలని సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస బ్యాంక్ ప్రక్కన లక్ష్మీనరసింహ బేకరీ స్టోర్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలోని ప్రజలకు నాణ్యమైన తినుబండాలను అందించాలని ఆయన కోరారు. ఈకార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, బచ్చన్నపేట ఎంపీటీసీ నల్లగోని పుష్ప బాలెక్షన్ గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుర్రపు బాలరాజు, ఉప సర్పంచ్ కొండ హరికిషన్, నాయకులు వేముల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల డిమాండ్లు పరిష్కరించాలి





నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమ్మె బుధవారంతో 7వరోజుకు చేరింది. ఈసందర్భంగా బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి పూంద్రు నవీన్‌రెడ్డి మద్దతు తెలిపి, కార్మికులనుద్దేశించి మాట్లాడారు. సమస్యల పరిష్కారానికి నిరవధిక సమ్మె తలపెట్టిన కార్మికులందరికీ భారతీయ జనతా యువ మోర్చా పూర్తి మద్దతు ఉంటుందని అన్నారు. సిబ్బందిని తక్షణమే క్రమబద్ధీకరించాలని, గౌరవ వేతనం రూ. 19వేలు, ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కారోబార్, బిల్ కలెక్టర్లను, సహాయక కార్యదర్శిగా నియమించాలని, జీవో 51 సవరిస్తూ, మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. సమ్మెపై తక్షణమే సీఎం కేసీఆర్ స్పందించాలని అన్నారు. నియోజకవర్గం అభివృద్ధిలో నాలుగో స్థానమని చెపుతున్న సంబధిత శాఖా మంత్రి, ఎమ్మెల్యే, కార్మికుల పక్షాన నిలిచి సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జీపి కార్మికులు గుర్రం లాజర్, రాజు, బండ బాలనరసింహ, రావుల జగన్నాథం, చిరంజీవి, రాజు పెద్దులు, స్వరూప, కోమల, తదితరులు పాల్గొన్నారు.

సమ్మెకు సంఘీభావం తెలిపిన సర్పంచ్‌లసంఘం

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామపంచాయతీ పరిధిలో పనిచేస్తున్న జిపి సిబ్బంది సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సర్పంచ్‌లఫోరం మండల అధ్యక్షుడు భీముడునాయక్. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకటరెడ్డిలు అన్నారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీల సిబ్బంది నిరసన బుధవారం నాటికి ఏడవ రోజు కు చేరిన సందర్భంగా సంఘీభావం తెలిపే వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ వ్యవసాయం మార్కెట్ వైస్ చైర్మన్ కసరమైన విజయ్ యాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు గాయపు జైపాల్ రెడ్డి, కొమ్ము అనిల్, జ్యోతి, శ్రీనివాస్, పద్మ సాయిలు నాయకులు నితిన్, సుధాకర్, కారవబాల సంఘం జిల్లా మండల నాయకులు దుబార్ల సాయిలు, దర్శనం రాము, నల్లబెల్లి రవి, రమేష్, వెంకన్న, బెజ్జం కృష్ణ బండారి రాములు, జిల్లా వెంకటమ్మ ఏర్పుల ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

దేవరప్పులలో..

గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె ఏడో రోజుకు చేరుకున్న సందర్భంలో రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు అర్ధనగ్న ప్రదర్శన బుధవారం మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో చేపట్టారు .ఈ సందర్భంగా గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ యూనియన్ కార్మికుల జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్న సమ్మెలో పాల్గొని సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో అ సంఘం మండల అధ్యక్షుడు బస్వ రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి సంగీ కరుణాకర్, ఉపాధ్యక్షులు, గుడిశాల సోమయ్య, కొంగరి సుధాకర్, ధరావత్ రమేష్, సహాయ కార్యదర్శిలు, కారుపోతుల శంకర్, గుగులోతు రమేష్, బాషిపాక ఎల్లయ్య, బాషిపాక లక్ష్మి, కోశాధికారి ఎడవెల్లి వెంకటరెడ్డి, సహాయ కోశాధికారి గనగాని ఉప్పలయ్య , సోషల్ మీడియా కోఆర్డినేటర్ పైండ్ల వెంకటరమణ, కార్యవర్గసభ్యులు వారాల సోమరాజు, జోగు ఎల్లయ్య, ఉప్పుల ఐలయ్య, జోగు కలమ్మ బానోతు సైదులు, జాటోతు బుచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

కొడకండ్లలో..

గ్రామపంచాయతీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన రిలే నిరాహార దీక్ష బుధవారం నాటికి ఏడవ రోజు చేరుకుంది. ఏడవ రోజు గ్రామపంచాయతీ కార్మికులు గ్రామపంచాయతీ ఉద్యోగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్ధనగ్న ప్రదర్శన చేపట్టారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ ఉద్యోగుల మండల సంఘం అధ్యక్షులు వెంకటేశ్వర్లు కార్యదర్శి యాకన్న, వివిధ గ్రామాలకు చెందిన పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ సంఘీభావం

నవతెలంగాణ- కొడకండ్ల

గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగులు చేపట్టిన రిలే నిరాహార దీక్ష ఏడవ రోజు చేరడంతో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సురేష్ నాయక్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్య కాకుండా ప్రభుత్వ ఉద్యోగులకు తెలంగాణ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో కాంగ్రెస్ పక్షాన గ్రామపంచాయతీ కార్మికుల సమస్య పరిష్కారం కోసం పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

సీఐటీయూ మద్దతు

బచ్చన్నపేటలో

గ్రామపంచాయతీ ఉద్యోగులు తమ హక్కులను సాధించడానికి చేస్తున్న నిరసన కార్యక్రమాలకు సిఐటీయు సంపూర్ణ మద్దతు తెలుపుతుందని. జనగామ జిల్లా కార్యవర్గ సభ్యులు గొల్లపల్లి బాపరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయం ఆవరణలో సఫాయి కార్మికులు చేపడుతున్న నిరసన కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన కనీస వేతనం చెల్లించడంలో ప్రభుత్వం విఫలమైందని రోజువారి పరిసరాల శుభ్రత చేయడంలో నిమగ్నమైన సఫాయి కార్మికుల నిరసన స్వచ్ఛమైనదని దీనికి ప్రభుత్వం చేయూతనందించాల్సింది పోగా వెట్టిచాకిరీ చేపిస్తూ సఫాయి కార్మికులను చిన్న చూపు చూస్తుందన్నారు. ఇప్పటికైనా వారు చేస్తున్న నిరసనను పరిగణలోకి తీసుకొని కనీస వేతనం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. లేనియెడల ప్రభుత్వంపై ఆందోళన చేపట్టాల్సిన అవసరం ఉంటుందని ఈసందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వీరి వెంట సిపిఎం మండల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో





వెల్లువెత్తిన నిరసనలు.. దిష్టిబొమ్మల దగ్ధం

నవతెలంగాణ-బయ్యారం

రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అమెరికాలో చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటి శాఖ మంత్రి కెటిఆర్, ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ పిలుపు మేరకు బుధవారం మండలంలో వైస్ ఎంపీపీ, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు తాత గణేష్ ఆధ్వర్యంలో మహబూబాబాద్ - ఇల్లందు జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతన్నకి 24 గంటలు ఉచిత విద్యుత్ వద్దు అంటూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన నేపథ్యంలో మండల కేంద్రంలోని మెయిన్‌రోడ్డు జాతీయ రహదారి పై నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, రైతుబంధు మండల అధ్యక్షుడు రేఖఉప్పలయ్యయాదవ్, రైతుబంధు జిల్లా నాయకులు కొండ్రెడ్డి సోమిరెడ్డి, బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు బానోత్ లక్ష్మణ్ నాయక్, యూత్ ఉపాధ్యక్షులు, ప్రచార కార్యదర్శి రేపాకుల వెంకన్న, ఎస్టీ సేల్ మండల అధ్యక్షుడు ఇస్లావత్ వీరన్న, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు చెరుకుపల్లి రవి, ఎంపీటీసీలు, సర్పంచులు, యూత్ నాయకులు మండల నాయకులు రైతులు, బీఆర్ఎస్ కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గార్లలో: రైతులకు ప్రభుత్వం 24 గంటల పాటు అందిస్తున్న ఉచిత విద్యుత్ దండగ అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు సరైనవి కావని వెంటనే రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్ నాయక్, ఎంపిపి మూడ్ శివాజీ చౌహాన్ లను డిమాండ్ చేశారు. ఉచిత విద్యుత్ పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బిఆర్ ఎస్ పార్టీ అధ్వర్యంలో గార్ల, శేరిపురం, పోచారం గ్రామాలలో రైతు వేదికల ముందు రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మల ను బుధవారం దహనం చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ లు డి.సక్రు, ఆర్.శంకర్,బి.మోతీలాల్,బి.శ్రీను,కో- అప్షన్ సభ్యులు ఖదీర్,నాయకులు బి.మురళి,మీగడ శ్రీనివాస్,యం.సైదయ్య, గణేష్,రాంజీ,షఫి,భాస్కర్ రావు,ఉమేష్, ఉత్తరయ్య,వి.వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

పాలకుర్తిలో..

తెలంగాణ పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలు తెలంగాణ రైతాంగాన్ని అవమానపరిచే విధంగా ఉన్నాయని ఆయన వెంటనే రైతులకు క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు డిమాండ్ చేస్తూ బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో రాస్తారోకో నిర్వహించిన అనంతరం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలోజడ్పీటీసీ పుస్కూరి శ్రీనివాసరావు, పాలకుర్తి సహకార సొసైటీ చైర్మన్ బొబ్బల అశోక్ రెడ్డి, రైతుబంధు సమితి మండల కన్వీనర్ వీరమనేని యాకాంతరావు, ఐలమ్మ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి.మదార్, కొడకండ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవరావు, దేవా నాయక్, ఎంపీటీసీ ఎడవల్లి పురుషోత్తం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు ధారావత్ యాకుబ్ నాయక్, మూల మధు, తాడెం రవి, కడుదుల కర్ణాకర్ రెడ్డి, ఎడవెల్లి రమేష్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వామపక్ష విద్యార్థి సంఘాల అధ్వర్యంలో..

బంద్ సక్సెస్

నవతెలంగాణ-గార్ల

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పీడిఎస్ యూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన విద్యా సంస్థల బంద్ విజయవంతం అయింది. ఈ సందర్భంగా మండల కేంద్రంలో విద్యార్థులు తరగతులను బహిష్కరించి వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రం లో భారీ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా అయా సంఘాల జిల్లా నాయకులు ఎం. లోకేష్, సూర్యప్రకాష్, యం.మహేష్ లు మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యారంగ ఉన్న సమస్యలను ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఖాళీగా వున్న ఉపాధ్యాయలు, ఎంఈఓల పోస్టులు భర్తీ చేయ లేదని, విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నా నేటి వరకు పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్‌లు ఇవ్వలేదని విమర్శించారు. గురుకులాలకు సొంత భవనం కేటాయించాలని, సంక్షేమ హాస్టల్లో సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ,ప్రభుత్వ పాఠశాలలో స్కావెంజర్స్ ల ను తక్షణమే నియమించాలని ,ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల దోపిడిని అరికట్టాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు ముకేష్,ఉదయ్,బి. రాజేష్, ఖన్నా, వినయ్, పద్మ్వకిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ-జనగామ

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలనిసిఐటియు జిల్లా కోశాధికారి చుంచు విజయేందర్ డిమాండ్ చేశారు.పెంచిన జీతాన్ని వెంటనే అమలు చెయాలని, నూతన మెనూకు బడ్జెట్ పెంచాలి, పెండింగ్ లో ఉన్న బిల్లులు విడుదల చేయాలి డిమాండ్ చేస్తూ తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో రోజున బుధవారం రోజున జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. . అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య కు అందించారు .ఈకార్యక్రమంలో మధ్యాహ్న భోజనం యూనియన్ జిల్లా నాయకురాలు.గంధమల్ల ఆదిలక్ష్మి, పర్వతం ఎల్లమ్మ, రాణి, జైబున్నిసా ఇందిరా కవిత లీలా మెగామాల భాగ్య లక్ష్మి రేణుక సరళ హసీనా తదితరులు పాల్గొన్నారు.

తాపీమేస్త్రీ కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-దేవరుప్పుల

మండల కేంద్రానికి చెందిన తాపీ మేస్త్రి గట్టగల్ల రాజు (43) గత వారం ఆకస్మిక మరణం పొందగా బుధవారం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు ఏలసోమ సుందర్ గట్టగల్ల రాజు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, రాజు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆ కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సహాయం అందించి తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, కంటి వైద్యాధికారి ఏల అనిల్ కుమార్, జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ కారుపోతుల బిక్షపతి, మండల సీనియర్ బిఆర్ఎస్ నాయకులు జోగు సోమనర్సయ్య, లొడంగి వేంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, భాషిపాక అబ్బయ్య జోగు ఐలుమల్లు, జోగు ఐలయ్య, ఉప్పుల పరుషరాములు, ఉప్పుల సోమయ్య, ఇస్తారి,రాజు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలి

నవతెలంగాణ-కొత్తగూడ

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పిడిఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇడంపాక శ్రీశైలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యాసంస్థల బంద్‌లో భాగంగా ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, పోగుళ్లపల్లి, ఎదుళ్లపల్లి గ్రామాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, సాదిరెడ్డిపల్లి కొత్తగూడ గిరిజన ఆశ్రమ పాఠశాలలను సందర్శించి బంద్ చేయించారు. ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పెద్దలు స్పందించి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉదయ్, లింగ. రమేష్, విజయ్, సందీప్, సునీత, స్వప్న, రమ, నవ్య తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం

నవతెలంగాణ-పెద్దవంగర

పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాల అండగా ఉంటామని మండల సీనియర్ నాయకులు తోటకూర శ్రీనివాస్ అన్నారు. బుధవారం అవుతాపురం గ్రామానికి చెందిన కూటికంటి శాంతమ్మ (65) అనారోగ్యంతో మతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన మృతురాలి పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు కాసోజు సోమచారి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు గద్దల స్వామి, సుధాకర్, వెంకటేష్, ఓరుగంటి శివకుమార్ గౌడ్, బొమ్మెరబోయిన రాజు, కాసోజు నరసింహ చారి, చాట్ల లక్ష్మీనారాయణ, పాలబిందెల సంపత్, తాండాల శ్రీకాంత్, పగిడిపాల హరీష్, బొమ్మెరబోయిన రాజు, కోతి శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

బాలికకు ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మూడునెలల వ్యవధిలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ఓ బాలికకు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్‌కుమార్ రూ.10 వేల ఆర్థిక సహాయం బుధవారం అందించారు. స్థానిక ధర్మకంచె ప్రాంతానికి చెందిన బొట్ల ఎల్లమ్మ, యాకూబ్‌లు ఇటీవల మృతి చెందారు. నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కిరణ్‌కుమార్ వారి కూతురు స్వాతికి వ్యక్తిగతంగా ఆర్థిక సహాయం అందించారు. భవిష్యత్తులో బాలికకు అండగా ఉంటానని చెప్పారు. ఈకార్యక్రమంలో కందుకూరి ప్రభాకర్, వేముల లక్ష్మణ్ గౌడ్, తిప్పారపు ప్రసాద్, మురళీ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ

నవతెలంగాణ- స్టేషన్‌ఘన్‌పూర్

రైతులకు ఉచిత విద్యుత్ ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అన్నారు. ఆపార్టీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర ఆదేశానుసారం పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి మాటలను వక్రీకరించిన తీరుకు నిరసనగా బుధవారం నియోజక వర్గ కేంద్రంలో కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు.

జనగామ కలెక్టరేట్‌లో..

రైతులకు 24 గంటల విద్యుత్‌ను సరఫరా చేస్తామని చెప్పిన బిఆర్ఎస్ ప్రభుత్వం రైతులను మోసం చేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టిపిసిసి మాజీ అధ్యక్షులు, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ఆదేశాలతో పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం సబ్‌స్టేషన్ ఎదుట ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసంపల్లి లింగాజీ, బిసి సెల్ రాష్ట్ర నాయకులు చింతకింది మల్లేశం, జనగామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీద్ తదితరులు సీనియర్ నాయకులు కట్ట కృష్ణ, ఎంపిటిసి సలేంద్ర శ్రీనివాస్, మైనార్టీ నాయకులు జాఫర్ షరీఫ్, నోముల రాజు, సోషల్ మీడియా కో కన్వీనర్ ఎండి ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్‌లో..

దేశంలో మొట్టమొదటిసారిగా వ్యవసాయ రంగానికి నాణ్యమైన ఉచిత కరెంటు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని తొర్రూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. బుధవారం సర్వ మండలం ఖానాపురం సబ్ స్టేషన్ ఎదుట కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గుర్తూరు, అమ్మపురం, సోమవారం గ్రామాలకు చెందిన కార్యకర్తలు నిరసన తెలిపి సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు.

జనగామ కలెక్టరేట్‌లో..

ఓటమి భయంతోనే టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను అధికార పార్టీ నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం స్థానిక సబ్‌స్టేషన్ ఎదుట మాజీ ఎమ్మెల్యే, పిసిసి సభ్యులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాలతో పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిటిసి పరశురాములు, పట్వారి శ్రీనివాస్, చెన్నోజు విజయ లక్ష్మి, బండారు శ్రీనివాస్, మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, ఆకుల లక్ష్మయ్య, బండారు శ్రీనివాస్, దాసరి క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

ఇరు పార్టీల ఆధ్వర్యంలో.. కేసీఆర్ రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మల దగ్ధం

నవతెలంగాణ-కొడకండ్ల

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి వాఖ్యలను నిరసిస్తూ ఇరు పార్టీల ఆధ్వర్యంలో తెలంగాణ అమరుల స్థూపం వద్ద రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ, సబ్ స్టేషన్ ఆవరణలో కేసీఆర్ దిష్టిబొమ్మలను బీఆర్ఎస్ నాయకులు, కాంగ్రెస్ నాయకులు వారి వారి దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో ఇరు పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేటలో..

మోసం చేస్తున్న ప్రభుత్వం ఏదని ప్రజలు గుర్తిస్తున్నారని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వంచ వెంకట్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో సబ్ స్టేషన్ వద్ద కేసీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మండల ప్రధాన కార్యదర్శి ఆల్వాల్ ఎల్లయ్య పట్టణ శాఖ అధ్యక్షుడు కోడూరి మహాత్మాచారి అధ్యక్షతన జిల్లా ఓబీసీ సెల్ వైస్ చైర్మన్ చెరుకూరి శ్రీనివాస్ మండల ప్రచార కార్యదర్శి జంగిలి స్వామి మండల కోశాధికారి దేవరకొండ రమేష్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ కరుణాకర్ రెడ్డి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బొమ్మల వేణు వందన టౌన్ ఉపాధ్యక్షులు దాచేపల్లి రాజయ్య ఆల్వాల రమేష్ మండల కార్యదర్శిలు ఆవధూత శ్రీనివాస్ పందిపెల్లి నర్సిరెడ్డి సీనియర్ నాయకులు ఈదులకంటి వెంకటరెడ్డి ఏనుగుల రాంరెడ్డి సందుల రాము లక్ష్మాపురం గ్రామ ఉపాధ్యక్షులు చిలుక ప్రవీణ్ పంది పెళ్లి ఎల్లారెడ్డి నరేష్ సుధాకర్‌లు పాల్గొన్నారు.

పాలకుర్తిలో..

బిఆర్ఎస్ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఓటమి భయంతోనే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపిస్తూ.బుధవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో కేసీఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈకార్యక్రమంలో ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.